# శ్రీమద్రామాయణము

## ఉత్తరకాండము

## మొదటి భాగము.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

# శ్రీమద్రామాయణము

## ఉత్తర కాండము

### మొదటి సర్గ.

రామ రావణ యుద్ధంలో రాముడు రావణుని సంహరించాడు. రాముడు సీతా లక్ష్మణ సమేతుడై అయోధ్యకు వచ్చాడు. భరతుడు అప్పటి దాకా తాను పాలిస్తున్న అయోధ్యను రామునికి తిరిగి సమర్పించాడు. రాముడు అయోధ్యారాజ్యానికి పట్టాభిషిక్తుడయ్యాడు. జనరంజకంగా రాజ్యపాలన చేస్తున్నాడు.

రాముని అభినందించడానికి ఎందరో మహామునులు రాముడి ఆస్థానానికి వచ్చారు. తూర్పుదిక్కు నుండి కౌశికుడు, గార్గ్యుడు, గాలవుడు, కణ్వుడు మొదలగు మహామునులు వచ్చారు. అలాగే దక్షిణ ప్రాంతము నుండి ఆత్రేయుడు, నముచి, ప్రముచి, అగస్త్యుడు, సుముఖుడు, విముఖుడు వచ్చారు. వారందరికీ అగస్త్యుడు పెద్దగాఉన్నాడు. పడమటి దిక్కునుండి పృషంగుడు, కవషి, ధౌమ్యుడు, కౌషేయుడు మొదలగు మహా మునులు తమ తమ శిష్యులను వెంట పెట్టుకొని రాముని ఆస్థానమునకు వచ్చారు. ఉత్తర ప్రాంతము నుండి వసిష్ఠుడు, కశ్యపుడు, అత్రి, విశ్వామిత్రుడు, గౌతముడు, జమదగ్ని, భరద్వాజుడు అనబడే సప్తఋషులు అక్కడకు వచ్చారు.

వారందరూ రాముని వద్దకు వచ్చి ద్వార పాలకుల ద్వారా తమ రాకను గురించి రామునికి తెలియ జేసారు. రాముడు వెంటనే వారినందరినీ లోపలకు ప్రవేశపెట్టమని ఆజ్ఞాపించాడు. రాముడు ఆ

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఋషులనందరినీ సాదరంగా ఆహ్వానించాడు. వారికి అర్ఘ్యము పాద్యము సమర్పించాడు. వారిని ఉచితములైన ఆసనముల మీద ఆసీనులను చేసాడు. ఋషులందరూ సుఖాసీనులు అయిన తరువాత రాముడు ఆ ఋషుల క్షేమములు అడిగి తెలుసుకున్నాడు.

వారు రామునితో ఇలా అన్నారు. “రామా! నీ పరిపాలనలో మేము అందరమూ క్షేమముగా ఉన్నాము. నీవు రాక్షస సంహారము చేసి ఋషులకు మునులకు ఎంతో మేలు చేసావు. లోకకంటకుడైన రావణుని చంపావు. ముల్లోకములను జయించ సమర్ధుడవైన నీకు ఆ రావణుని చంపడం అతి తేలికైన పని. నీవు ఒక్క రావణునే కాదు, ప్రహస్తుని, విరూపాక్షుని, మహోదరుని, అకంపనుని, త్రిశిరస్సుని, అతికాయుని, దేవాంతక, నరాంతకులను, కుంభనికుంభులను, యుద్ధోన్మత్తుని, మత్తుని, యజ్ఞకోపుని, ధూమ్రాక్షుని ఇంకా ఘోరకృత్యములు చేయు అనేక మంది రాక్షసులను కూడా సంహరించావు. వారంతా మునులకు ఋషులకు ఎంతో అపకారము చేసినవారు. వారంటే దేవతలు కూడా భయపడతారు. అటువంటి వారందరినీ చంపి లోకానికి ఎంతో మేలుచేసావు.

రామా! రావణుని తమ్ముడు కుంభకర్ణుడు సామాన్యుడా! అటువంటి వాడిని నీవు తుదముట్టించావు. నీ పరాక్రమము అత్యంత శ్లాఘనీయము. రావణ కుమారుడు ఇంద్రజిత్తు సాక్షాత్తు ఇంద్రునే జయించిన వాడు. అటువంటి వాడిని లక్ష్మణుని చేత చంపించావు. ఎవరి చేతకూడా చంపబడని ఇంద్రజిత్తు మరణించాడని వార్త విని మేమంతా ఎంతో ఆశ్చర్యపోయాము. రావణుని, కుంభకర్ణుని, ఇతర రాక్షస వీరులను చంపడం అంత గొప్ప పని కాదు. కాని ఇంద్రజిత్తును

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

చంపడం మీ అదృష్టమే అనుకోవాలి. ఇంద్రజిత్తును చంపి విజయం పొందడం సామాన్యమైన పని కాదు. ఎందుకంటే యుద్ధములో ఇంద్రజిత్తును ఎవరూ చంపలేరు. అందుకని ఇంద్రజిత్తు మరణం మాకు చాలా ఆశ్చర్యం కలిగించింది.

ఓ రామా! నీవు లోకకంటకులైన రాక్షసులనందరినీ చంపి మాకు అభయాన్ని ప్రసాదించావు. రావణ సంహారము చేసి సీతతో కూడా అయోధ్యకు తిరిగి వచ్చి, రాజ్యపట్టాభిషిక్తుడవైన నిన్ను చూడటం మాకు ఎంతో ఆనందంగా ఉంది. పదునాలుగు సంవత్సరముల తరువాత నిన్ను నీ భార్యతోనూ, నీ సోదరులతోనూ, నీ తల్లులతోనూ చూడటం మాకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంది." అని ఆ మునులు రాముని ఎంతో శ్లాఘించారు.

వారి మాటలు విన్న రాముడు చేతులు జోడించి వారికి నమస్కరించి ఇలా అన్నాడు. "ఓ మహామునులారా! రావణుడు, కుంభకర్ణుడు, ప్రహస్తుడు మొదలగు వారు మహావీరులు. వారందరినీ కాదని మీరు ఇంద్రజిత్తును మాత్రమే పొగుడుతున్నారు. కారణం ఏమి? ఎందుకంటే మహోదరుడు, ప్రహస్తుడు, విరూపాక్షుడు, మత్తుడు, ఉన్మత్తుడు, దేవాంతక, నరాంతకులు, అతికాయుడు, త్రిశిరస్సు, ధూమ్రాక్షుడు, తక్కువేం కాదు. వారందరూ మహా బలవంతులు. పరాక్రమవంతులు. యుద్ధవిశారదులు. అటువంటి వారిని వదిలిపెట్టి కేవలం ఇంద్రజిత్తును మాత్రమే ఎందుకు ప్రశంసిస్తున్నారు? ఇంతకూ ఈ ఇంద్రజిత్తు ఎవరు? అతనికి ఆ పేరు ఎలా వచ్చింది? అతని బల పరాక్రమములు ఎటువంటివి? అతడు ఎందుకని రావణునికంటే

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

కుంభకర్ణునికంటే ఇతర రాక్షస వీరుల కంటే గొప్పవాడయ్యాడు? అతడు దేవేంద్రుని ఎలా జయించగలిగాడు? అతడు ఎవరి వలన వరములు పొందాడు? తండ్రి కన్నా కుమారుడు ఎలా బలవంతుడు అయ్యాడు? దయచేసి నాకు తెలియజేయండి." అని అడిగాడు రాముడు.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము మొదటి సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తరకాండము

## రెండవ సర్గ.

రాముడు అడిగిన ప్రశ్నకు అగస్త్య మహా ముని ఇలా సమాధానం చెప్పాడు.

"ఓ రామా! నీవు, లక్ష్మణుడు కేవలం ఇంద్రజిత్తు గురించి విన్నారు, అతనితో యుద్ధం చేసారు. చంపారు. అతని వృత్తాంతము సవిస్తరంగా చెబుతాను. సావధానంగా విను. దానికి ముందు ఇంద్రజిత్తు తండ్రి రావణుడు గురించి అతని జన్మ గురించి చెబుతాను.

కృతయుగంలో పులస్త్యుడు అనే బ్రహ్మఋషి ఉండేవాడు. అతడు బ్రహ్మదేవుని కుమారుడు. బ్రహ్మదేవునితో సమానమైన వాడు. అతడు పరమ ధార్మికుడు. నిష్ఠాగరిష్ఠుడు. పులస్త్యుడు అంటే దేవతలకు ఎంతో ఇష్టం. అతడు తన గుణగణములచేత, మంచి ప్రవర్తన చేతా, అందరి చేతా గౌరవింపబడేవాడు. ఆ పులస్త్యుడు మేరు పర్వత

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ప్రాంతములో ఉన్న తృణాబిందు అనే ఆశ్రమంలో నివసిస్తూ ఉండేవాడు. ఆయన తన ఇంద్రియములను అదుపులో పెట్టుకొని తపస్సుచేసాడు. అతని తపస్సును పాడు చేయడానికి చాలామంది స్త్రీలు ప్రయత్నించారు.

ఆ ప్రాంతము అన్ని ఋతువులలోనూ ఫలపుష్పములతో విరాజిల్లుతూ ఉండేది. అందుకని, నాగ కన్యలు, రాచ కన్యలు, అప్సరసలు ఆడుకోడానికి, జలక్రీడలు సలపడానికి ఆ ప్రాంతానికి వచ్చేవారు. వచ్చిన వాళ్లు ఊరుకోకుండా అక్కడే ఆటలు ఆడుకుంటూ, పాటలు పాడుతూ, వాద్యగోష్టులు చేసేవారు. వీరు చేసే కోలాహలానికి పులస్త్యుని తపస్సు ప్రశాంతంగా సాగేది కాదు. పులస్త్యునికి కోపం వచ్చింది. ఆ కన్యలను అప్సరసలను అక్కడకు రాకుండా చెయ్యడానికి ఒక శాపం పెట్టాడు. తన కంటపడిన కన్య గర్భవతి అవుతుంది అని శపించాడు. ఆ శాపానికి భయపడి ఎవరూ పులస్త్యుని కంటపడటం లేదు. అసలు ఆ ప్రాంతానికి వెళ్లడమే మానుకున్నారు.

వారిలో ఒక అమ్మాయి ఉంది. ఆమె తృణబిందువు అనే రాజర్షి కుమార్తె. ఆమె తండ్రి అయిన తృణబిందువు ఆ ప్రాంతంలోనే ఆశ్రమం నిర్మించుకొని తపస్సు చేసుకుంటున్నాడు. తృణబిందువు కుమార్తెకు పులస్త్యుని శాపం గురించి తెలియదు. పులస్త్యుని ఆశ్రమ ప్రాంతములో నిర్భయంగా సంచరించసాగింది. అక్కడకు ఎవరూ రాకపోవడంతో ఆ కన్య అక్కడ ఒంటరిగా సంచరిస్తూ ఉంది. అలా తిరుగుతూ ఆ కన్య పులస్త్యుని కంట పడింది. శాప ప్రభావము వలన ఆమె గర్భవతి అయింది. ఆమెకు తాను చేసిన తప్పు తెలిసి వచ్చింది. ఏదో బాల్య చాపల్యంతో చేసిన పనికి ఇంతటి ఘోర ఫలితం వస్తుంది

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

అని అనుకోలేదు. వెంటనే తన తండ్రి ఉంటున్న ఆశ్రమానికి  వెళ్లింది. రోజులు గడుస్తుంటే  తృణబిందువు ఆమె శరీరంలో వస్తున్న మార్పులను గ్రహించాడు.

"ఏమయింది. ఎందుకు ఇలా జరిగింది?" అని అడిగాడు.

అప్పుడు ఆకన్య ఇలా చెప్పింది. "తండ్రీ! ఇలా ఎందుకు జరిగిందో నాకు తెలియదు. నేను ఒక సారి ఒక ముని ఆశ్రమ ప్రాంతంలో తిరుగుతున్నాను. అక్కడ ఎవరూ లేరు. నేను ఒంటరిగా ఉన్నాను. అప్పుడు ఆ మహర్షిని నేను చూచాను. అప్పటి నుండి నాలో ఈ గర్భం వచ్చిన గుర్తులు కనిపించాయి. నాకు భయం వేసింది. వెంటనే మన ఆశ్రమానికి వచ్చాను. ఇంతకన్నా నాకు ఏమీ తెలియదు." అని చెప్పింది.

తృణబిందువు ధ్యానంలో కూర్చున్నాడు. గతాన్ని అవగతం చేసుకున్నాడు. పులస్త్యుని శాపం వలన తన కుమార్తె గర్భవతి అయింది అని తెలుసుకున్నాడు.  వెంటనే తృణబిందువు తన కుమార్తెను తీసుకొని పులస్త్యుని వద్దకు వెళ్లాడు. ఆయనతో ఇలా అన్నాడు.

"ఓ మహర్షీ! ఈమె నా కుమార్తె. గుణవతి. శీలవతి. ఈమెను నీకు భిక్షగా సమర్పించుకుంటున్నాను. ఆయాచితంగా వచ్చిన ఈ భిక్షను స్వీకరించి నన్ను ధన్యుడిని చేయండి. మీరు రోజూ తపస్సు చేసుకుంటూ ఉంటారు. ఈమె ఇక్కడే ఉండి మీకు సేవలు చేస్తూ ఉంటుంది." అని ప్రార్థించాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

పులస్త్యుడు జరిగింది అంతా తెలుసుకున్నాడు. తృణబిందువు కుమార్తెను భార్యగా స్వీకరించాడు. తృణబిందువు తన కుమార్తెను పులస్త్యునికి ఇచ్చి వివాహము చేసి, ఆమెను అక్కడే విడిచి పెట్టి వెళ్లిపోయాడు. ఆమె కూడా పులస్త్యునికి సేవలు చేస్తూ భర్త తోపాటు ఆయన ఆశ్రమంలో ఉంటూ ఉండింది. పులస్త్యుడు కూడా ఆమె సద్గుణములకు, సచ్ఛీలమునకు చాలా సంతోషించాడు. ఆమెతో ఇలా అన్నాడు.

"నీకు నావలన ఒక కుమారుడు జన్మిస్తాడు. అతడు పౌలస్త్యుడు అనే పేరుతో ప్రసిద్ధిచెందుతాడు. నీవు గర్భవతిగా ఉండగా నేను వేదాధ్యయనము చేయడం విన్నావు. అందుకని నా కుమారుడు విశ్రవసుడు అని పిలువబడతాడు." అని అన్నాడు. కొంత కాలానికి పులస్త్యుని భార్య ఒక కుమారుడిని ప్రసవించింది. అతడే విశ్రవసుడు. ఆ విశ్రవసుడు  పరమ ధార్మికుడు. వేదవేదాంగ పారంగతుడు. గొప్ప తపశ్శాలిగా పేరు ప్రఖ్యాతులు గడించాడు.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము రెండవ సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

## ఉత్తర కాండము

## మూడవ సర్గ.

పులస్త్యుని కుమారుడైన విశ్రవసుడు తండ్రి మాదిరి పరమ నిష్టాగరిష్టుడు, తపోనిధి అయ్యాడు.  ఇంద్రియములను నిగ్రహించి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తపస్సు చేయడంలో లీనమయ్యాడు. అతనికి ప్రాపంచిక విషయముల యందు ఆసక్తి లేదు. ధర్మమార్గమును అనుష్ఠించేవాడు.

విశ్రవసుని గుణగణముల గురించి, ధర్మాచరణము గురించి విన్న భరద్వాజుడు తన కుమార్తెను విశ్రవసునికి ఇచ్చి వివాహం చేసాడు. వారికి ఒక పుత్రుడు జన్మించాడు. తనకు మనుమడు పుట్టాడని పులస్త్యుడు ఎంతో సంతోషించాడు. అతని లక్షణములను చూచి "ఇతడు లోకములకు ధనాధిపతి కాగలడు" అని ఆశీర్వదించాడు పులస్త్యుడు. విశ్రవసుని కుమారుడు కాబట్టి అతడు వైశ్రవణుడు అనే పేరుతో పిలువబడ్డాడు. వైశ్రవణుడు గొప్ప తేజశ్శాలిగా వెలుగొందుతున్నాడు. దినదినప్రవర్ధమానంగా పెరుగుతున్నాడు.

వైశ్రవణుడికి ధర్మాచరణము మీద ఆసక్తి ఎక్కువ. ధర్మమే ఉత్తమమైన మార్గము అని నమ్మాడు. వైశ్రవణుడు కూడా చాలా కాలము నియమ నిష్ఠలతో తపస్సుచేసాడు. వేయిసంవత్సరముల తరువాత అతడు కేవలము నీరు, మాత్రమే ఆహారంగా తీసుకుంటూ, గాలి పీలుస్తూ తపస్సుచేసాడు. అతని తపస్సుకు సంతోషించిన బ్రహ్మదేవుడు, దేవతలతో సహా అతని ఆశ్రమమునకు వెళ్లాడు. వైశ్రవణుని చూచి ఇలా అన్నాడు.

"నీ తపస్సుకు సంతోషించాను. నీకు ఏమి వరము కావాలో కోరుకో!" అని అడిగాడు.

"నేను ముల్లోకములను పాలించాలి. నాకు ముల్లోకముల మీద ఉన్న ధనము మీద ఆధిపత్యము కావాలి. నాకు అనుగ్రహించండి."

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అని అడిగాడు. "అలాగే జరుగుగాక!" అని బ్రహ్మదేవుడు వైశ్రవణుడికి లోకపాలత్వము, ధనాధిపత్యము అనుగ్రహించాడు.

బ్రహ్మదేవుడు వైశ్రవణుడితో ఇలా అన్నాడు. "యముడు, ఇంద్రుడు, వరుణుడు ఇప్పుడు లోకపాలకులుగా ఉన్నారు. నీకోసరము నాల్గవ లోకపాలక పదవిని  సృష్టించాలి. నీకు ఇష్టమైన లోకానికి పాలకుడివి అగుదువు గాక! దానికి తోడు నీకు ధనాధిపత్యము కూడా లభిస్తుంది. నీవు ఇంద్రుడు, యముడు, వరుణుడితో పాటు నాలుగవ లోకపాలకుడివి. నీవు లోకాలన్నీ తిరగడానికి ఒక దివ్యమైన విమానమును కూడా ఇస్తున్నాను. దాని పేరు పుష్పకము. నీవు దేవతలతో సమానంగా గౌరవింపడతావు."అని వరాలు ఇచ్చాడు బ్రహ్మదేవుడు. తరువాత బ్రహ్మదేవుడు దేవతలతో కలిసి వెళ్లిపోయాడు.

తరువాత వైశ్రవణుడు తన తండ్రి విశ్రవసుని చూచి ఇలా అన్నాడు. "తండ్రీ! నాకు బ్రహ్మదేవుడు వరాలు ఇచ్చాడు కానీ నాకు తగిన నివాసము ఏర్పరచలేదు. కాబట్టి నేను ఉండటానికి ఎవరికీ అభ్యంతరము లేని ఒక నివాసమును నాకు ప్రసాదించండి" అని అడిగాడు వైశ్రవణుడు. అప్పుడు విశ్రవసుడు తన కుమారుడితో ఇలా అన్నాడు.

"కుమారా! దక్షిణ సముద్ర తీరంలో త్రికూటము అనే పర్వతము ఉంది. ఆ త్రికూట పర్వత శిఖరము మీద మయుడు ఒక అద్భుతమైన నగరాన్ని నిర్మించాడు. దానిపేరు లంకానగరము. రాక్షసులు నివసించడానికి దానిని విశ్వకర్మ నిర్మించాడు. ప్రస్తుతము

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఆ నగరంలో ఎవరూ నివసించడం లేదు. నీవు ఆ నగరంలో ఉండవచ్చును. ఆ లంకానగరమునకు స్వర్ణ లంక అని పేరు. ఆ నగరం అంతా బంగారు మయం. పూర్వము ఆ నగరంలో రాక్షసులు నివసించేవారు. విష్ణువు వల్ల కలిగిన భయం చేత రాక్షసులు ఆ నగరాన్ని విడిచిపెట్టి పాతాళానికి వెళ్లిపోయారు. ఆ కారణంగా లంకానగరము ప్రస్తుతము ఎవరి అధీనంలో లేదు. దానికి నాధుడు ఎవరూ లేరు. నీవు ఏ బాధాలేకుండా ఆ నగరంలో నివసించవచ్చును." అని అన్నాడు విశ్రవసుడు.

తండ్రి మాట ప్రకారము వైశ్రవణుడు లంకానగరంలో నివసించసాగాడు. నైఋతులందరినీ తిరిగి లంకానగరంలో నివసించడానికి రమ్మని పిలిచాడు. కొద్దికాలంలోనే  లంకా నగరం అంతా యక్షరాక్షసు లతో నిండి పోయింది.  వైశ్రవణుడు లంకానగరాన్ని సంతోషంగా పరిపాలిస్తున్నాడు. బ్రహ్మదేవుడు తనకు ఇచ్చిన పుష్పకవిమానము ఎక్కి వైశ్రవణుడు తనతల్లి తండ్రుల వద్దకు వెళ్లి వస్తూ ఉండేవాడు.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము మూడవ సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

# ఉత్తర కాండము

## నాలుగవ సర్గ.

అగస్త్యుని మాటలు వింటున్న రామునికి ఒక సందేహము కలిగింది. అసలు లంకలోకి రాక్షసులు ఎలా వచ్చారు. వారు అక్కడ ఎలా పుట్టారు ఎలా పెరిగారు. రాముడు అగస్త్యుని చూచి ఇలా అన్నాడు. "ఓమునీంద్రా! లంకలో పూర్వము కూడా రాక్షసులు నివాసము ఉండేవారని, వారు విష్ణువుకు భయపడి రసాతలమునకు పారిపోయారనీ చెప్పారు కదా! ప్రస్తుతము ఉన్న రాక్షసులు అందరూ పులస్త్య వంశములో పుట్టారని విన్నాను. కాని తమరి మాటలను బట్టి చూస్తే ఇతర వంశములలో పుట్టిన రాక్షసులు కూడా పూర్వము లంకలో నివసించేవారని తెలుస్తూ ఉంది. అది ఎలా సంభవించింది. ఆ రాక్షసులు ఎవరు? వారు ఈ రావణ కుంభకర్ణుల కంటే బలవంతులా! పూర్వము ఉన్న రాక్షసుల పూర్వీకుడు ఎవరు? అతని పేరు ఏమి? తరువాతి కాలంలో వాళ్లు విష్ణువుకు భయపడి లంకను విడిచి ఎందుకు పారిపోయారు. ఈ విషయములన్నీ నాకు తెలియపరచండి." అని అడిగాడు రాముడు.

అగస్త్యుడు రామునితో ఇలా అన్నాడు. "ఓ రామా! విష్ణువు నాభి కమలములో నుండి పుట్టిన బ్రహ్మదేవుడు మొట్ట మొదట జలమును, జలచరములను, సృష్టించాడు. కాని వాటికి ఆహారమును సృష్టించలేదు. ఆ ప్రాణులకు ఆకలి, దప్పిక ఎక్కువ అయింది. ఆ ప్రాణులు అన్నీ బ్రహ్మదేవుని వద్దకు పోయి "మేము ఏమి చెయ్యాలి?ఎలా బతకాలి?" అని అడిగాయి. బ్రహ్మదేవుడు వాటితో "[illegible]! మీరు ఏ జలమునుండిపుట్టారో ఆ జలమును

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

రక్షించండి.” అని అన్నాడు. అది వారికి అర్థం కాలేదు. ఆకలితో ఉన్న వాళ్లు మేము రక్షిస్తాము(రక్షామ) అని అన్నారు. అంతగా ఆకలి లేని వాళ్లు మేము పూజిస్తాము(యక్షామ) అని అన్నారు. అప్పుడు బ్రహ్మదేవుడు “రక్షామ అన్నవాళ్లు రాక్షసులుగానూ, యక్షామ అన్న వాళ్లు యక్షులు గానూ పిలువబడతారు.” అని అన్నాడు.

ఆ రాక్షసులకు ఇద్దరు నాయకులు ఉన్నారు. వారి పేర్లు హేతి, ప్రహేతి. వారు ఇరువురూ సోదరులు. వారిలో ప్రహేతి పరమ ధర్మాత్ముడు. అతడు తపస్సు చేసుకోడానికి వెళ్లిపోయాడు. హేతి గృహస్థాశ్రమము స్వీకరించాడు. పెళ్లిచేసుకోవాలని అనుకున్నాడు. యముని సోదరి అయిన భయ అనే కన్యను వివాహం చేసుకున్నాడు. వారికి విద్యుత్కేశుడు అనే పుత్రుడు జన్మించాడు. ఆ కుమారుడు పెరిగిపెద్దవాడు అవుతున్నాడు.

విద్యుత్కేశుడు యౌవనవంతుడు కాగానే తండ్రి హేతి అతనికి పెళ్లి చెయ్యాలని నిశ్చయించాడు. సంధ్యాపుత్రికను తెచ్చి కుమారునికి వివాహం జరిపించాడు. కొంత కాలానికి సంధ్యాపుత్రిక గర్భము ధరించింది. ఒకరోజు భార్యాభర్తలు మంధరపర్వతము మీద విహరిస్తున్నారు. గర్భవతిగా ఉన్న సంధ్యాపుత్రికకు భర్తతో కామక్రీడలు సలుపవలెనన్న కోరిక పుట్టింది. దానికి అడ్డుగా ఉన్న గర్భాన్ని స్రావం చేసుకుంది. తరువాత భర్తతో కామభోగాలు అనుభవించింది.

ఆ ప్రకారంగా నెలలు నిండకుండానే పుట్టిన శిశువు కింద పడి ఏడుస్తూ ఉంది. ఆ సమయంలో ఆకాశమార్గంలో వెళుతున్న పార్వతీపరమేశ్వరులు గుక్కపట్టి ఏడుస్తున్న ఆ శిశువును చూచారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

పరమేశ్వరుడు ఆ శిశువు వంక జాలిగా చూచాడు. వెంటనే తన మహిమతో ఆ శిశువుకు అతని తల్లి వయసు వచ్చేట్టు చేసాడు. పరమేశ్వరుని మహిమ వలన ఆ శిశువు అంతలోనే పెరిగి పెద్దవాడయ్యాడు. తన తల్లితో సమానమైన వయసు కలవాడు అయ్యాడు. శివుని పక్కనే ఉన్న పార్వతి  రాక్షస స్త్రీలకు మరొక వరం ప్రసాదించింది. రాక్షస స్త్రీలు గర్భం ధరించగానే ప్రసవిస్తారనీ, శిశువును ప్రసవించగానే ఆ శిశువు తల్లివయస్సు వాడు అడుతాడనీ వరం ఇచ్చింది.   ఈశ్వరుడు అప్పటికప్పుడు పెద్దవాడైన ఆ శిశువు విహరించడానికి ఒక గాలిలో ఎగిరే నగరమును నిర్మించి ఇచ్చాడు.

ఆ కుమారుడే సుకేశుడు. పరమేశ్వరుడు ఇచ్చిన ఎగిరే నగరమును పొందిన సుకేశుడు దేవేంద్రుడు వలె అన్ని లోకములూ తిరుగుతున్నాడు.

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము నాలుగవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తరకాండము

## ఐదవ సర్గ.

గ్రామణి అనే గంధర్వుడు తన కుమార్తె అయిన దేవవతిని సుకేశునికి ఇచ్చి వివాహము చేసాడు. వారికి ముగ్గురు కుమారులు కలిగారు. వారే మాల్యవంతుడు, మాలి, సుమాలి. వారు ముగ్గురు

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

అత్యంత బలవంతులు. తమ తండ్రి తపస్సుచేసి వరములు పొందాడు అని తెలుసుకున్న వారు ముగ్గురు తాము కూడా తపస్సుచేసి వరములు పొందాలని మేరుపర్వతము వద్దకు పోయారు.

మాల్యవంతుడు, మాలి, సుమాలి మేరు పర్వతము వద్ద బ్రహ్మదేవుని గురించి ఘోరమైన తపస్సుచేసారు. వారి తపస్సుకు మెచ్చి బ్రహ్మదేవుడు వారికి ప్రత్యక్షం అయ్యాడు. వరాలు కోరుకోమన్నాడు. “బ్రహ్మదేవా! మేమందరమూ మా శత్రువులను నాశనం చేసేవారము గానూ, మమ్ములను ఎవరూ జయించకుండా ఉండేటట్టుగానూ, మేము చిరకాలము జీవించేట్టు గానూ, మా ముగ్గురికీ అందరికన్నా సామర్ధ్యము ఎక్కువగ ఉండేట్టుగానూ, మా ముగ్గురి మధ్య ఏ విషయంలో కూడా మనస్పర్థలు రాకుండా, గాఢస్నేహితులుగా ఉండేట్టు గానూ మాకు వరాలు ప్రసాదించు.” అని కోరారు.

ఆడినమాట తప్పని బ్రహ్మదేవుడు వారు కోరిన వరాలు అన్నీ ఇచ్చాడు. బ్రహ్మదేవుడు ఇచ్చిన వరములతో వారికి గర్వము పెరిగింది. ఆ వరగర్వంతో వారు ముగ్గురూ దేవతలను, అసురులను, ఋషులను దేవతాగణములను బాధించసాగారు. ఆ దేవతా గణములు దిక్కులేని వాళ్లు అయ్యారు.

తరువాత మాల్యవంతుడు, మాలి, సుమాలి అనే ఆ ముగ్గురు రాక్షసులు విశ్వకర్మదగ్గరకు వద్దకు వెళ్లారు. “ఓ విశ్వకర్మా! మీరు దేవతలకు వారి మనసుకు నచ్చినట్టు గృహములు నిర్మించి ఇస్తారు కదా! మాకు కూడా హిమవత్పర్వతము మీద కానీ, మేరు పర్వతము మీద కానీ, మందర పర్వతము మీద కానీ ఒక అందమైన

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

గృహము నిర్మించి ఇవ్వండి.” అని అడిగారు. అప్పుడు విశ్వకర్మ వారితో ఇలా అన్నాడు.

“ఓ రాక్షసులారా! దక్షిణ సముద్ర తీరమున త్రికూటము, సువేలము అనే పర్వతములు ఉన్నాయి. ఇంతకు పూర్వము నేను దేవేంద్రునికోరిక మేరకు త్రికూట పర్వత శిఖరము మీద  ఒక మహా నగరాన్ని నిర్మించాను. అది నూరుయోజనములపొడవు. ముప్పది యోజనముల వెడల్పుకల నగరము. దానిపేరు లంకా నగరము. దానినే స్వర్ణ లంక అంటారు. దానిలో ఉన్న భవనములు ప్రాకారములు అన్నీ బంగారముతో నిర్మింపబడ్డాయి. ప్రస్తుతము ఆ నగరములో ఎవరూ నివసించడం లేదు. మీరు, మీ రాక్షస పరివారముతో సహా  ఆ నగరములో నివసించండి.  లంక శత్రుదుర్భేద్యమయింది. ఆ లంకను జయించడం ఎవరి తరమూ కాదు.”అని అన్నాడు.

విశ్వకర్మ చెప్పిన ప్రకారము ఆ రాక్షస ప్రముఖులు తమ వేలకొలది రాక్షస అనుచరులతో, ప్రజలతో లంకా నగర ప్రవేశం చేసారు. అప్పటి నుండి లంకా నగరము రాక్షసులకు నివాసము అయింది.

ఇది ఇలా ఉండగా, నర్మద అనే గంధర్వ కాంత ఒకామె ఉండేది. ఆమెకు ముగ్గురు కుమార్తెలు. వారి పేర్లు  సుందరి, కేతుమతి, వసుద. వారు గంధర్వులు. నర్మద తన కుమార్తెలను, లంకానగర అధిపతులైన  మాల్యవంతుడు,సుమాలి, మాలి అను రాక్షస వీరులకు ఇచ్చివివాహము చేసింది. ఇది రాక్షస గంధర్వ సంగమము.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

మాల్యవంతునకు వజ్రముష్టి, విరూపాక్షుడు, దుర్ముఖుడు, సుప్తఘ్నుడు, యజ్ఞకోపుడు, మత్తుడు, ఉన్మత్తుడు అనే కుమారులు మరియు అనల అనే కుమార్తె జన్మించారు. సుమాలికి ప్రహస్తుడు, అకంపనుడు, వికటుడు, కాలికాముఖుడు, ధూమ్రాక్షుడు, దండుడు, సుపార్శ్వుడు, సంహ్రాది, ప్రఘనుడు, భాసకర్ణుడు అనే కుమారులు మరియు రాక, పుష్పోత్కట, కైకసి, కుంభీనసి అనే కుమార్తెలు జన్మించారు. మాలికి అనలుడు, అనిలుడు, హరుడు, సంపాతి విభీషణుడు అనే కుమారులు జన్మించారు. ఆ ప్రకారంగా రాక్షస సంతతి తామర తంపరగాపెరుగుతూ వచ్చింది. ఆ రాక్షసులు అందరూ ఋషులను, దేవతలను, యక్షులను బాధించసాగారు. లోక కంటకులుగాతయారయ్యారు.

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము ఐదవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓంతత్సత్

# ఉత్తర కాండము

## ఆరవ సర్గ.

ఆ ప్రకారంగా లంకలో ఉన్న రాక్షసుల చేత బాధలు పడుతున్న దేవతలు, ఋషులు, గంధర్వులు మొదలగు దేవగణములు అందరూ వెళ్లి ఈశ్వరునికి తమ బాధలుచెప్పుకున్నారు. "ఓ దేవదేవా! సుకేశుని ముగ్గురు పుత్రులకు బ్రహ్మదేవుడు వరాలు ఇచ్చాడు. ఆ వరాల బలంతో వారు దేవతాగణములను నానాబాధలు పెడుతున్నారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

భూలోకంలో ప్రజలను కూడా బాధలు పెడుతున్నారు. ముల్లోకములలో

ఎవరికీ రక్షణ లేకుండా పోయింది. స్వర్గములో ఉన్న దేవతలను వెళ్లగొట్టారు. వారు స్వర్గమును స్వాధీనం చేసుకున్నారు. మేమంతా స్వర్గాన్ని విడిచిపెట్టి పారిపోయాము.

అంతటితో ఆగితే బాగుండు. కాని ఆ సుకేశుని పుత్రులు అయిన మాల్యవంతుడు, సుమాలి, మాలి, వారితో ఉన్న రాక్షస గణములు "నేను  విష్ణువు. నేను శివుడు, నేనే బ్రహ్మ, నేనే దేవేంద్రుడను. నేనే యముడను. నేనే వరుణుడను. నేను సూర్యుడను. నేనే చంద్రుడను,  మీరందరూ మమ్ములను పూజించండి. మాకు హవిస్సులు ఇవ్వండి." అని బలవంతంచేస్తున్నారు. కాదంటే హింసిస్తున్నారు. కాబట్టి మీరు మా శత్రువులనుచంపి మాకు రక్షణ కల్పించండి." అని ప్రార్థించారు.

వారి ప్రార్థనలను విన్నాడు మహేశ్వరుడు. సుకేశుడు ఇదివరలో శివుని గురించి తపస్సు చేసి ఉన్నాడు. కాబట్టి శివునికి సుకేశుడు అంటే ప్రేమ అభిమానము ఉన్నాయి. అందుకని శివుడు దేవగణములతో ఇలా అన్నాడు. " నేను లయం చేసేవాడిని కాని రక్షించే వాడిని కాదు కదా. కాబట్టి ఈ విషయంలో నేను ఏమీ చేయలేను. మీరందరూ విష్ణువును కలవండి. ముల్లోకముల రక్షణ బాధ్యత ఆయనదే కదా! విష్ణువు మీ బాధలు తీర్చగలడు." అని బాధ్యత విష్ణువుమీదికి తోసి తాను తప్పుకున్నాడు శివుడు.

చేసేది లేక దేవతాగణములు అందరూ విష్ణువు దగ్గరకు పరుగెట్టారు.  విష్ణువును స్తోత్రము చేసి ఇలా అన్నారు. "సుకేశుని పుత్రులు అయిన మాల్యవంతుడు, సుమాలి, మాలి అనే రాక్షసులు వారి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అనుచరులు, బ్రహ్మదేవుని వరముల ప్రభావంతో మమ్ములను నానాబాధలు పెడుతున్నారు. దేవలోకములను ఆక్రమించుకొని మమ్ములను తరిమేసారు. మేము దిక్కులు పట్టుకొని తిరుగుతున్నాము. ఆ రాక్షసులు దక్షిణ సముద్ర తీరంలో ఉండే త్రికూట పర్వత శిఖరము మీద నిర్మింపబడిన లంకాపట్టణంలో నివసిస్తున్నారు. కాబట్టి మేము నీ శరణు కోరుతున్నాము. మా మొర ఆలకించి నీవు ఆరాక్షసులను చంపి మాకు వారి నుండి విముక్తి ప్రసాదించు." అని ప్రార్థించారు.

దేవతాగణముల మొర ఆలకించిన విష్ణువువారితో ఇలా అన్నాడు. "నాకు సుకేశుడు, అతని ముగ్గురు కుమారులు తెలుసు. మీరు కోరినట్టు నేను ఆ రాక్షసులను అందరినీ సంహరిస్తాను. మీరు మీ శోకమును వదిలిపెట్టండి." అని వారికి అభయం ఇచ్చాడు. విష్ణువు మాటలకు సంతోషించిన దేవతాగణములు విష్ణువును కీర్తించి తమతమ నివాసములకు వెళ్లిపోయారు.

దేవతాగణములు ఋషులు, అందరూ శివుని దగ్గరకు వెళ్లడం, ఆయన కాదనడం తరువాత విష్ణువు దగ్గరకు వెళ్లడం, విష్ణువు వారికి అభయం ఇవ్వడం, తాను రాక్షసులను చంపుతాను అని చెప్పడం మొదలగు విషయాలు అన్నీ మాల్యవంతునికి అతని సోదరులకు చారుల వలన తెలిసాయి. వెంటనే మాల్యవంతుడు తన తమ్ముళ్లను పిలిచి వారితో ఇలా అన్నాడు.

"సోదరులారా! దేవతలు, ఋషులు మన చావును కోరుతూ శివుడిని ప్రార్థించారు. మనమంతా దేవతలను, మానవులను, ఋషులను, దేవతాగణములను నానాబాధలు పెడుతున్నామట. వారు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సుఖంగా జీవించలేకపోతున్నారట. అందుకని మనలను చంపమని శివుడిని ప్రార్థించారట. దానికి శివుడు నిరాకరించి వారిని విష్ణువు దగ్గరకు పంపాడట. వారంతా విష్ణువు దగ్గరకు వెళ్లారట. విష్ణువు వారితో ఇలా అన్నాడట. "నేను రాక్షసులను చంపుతాను. మిమ్ములను రక్షిస్తాను. మీరు నిర్భయంగా ఉండండి." అని అభయం ఇచ్చాడట. ఇప్పుడు మనం ఏమి చెయ్యాలి.మీరే ఆలోచించండి.

మనము పూర్వ చరిత్రను పరిశీలించినట్టయితే ఇంతకు పూర్వము విష్ణువు చేతిలో హిరణ్యకశిపుడు మొదలగు రాక్షసులు మరణించారు. విష్ణువుతో యుద్ధం చేయడానికి వెళ్లిన నముచి, కాలనేమి, సంహ్రాదుడు, రాధేయుడు, లోకపాలకుడు, యమలార్జునులు, హార్దిక్యుడు, శుంభుడు, నిశుంభుడు ఇంకా ఎంతో మంది అసురులు, దానవులు విష్ణువు చేతిలో పరాజయం పొందారు. వీరంతా సామాన్యులు కారు. ఎన్నో యజ్ఞయాగములు చేసి కీర్తి గడించినవారు. అందరూ మాయలు  మంత్ర తంత్రములు తెలిసినవారు. అస్త్రవిద్యావిశారదులు. శత్రుభయంకరులు. కాని వారు, వారి వేలాది అనుచరులు,  ఆ విష్ణువు చేతిలో మరణించారు. ఇప్పుడు ఆ నారాయణుడు మనలను చంపుతాను అని దేవతలకు మాట ఇచ్చాడు. ఆ నారాయణుని చంపడం చాలా కష్టం. కాబట్టి ఏం చెయ్యాలో నిర్ణయించండి." అని అన్నాడు మాల్యవంతుడు.

అప్పుడు సుమాలి, మాలి తమ అన్న మాల్యవంతునితో ఇలా అన్నారు. "అన్న గారూ! మనము మాత్రము ఏం తక్కువ చేసాము. ఎన్నో యజ్ఞములు చేసాము, దానములు ధర్మములు చేసాము.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఇశ్వర్యవంతులము అయ్యాము. రోగాలు, చావు లేని వరం పొందాము. దేవతలను జయించాము. మనలను ఎవరూ జయుంచలేరు, చంపలేరు. నారాయణుడు, రుద్రుడు, దేవేంద్రుడు, యముడు, మనముందు నిలబడడానికే భయపడతారు. అసలు మనకు విష్ణువుకు ఎలాంటి విరోధము లేదు. దేవతలు పోయి మన మీద లేనిపోనివి చెప్పి విష్ణువుకు మన మీద ద్వేషము పెంచారు. ఆయన మనస్సును చలింపచేసారు. కాబట్టి దీనికంతటికీ కారణం ఆ దేవతలు. మనం ముందుగా ఆ దేవతల పని బట్టాలి. కాబట్టి దేవతలను సమూలంగా నాశనం చేద్దాము.” అని అన్నారు.

వారి మాటలను ఆమోదించాడు మాల్యవంతుడు. ఆ ముగ్గురు అన్నదమ్ములు రాక్షస సేనలను సమకూర్చుకొని దేవతల మీదికి యుద్ధానికి బయలు దేరారు. రాక్షస సేనలు రథముల మీద, గుర్రముల మీద, ఏనుగుల మీదా, గాడిదల మీద, ఎద్దుల మీదా, ఒంటెల మీదా, పక్షుల మీదా, సింహములు, పులులు, మొదలగు క్రూర జంతువుల మీద ఎక్కి యుద్ధానికి బయలుదేరారు. ఈ యుద్ధప్రయత్నములు చూచి లంకా నగర వాసులు భయపడిపోయారు. వేలకొలది రాక్షస సైన్యములు స్వర్గలోకము మీద దండెత్తారు. ఈ అశేష రాక్షస సైన్యములను చూచి దేవతలు స్వర్గము విడిచి పారిపోయారు.

కాని రాక్షసులకు ఎన్నో అపశకునములు పొడసూపాయి కానీ వారు ఆ అపశకునములను లక్ష్యపెట్టలేదు. ముందుకు సాగిపోయారు. ఆ రాక్షస సేనలకు మాల్యవంతుడు,సుమాలి, మాలి నాయకత్వము వహించారు. వారి వెనుక రాక్షస సేనానాయకులు వారి వెనుక రాక్షస సేనలు నడుస్తున్నాయి.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఈ రాక్షసులు స్వర్గమునకు వెళ్లడం, దేవతలు పారిపోవడం గురించి తెలుసుకున్నాడు విష్ణువు. రాక్షసులతో యుద్ధంచేయాలని విష్ణువు సంకల్పించాడు. తన వాహన మైన గరుత్మంతుని పిలిచాడు. ఆయుధములు సిద్ధంచేయమన్నాడు. కవచం ధరించాడు. అమ్ములపొదిని కట్టుకున్నాడు. శంఖము, చక్రము, గద, శార్ఙ్గము ధరించాడు. గరుడుని మీద ఎక్కి రాక్షసుల మీద యుద్ధానికి బయలుదేరాడు. గరుడుని మీద పీతాంబరధారి అయిన నీలమేఘశ్యాముడు ఆకాశంలో మెరుపు తీగలతో మెరుస్తున్న నల్లని మేఘం మాదిరి ప్రకాశించాడు.

యుద్ధానికి వెళుతున్న మహావిష్ణువునుచూచి దేవతలు, సిద్ధులు, ఋషులు, గంధర్వులు మొదలగు దేవగణములు వేనోళ్ల స్తుతించారు. విష్ణువు గరుడుని మీద వస్తూ ఉంటే, ఆ గరుడుని రెక్కల వేగానికి రాక్షసులు ఎగిరిపోసాగారు. వారి ఆయుధములు అన్నీచెల్లాచెదరు అయ్యాయి. ఎగిరిపోగా మిగిలిన రాక్షసులు ఎగిరి విష్ణువును చుట్టుముట్టి ఆయనను తమ తమ ఆయుధములతో కొట్టసాగారు.

శ్రీమద్రామాయణము

ఉత్తర కాండము ఆరవ సర్గ సంపూర్ణము

ఓంతత్సత్ ఓంతత్సత్ ఓం తత్సత్

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

# ఉత్తర కాండము

## ఏడవ సర్గ.

రాక్షసులందరూ శ్రీమహావిష్ణువు చుట్టు చేరి బాణవర్షము కురిపించసాగారు. రాక్షసుల బాణముల నుండి వెలువడుతున్న బాణములు అన్నీ విష్ణువు శరీరంలో ప్రవేశిస్తున్నాయి. రాక్షసులు తమ తమ రథముల మీదను, గుర్రముల మీదనూ, ఏనుగుల మీదనూ, ఒంటెల మీదనూ ఎక్కి, రకరకాలైన ఆయుధములతో, అస్త్ర, శస్త్రములు ప్రయోగిస్తూ విష్ణువును చుట్టుముట్టి ఆయనతో యుద్ధము చేస్తున్నారు.

విష్ణువు కూడా తన శారఙ్గమును ఎక్కుపెట్టి రాక్షసుల మీద బాణ ప్రయోగం చేస్తున్నాడు. రాక్షసులకు దీటుగా విష్ణువు రాక్షసుల మీద వేల కొద్ది బాణములను వర్షము మాదిరి కురిపిస్తున్నాడు. శ్రీమహావిష్ణువు కురిపిస్తున్న బాణ వర్షానికి రాక్షసులు బెదిరి పారిపోయారు. విజయ సూచకంగా విష్ణువు పాంచజన్యమును పూరించాడు. ఆ పాంచజన్య శంఖ శబ్దమునకు ముల్లోకములు దద్దరిల్లిపోయాయి. రాక్షసులకు గుండెల్లో భయంపుట్టింది. ఆ పాంచజన్యము నుండి వెలువడ్డ మహా శబ్దమునకు రాక్షసులు ఎక్కిన అశ్వములు, ఏనుగులు, ఒంటెలు బెదిరి పరుగులుతీసాయి. కొన్ని గుండెలు పగిలి మరణించాయి. అశ్వములు రథములను తమ ఇష్టం వచ్చినట్టు లాగుకొని వెళ్లాయి. రాక్షస సేన కకావికలయింది.

విష్ణువు శారఙ్గము నుండి వెలువడ్డ బాణములు రాక్షసుల గుండెలను చీల్చాయి. రాక్షసులు కుప్పలు తెప్పలుగా

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కిందపడిపోతున్నారు. రాక్షసుల శరీరముల నుండి కారిన రక్తము కాలువలు కట్టి ప్రవహిస్తూ ఉంది. ఒకపక్క పాంచజన్య శంఖధ్వని, మరొక పక్క శారఙ్గము అనే ధనుస్సు చేసే ధనుష్టంకారము రాక్షసులను భయభ్రాంతులను చేసింది. శ్రీమహావిష్ణువు ధనుస్సు నుండి వెలువడుతున్న బాణములు రాక్షసుల కుత్తుకలు ఉత్తరిస్తున్నాయి. శ్రీమహావిష్ణువు రాక్షసులను సంహరిస్తూ వారిని తరుముతున్నాడు. రాక్షసులు లంకకు పారిపోతున్నారు.

రాక్షసులను జయించిన శ్రీమహావిష్ణువు విజయ సూచకంగా తన శంఖము పాంచజన్యమును పూరించాడు. ఈ శంఖధ్వనిని విన్న సుమాలి శ్రీమహావిష్ణువును ఎదుర్కొన్నాడు. తన బాణ పరంపరతో సుమాలి శ్రీమహావిష్ణువును కప్పివేసాడు. ఇది చూచిన రాక్షసులు ధైర్యము తెచ్చుకొని మరలా విష్ణువుతో యుద్ధమునకు తలపడ్డారు. రాక్షసులు అందరూ మూకుమ్మడిగా విష్ణువును చుట్టుముట్టారు. సుమాలి పెద్దగా అరుస్తూ గర్జిస్తూ విష్ణువు మీదికి ఉరికాడు.

అప్పుడు శ్రీమహావిష్ణువు ఒకే ఒక బాణంతో సుమాలి ఎక్కిన రథమును తోలుతున్న సారథి కంఠమును ఖండించాడు. సుమాలి రథమును గుర్రములు ఎటో లాక్కుని వెళ్లాయి. సుమాలికి దిక్కుతోచలేదు. ఇది చూచిన మాలి తన రథమును విష్ణువు మీదికి పోనిచ్చాడు. మాలి తన ధనుస్సును సంధించి విష్ణువు శరీరం నిండా బాణములను కొట్టాడు. కాని ఆ బాణములు విష్ణువుకు ఏ మాత్రము బాధకలిగించలేదు. విష్ణువు కూడా మాలిని తన బాణపరంపరతో

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ముంచెత్తాడు. మాలి శరీరం నిండా బాణములు గుచ్చుకొని రక్తం వరదలా కారుతూ ఉంది. అప్పుడు విష్ణువు మాలి కిరీటమును, పతాకమును విరగ్గొట్టాడు. గుర్రములను చంపాడు. మాలి రథము నుండి కిందికి దూకి తన గదను చేతిలోకి తీసుకున్నాడు. తన గదతో మాలి గరుడుని ముఖం పగల గొట్టాడు. ఆ దెబ్బకు తట్టుకోలేక గరుడుడు యుద్ధభూమి నుండి  వెనుకకు మరలాడు. అది చూచిన మాలి, రాక్షసులు పెద్దగా హర్షధ్వానాలు చేసారు.

విష్ణువు మాలిని చంపడానికి తన చక్రాయుధమును ప్రయోగించాడు. శ్రీమహావిష్ణువు ప్రయోగించిన చక్రాయుధము గిరా గిరా తిరుగుతూ పోయి మాలి కంఠమును తెగనరికింది. రక్తం కారుతూ మాలి శిరస్సు నేల మీద దొర్లింది. దేవతలందరూ ఇది చూచి హర్షధ్వానాలు చేసారు. మాలి మరణ వార్త విన్న మాల్యవంతుడు, సుమాలి దు:ఖించారు. లంకకు తిరిగి వెళ్లిపోయారు. ఇంతలో మాలి కొట్టిన దెబ్బనుండి తెప్పరిల్లిన గరుడుడు వెనకకు తిరిగి వచ్చి తన రెక్కల వేగంతో రాక్షసులను ఎగురగొట్టాడు. ఆ వేగానికి రాక్షసుల ముఖాలు పగిలిపోయాయి. విష్ణువు కూడా ఆ రాక్షసులను తన బాణములతోనూ, గదతోనూ తరిమి తరిమి కొట్టాడు. కొంత మంది రాక్షసులు లంకకు పారిపోతే మరి కొందరు సముద్రంలో దూకారు. రథములు విరిగాయి. గుర్రములు ఏనుగులు చచ్చాయి. సైనికులు పిచ్చిపట్టినట్టు పారిపోతున్నారు.

శ్రీమద్రామాయణము

ఉత్తర కాండము ఏడవ సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

# ఉత్తర కాండము

## ఎనిమిదవ సర్గ.

వెనుక నుండి విష్ణువు తరముతుంటే తన రాక్షససేనలు పారిపోవడం చూచిన మాల్యవంతుడు, వెనుకకు తిరిగి విష్ణువుతో ఇలా అన్నాడు. “ఓ విష్ణూ! ఇది నీకు ధర్మమా. మా సేనలు నీకు భయపడి పారిపోతున్నారు. పారి పోతున్నవారిని నీవు చంపుతున్నావు. ఇదేనా యుద్ధనీతి. అతి ప్రాచీనమైన యుద్ధధర్మము నీకు తెలియదా! యుద్ధము నుండి పారిపోయే వారిని చంపే నీలాంటి వాడికి స్వర్గములో ఉండే అర్హత లేదు. నీకు అంతగా యుద్ధం చేయాలని కోరికగా ఉంటే నేను ఇక్కడే ఉన్నాను. నాతో యుద్ధం చెయ్యి. నీ ప్రతాపం చూపించు.” అని అన్నాడు.

అప్పుడు విష్ణువు మాల్య వంతునితో ఇలా అన్నాడు. “మీరు దేవతలను దేవతా గణములను తరిమి తరిమి కొట్టినప్పుడు ఈ యుద్ధనీతి మీకు గుర్తుకు రాలేదా! నేను దేవతలకు వారిని మీ నుండి రక్షిస్తాను అని అభయం ఇచ్చాను. నా ప్రతిజ్ఞ నెరవేర్చుకుంటున్నాను. మీరు ఎక్కడ దాక్కున్నా మిమ్ములను చంపుతాను. మీరు పాతాళానికి పోయినా మిమ్ములను వదలను.” అని అన్నాడు విష్ణువు.

ఆ మాటలకు కోపించిన మాల్యవంతుడు తన శక్తి బాణమును విష్ణువు గుండెలకు గురిపెట్టి విసిరాడు. విష్ణువు ఆ శక్తిని పట్టుకొని తిరిగి మాల్యవంతుని మీదికి విసిరాడు. ఆ శక్తి వేగంగా వచ్చి మాల్యవంతుని కవచమును చీల్చుకుంటూ మాల్యవంతుని గుండెల్లో

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

దిగబడింది. ఆ దెబ్బకు మాల్యవంతుడు మూర్ఛపోయాడు. కాని అంతలోనే తేరుకున్నాడు. మాల్యవంతుడు తన వద్దనున్న ఒక ఇనప శూలమును విష్ణువు గుండెలకు గురిపెట్టి విసిరాడు. మాల్యవంతుడు విష్ణువు ముందుకు దూకి ఆయనను గట్టిగా గుద్ది దూరంగా పారిపోయాడు. మరలా వచ్చి గరుడుని కూడా చేతితో గట్టిగా కొట్టాడు. గరుడునికి కోపం వచ్చింది. తన రెక్కలతో మాల్యవంతుడిని కొట్టాడు. ఆ వేగానికి మాల్యవంతుడు దూరంగా ఎగిరిపోయాడు.

మాల్యవంతుడు ఎగిరిపోవడం చూచిన సుమాలి తన సైన్యములతో లంకదారి పట్టాడు. ఈ ప్రకారంగా శ్రీమహావిష్ణువు రాక్షసులను వారి నాయకులను యుద్ధంలో సంహరించాడు. రాక్షసులకు భయం పట్టుకుంది. లంకలో ఉన్న తమను విష్ణువు వదిలిపెట్టడని, రాక్షసులు అంతా తమ తమ కుటుంబాలతో, బంధు మిత్రులతో పాతాళానికి పారిపోయారు. మాలి మరణించాడు. మాల్యవంతుడు ఎగిరిపోయాడు. మిగిలిన సుమాలి పాతాళంలో రాక్షస రాజ్యమును స్థాపించాడు. రాక్షసులను పరిపాలిస్తున్నాడు.

ఓ రామా! ఇప్పుడు నీవు చంపిన రాక్షసులు  పులస్త్య వంశమునకు చెందిన వారు. మహా బలవంతులు. మాల్యవంతుడు, సుమాలి, మాలి వాళ్ల పూర్వీకులు. ఆ కాలంలో ఒక్క శ్రీమహావిష్ణువు తప్ప రాక్షసులను చంపగల పరాక్రమవంతుడు లేడు. నీవు ఆ శ్రీమహావిష్ణువు అవతారము కాబట్టి రాక్షసులను చంపగలిగావు. అసలు నీవు పుట్టినదే రాక్షస సంహారము కొరకు. శ్రీమహావిష్ణువు దుష్టులను శిక్షించడానికి శిష్టులను రక్షించడానికి అవతారములు ఎత్తుతుంటాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఓ రామా! ఇప్పటి దాకా రాక్షసుల పుట్టుక, వాని జన్మల గురించి చెప్పాను. ఇప్పుడు నీవు చంపిన రావణ కుంభకర్ణుల గురించి వారి జన్మల గురించి చెబుతాను.

శ్రీమహావిష్ణువుకు భయపడి సుమాలి రాక్షసులతో పాతాళానికి పారిపోయిన తరువాత లంక ఖాళీ అయింది. అప్పుడు కుబేరుడు తన యక్షగణములతో లంకలో ప్రవేశించాడు. తన పుత్రులు, పౌత్రులతో లంకలో నివసిస్తున్నాడు.

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము ఎనిమిదవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తరకాండము

## తొమ్మిదవ సర్గ.

ఓ రామా! అలా చాలాకాలం గడిచింది. సుమాలి పాతాళం నుండి భూలోకానికి వచ్చి అక్కడక్కడా తిరుగుతున్నాడు. పుష్పక విమానము ఎక్కి భూలోకంలో ఆనందంగా వెళుతున్న కుబేరుడు సుమాలి కంటబడ్డాడు. ఆ సమయంలో కుబేరుడు తన తండ్రిని చూడ్డానికి వెళుతున్నాడు. వెంటనే సుమాలి పాతాళానికి వెళ్లాడు. తన మంత్రులను శ్రేయోభిలాషులను పిలిచాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

"కుబేరుడు ఏం పుణ్యం చేసి ఆ మాదిరి పుష్పకం మీద విహరిస్తున్నాడు. మనం కూడా అంతటి పుణ్యంసంపాదించాలంటే ఏమి చెయ్యాలి." అని వారినందరినీ అడిగాడు.  వారు ఏమీ చెప్పలేకపోయారు.

సుమాలి కూతురు కైకసికి పెళ్లి చేసే వయసు వచ్చింది. సుమాలి తనకుమార్తె కైకసిని చూచి ఇలా అన్నాడు. "అమ్మా! నీకు వివాహము చేసే వయసు మించి పోతూ ఉంది.నీకు తొందరగా వివాహం చెయ్యాలి. మనం దేవతలకు భయపడి పాతాళంలో ఉన్నాము. నిన్ను పెళ్లి చేసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. నీ వివాహం గురించి మేము చాలా శ్రమ తీసుకుంటున్నాము.

అమ్మా! నీవు సాక్షాత్తు లక్ష్మీదేవిలాగా ఉన్నావు. కాని నీకు వివాహం కావడం లేదు. పెళ్లికాని కన్యను ఇంట్లో పెట్టుకున్న తల్లితండ్రుల బాధ వర్ణనాతీతము. నిన్ను ఎవరు వరిస్తాడో, వాడు ఎలాంటి వాడో అని దిగులుగాఉంది. నీవు నీ తల్లి వంశమును, తండ్రి వంశమును, నీ కాబోయే భర్త వంశమును ఉద్ధరించాలి.  నీకు ప్రజాపతి బ్రహ్మ వంశములో పుట్టిన వాడు, పులస్త్య కుమారుడు అయిన విశ్రవసుడు తగిన భర్త. నీవు విశ్రవసుని సేవించు. ఆయనను భర్తగా పొందు. నీకు కుబేరునితో సమానమైన సంతానము కలుగ గలదు. అదే నాకోరిక." అన్నాడు.

ఆ మాటలకు కైకసి సరే అంది.  కైకసి విశ్రవసుడు తపస్సు చేసుకుంటున్న ఆశ్రమం దగ్గరకు వెళ్లింది. ఆ సమయంలో విశ్రవసుడు యజ్ఞం చేస్తున్నాడు. ఆ సమయంలో ముని కంట పడకూడదని తెలిసి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కూడా కైకసి, విశ్రవసుని ఎదుట నిలబడి కామంతో కూడిన చూపులు ప్రసరించింది. విశ్రవసు కైకసిని చూచి ఇలా అన్నాడు.

“నీవు ఎవరు? ఇక్కడకు ఎందుకు వచ్చావు? నీకు ఏం కావాలి?” అని అడిగాడు.

అప్పుడు కైకసి ఇలా అంది. “మీరు గొప్ప తపస్సంపన్నులు మీకు నేను చెప్పాలా!నా పేరు కైకసి.  నేను నా తండ్రి సుమాలి పంపగా మీ వద్దకు వచ్చాను అని మాత్రం చెప్పగలను. మీరే మీ తపశ్శక్తితో నేను ఎందుకు వచ్చానో తెలుసుకోండి. ” అని గడుసుగా బదులు చెప్పింది.

విశ్రవసుడు కళ్లు మూసుకున్నాడు. మనోనేత్రంతో కైకసి మనోగతమును గ్రహించాడు. “ఓ సుందరీ! నీ మనసులో కోరిక నాకు తెలిసింది. నీవు నా వలన పుత్ర సంతానము పొందవలెనని వచ్చావు. కాని నీవు వచ్చిన సమయమే దారుణమైన సంధ్యాసమయము. ఈ సమయంలో పుట్టిన కుమారులు, లోకభయంకరులు, భయంకరాకారులు, క్రూరమైన బుద్ధికలవారు అవుతారు.” అని అన్నాడు.

అప్పుడు కైకసి ఇలా అంది.“మహానుభావా! మీరు గొప్ప తపస్సంపన్నులు. మీ నుండి ఇటువంటికుమారులను నేను ఆశించలేను. అటువంటి కుమారులు కలగడం నాకు ఇష్టం లేదు.” అని పలికింది.

“నీవు కోరావు కాబట్టి నీ ఆఖరి కుమారుడు మాత్రము ధర్మాత్ముడు, లోకహితుడు, గుణవంతుడు అవుతాడు.” అని

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అనుగ్రహించాడు.

తరువాత కొంత కాలానికి కైకసి గర్భం దాల్చి భయంకరాకారుడైన కుమారుడికి జన్మనిచ్చింది. ఆ శిశువు పదితలలతో, పెద్ద కోరలతో, ఇరవై చేతులతో, నల్లగా కాటుక కొండవలె ఉన్నాడు. ఆ కుమారుడు జన్మించగానే ఎన్నో అపశకునములు కనపడ్డాయి. భూకంపము వచ్చింది.ఉల్కాపాతము జరిగింది. పది కంఠములతో పుట్టాడు కాబట్టి ఆ శిశువుకు దశగ్రీవుడు (దశకంఠుడు) అని నామకరణం చేసాడు విశ్రవసువు. దశగ్రీవుడు పుట్టిన తరువాత కైకసికి కుంభకర్ణుడు జన్మించాడు. కుంభకర్ణుడు అప్పటిదాకా ప్రపంచములో లేని భారీ శరీరముతో జన్మించాడు. తరువాత వికృతమైన ముఖంతో ఉన్న శూర్పణఖ అనే ఆడశిశువు జన్మించింది. ఆఖరి వాడుగా సత్త్వగుణ ప్రధానుడైన విభీషణుడు జన్మించాడు. ఆ పుత్రులు, పుత్రిక విశ్రవసుని ఆశ్రమంలో దిన దిన ప్రవర్ధమానంగా పెరుగుతున్నారు.

కుంభకర్ణుడు చిన్నప్పటినుండి మానవ భక్షకుడిగా తయారయ్యాడు. ఋషులను బాధపెడుతున్నాడు. మూడులోకాలలో తిరుగుతున్నాడు. విభీషణుడు మాత్రము చిన్నప్పటి నుండిధర్మాత్ముడుగా, ఇంద్రియములను నిగ్రహించుకుంటూ పెరుగుతున్నాడు. ఒకనాడు విశ్రవసుని కుమారుడు కుబేరుడు తన పుష్పకము మీద తండ్రిని చూడడానికి వచ్చాడు. అప్పుడు కైకసి అత్యంత తేజస్సుతో వెలిగిపోతున్న కుబేరుని చూచింది. వెంటనే తనకుమారుడు దశగ్రీవునిపిలిచి ఇలా అంది. "అతడు నీ సోదరుడు కుబేరుడు. ఎలా ప్రకాశిస్తున్నాడో చూడు. నీవు కూడా అంతటి వాడివి కావాలి. నిన్ను కూడా నేను అంతటి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ప్రకాశవంతుడిగా చూడాలి. అదే నా కోరిక. కాబట్టి నీవు కూడా అంతటి వాడివి కావడానికి ప్రయత్నించు.” అని పలికింది.

తల్లి మాటలు విన్న దశగ్రీవునికి సోదరుడు కుబేరుడు అంటే ఈర్ష్య పుట్టింది. ద్వేషము ప్రబలింది. అప్పుడు ఒక ప్రతిజ్ఞచేసాడు. “అమ్మా! నేను కుబేరుని కన్నా గొప్పవాడిని అవుతాను. కాబట్టి నీ మనసులో ఉన్న చింత వదిలిపెట్టు.” అని అన్నాడు. తను అనుకున్న కార్యం సఫలం కావాలంటే తపస్సును మించిన సాధనము లేదనుకున్నాడు దశగ్రీవుడు. తన తమ్ములతో కలిసి తపస్సు చేయడానికి గోకర్ణ క్షేత్రానికి వెళ్లాడు. దశగ్రీవుడు, కుంభకర్ణుడు, విభీషణుడు ముగ్గురు గోకర్ణక్షేత్రంలో బ్రహ్మదేవుని గురించి తపస్సు చేయడం మొదలెట్టారు.

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము తొమ్మిదవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తరకాండము

## పదవ సర్గ.

ఇంతలో రామునికి ఒక అనుమానం వచ్చింది. అగస్త్యుని చూచి ఇలా అడిగాడు. “ఓ మహర్షీ! దశగ్రీవుడు అతని తమ్ములు తపస్సు చేసారు కదా! ఎలా చేసారు? ఏ నియమాలు ఆచరించారు?” అని అడిగాడు. అగస్త్యుడు ఇలా బదులు చెప్పాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

"ఓ రామా! అంతటి క్రూరకర్ముడైన కుంభకర్ణుడు కూడా ధర్మమార్గమును అవలంబించాడు. ఎండా కాలంలో చుట్టు 5 అగ్నుల మధ్య తపస్సు చేసాడు. వర్షాకాలంలో వానలో తడుస్తూ తపస్సు చేసాడు. చలికాలంలో నీళ్లలో కూర్చుని గజగజవణుకుతూ తపస్సు చేసాడు.  ఆ ప్రకారంగా 10,000 సంవత్సరములు తపస్సుచేసాడు. విభీషణుడు 5000 సంవత్సరములు ఒంటి కాలిమీద నిలబడి తపస్సు చేసాడు. తదుపరి  5,000 సంవత్సరములుచేతులు పైకి ఎత్తి సూర్యుడు ఎటు తిరిగితే అటు తిరుగుతూ తపస్సు చేసాడు విభీషణుడు. దశగ్రీవుడు కూడా 10,000 సంవత్సరములు ఆహారం ఏమీ తీసుకోకుండా తపస్సు చేసాడు. వెయ్యి సంవత్సరాలు గడవగానే తన శిరస్సు ఒక దానిని ఖండించి అగ్నిలో హెూమం చేసాడు. ఆ ప్రకారంగా 9,000 సంవత్సరములు తన తొమ్మిది తలలను అగ్నిలో హెూమం చేసాడు దశగ్రీవుడు.

10,000 సంవత్సరములు పూర్తి కాగానే తన పదవ తలను ఖండించడానికి కత్తి ఎత్తాడు దశగ్రీవుడు. అప్పుడు బ్రహ్మ దేవుడు ప్రత్యక్షం అయ్యాడు. దశకంఠుని ఆపాడు. "దశగ్రీవా! నీ తపస్సుకు మెచ్చాను. నీకు ఏం వరాలు కావాలో కోరుకో!' అని అన్నాడు. బ్రహ్మదేవుడు ప్రత్యక్షం కాగానే దశగ్రీవుడు పరమానంద భరితుడు అయ్యాడు. బ్రహ్మదేవునికి నమస్కరించి ఇలా ప్రార్థించాడు.

"ఓ బ్రహ్మదేవా! ముల్లోకములలో ఉన్న ప్రాణులకు ఉండేది ఒకటే భయం. మరణ భయం. ప్రాణులకు మృత్యువు కంటే శత్రువు మరొకటి లేదు. అటువంటి మరణం నాకు రాకుండా, నాకు మరణ భయం లేకుండా  వరం ఇవ్వండి." అని అడిగాడు.  ఆమాటలు విన్న

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

బ్రహ్మదేవుడు ఇలా అన్నాడు. "కుమారా! పుట్టిన ప్రాణి మరణించక తప్పదు. కాబట్టి నీకు మరణం రాకుండా వరం ఇవ్వలేను. అందుచేత, ఇంకేవరమైనా కోరుకో ఇస్తాను." అని అన్నాడు.

అప్పుడు రావణుడు అసలు వరం కోరాడు. "ఓ బ్రహ్మదేవా! నాకు పక్షిజాతులవలన కానీ, నాగజాతుల వలన గానీ, యక్షుల వలన గానీ, దైత్యులవలనగానీ, దానవుల వలన గానీ, రాక్షసుల వలన గానీ, దేవతల వలన గానీ మరణం లేకుండా వరం ప్రసాదించు. పైన చెప్పిన వారంటేనేనాకు భయము. మిగిలిన ప్రాణుల వలన నాకు భయం లేదు. మనుష్యులు మొదలైన ప్రాణులు నా ముందు గడ్డిపోచల వంటి వారు. వారి వలన నాకు ఎలాంటి భయము లేదు." అని అన్నాడు.

దశగ్రీవుని మాటలు విన్న బ్రహ్మదేవుడు ఇలా అన్నాడు. "నీవు కోరినట్టు నీవు చెప్పిన వారివలన నీకు మరణం రాదు. నీకు ఇంకొక వరం కూడా ఇస్తున్నాను. నీవు నీ తొమ్మిది తలలను నా కోసరం అగ్నికి ఆహుతి చేసావు. ఆ తలలు నీకు మరలా వస్తాయి. నీకు కామ రూపము ధరించే వరము కూడా ప్రసాదిస్తున్నాను. నీకు ఏ రూపము కావాలంటే ఆ రూపము ధరించగలవు."అని వరం ఇచ్చాడు. వెంటనే దశగ్రీవునికి పదితలలు యధాప్రకారము వచ్చాయి.

తరువాత బ్రహ్మదేవుడు విభీషణుని చూచి ఇలా అడిగాడు. "కుమారా! నీ గురించి నాకు తెలుసు. నీవు ధర్మాత్ముడవు. సాత్వికుడవు. నీకు ఏం వరం కావాలో కోరుకో ఇస్తాను." అని అడిగాడు. విభీషణుడు చేతులు జోడించి బ్రహ్మదేవునికి నమస్కరించి ఇలా ప్రార్థించాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

"ఓ బ్రహ్మదేవా! నీవు లోక పూజ్యుడవు. నీ దర్శనభాగ్యమే నాకు గొప్ప వరము. నాకు ఇంకే వరము అక్కరలేదు. కాని నీవు ఇవ్వదలచుకుంటే ఈ వరం ప్రసాదించు. నేను ఎటువంటి కష్టములలో ఉన్నా, ఎటువంటి విపత్కరపరిస్తితులలో ఉన్నా, నా మనస్సు ధర్మం తప్పకుండా, నీ యందు స్థిరంగా ఉండేటట్టు నన్ను అనుగ్రహించు. నాకు ఎటువంటి ఉపదేశము లేకుండా బ్రహ్మాస్త్రము మనసులో స్ఫురించేటట్టు వరం ప్రసాదించు. నా బుద్ధి ఎల్లప్పుడూ ధర్మము నందే ప్రవర్తించేటట్టు చూడు." అని కోరుకున్నాడు.

బ్రహ్మదేవుడు విభీషణుని ధర్మనిరతికి సంతోషించాడు. "కుమారా! విభీషణా! నీవు కోరిన వరములను ప్రసాదించాను. నీవు రాక్షస వంశములో పుట్టినను, నీ మనసు, బుద్ధి ధర్మం తప్పడం లేదు. అందుకని నీకు మరణం లేకుండా వరం ప్రసాదిస్తున్నాను."అని పలికాడు.

తరువాత కుంభకర్ణునికి వరాలు ఇవ్వడానికి అతని వద్దకు వచ్చాడు. అది చూచి దేవతలందరూ కంగారు పడ్డారు. బ్రహ్మదేవునితో రహస్యంగా ఇలా అన్నారు. "దేవా! వీడు ఎటువంటి వరములు లేకుండానే లోకాలను భయపెడుతున్నాడు. బాధిస్తున్నాడు. వీడు స్వర్గలోకంలో ఉన్న నందనవనంలో ఏడుగురు అప్సరసలను, పదిమంది దేవతలను, ఋషులను, ఇంకా లెక్కలేనంతమంది మనుషులను నంచుకుతిన్నాడు వీడికి .ఇంకా వరాలు కూడా ఇస్తే ఎవరినీ బతకనివ్వడు. మూడులోకాలను నాశనం చేస్తాడు. కాబట్టి వీడికి ఏ వరమూ ఇవ్వవద్దు. తమరికి ఏదో ఒక వరము ఇవ్వాలి అనిపిస్తే వీడికి మోహాన్ని, నిస్తేజాన్ని ప్రసాదించు. ఒకమూల పడి ఉంటాడు. లోకాలు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క్షేమంగా ఉంటాయి. వరం ఇచ్చాను అన్న తృప్తి నీకూ ఉంటుంది. " అని వేడుకున్నారు. దేవతల మాటలు కూడా సమంజసంగానే ఉన్నాయి అనుకున్నాడు బ్రహ్మదేవుడు. వెంటనే వాక్కుకు అధిదేవత అయిన సరస్వతిని మనసులో తలచుకున్నాడు. సరస్వతి అక్కడకు వచ్చింది. ఎందుకు పిలిచారు అని అడిగింది. "నీవు కుంభకర్ణుని వాక్కులో ప్రవేశించి దేవతలకు ఇష్టమైన రీతిలో పలికించు" అని అన్నాడు. అలాగే అని అంతర్ధానమయింది సరస్వతి. కుంభకర్ణుని వాక్కులో ప్రవేశించింది.

కుంభకర్ణుని మోహం ఆవేశించింది. తరువాత బ్రహ్మదేవుడు కుంభకర్ణుని వద్దకు పోయి "కుమారా! నీ తపస్సుకు మెచ్చాను. నీకు ఏం వరం కావాలో కోరుకో!" అని అన్నాడు. "ఓ బ్రహ్మదేవా! నాకు నిద్రపోవడం అంటే చాలా ఇష్టం. నాకు అనేక సంవత్సరములు నిద్రలో గడిపే వరం ప్రసాదించు" అని కోరాడు. "తథాస్తు!" అన్నాడు బ్రహ్మ. తరువాత సరస్వతి కుంభకర్ణుని వాక్కునుండి బయటకు వచ్చింది. అందరూ వెళ్లిపోయారు.

సరస్వతి తనను విడిచిపోగానే కుంభకర్ణునికి తెలివి వచ్చింది. నేను ఇప్పుడు ఏం మాట్లాడాను. ఏం అడిగాను. బ్రహ్మ ఏం ఇచ్చాడు అని తర్కించుకున్నాడు. తాను మోహపరవశుడు అయ్యాడు అని తెలుసుకున్నాడు. తీరని దు:ఖంలో మునిగిపోయాడు.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము పదవ సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

# ఉత్తరకాండము

## పదకొండవ సర్గ.

దశగ్రీవుడు, కుంభకర్ణుడు బ్రహ్మను గురించి తపస్సు చేసి వరాలు పొందారు అని విన్న సుమాలి పాతాళంనుండి బయటకు వచ్చాడు. అతనితో పాటు అతని మంత్రులు మారీచుడు, ప్రహస్తుడు, విరూపాక్షుడు, మహోదరుడు కూడా వచ్చారు. అందరూ దశగ్రీవుని వద్దకు వచ్చారు. దశగ్రీవుడిని కౌగలించుకున్నారు.

“కుమారా! నీవు బ్రహ్మదేవుని గురించి తపస్సుచేసి వరములు పొందావు అని తెలిసి చాలా సంతోషించాను. కుబేరుని కన్నా అధికుడవు కావాలన్న నీ కోరిక నెరవేరింది. ఇప్పుడు మాకు విష్ణువు వలన భయము లేదు. ఆ విష్ణువు వలన కలిగిన భయము వలననే కదా ఇన్నాళ్లు మేము పాతాళంలో దాక్కున్నాము. ఈ లంకా నగరము మనది. అది రాక్షసులు నివసించే నగరము. ఇప్పుడు దానిని కుబేరుడు ఆక్రమించుకున్నాడు. మనము తిరిగి లంకను స్వాధీనము చేసుకోవాలి. ముందు సామోపాయంతో ప్రయత్నం చేద్దాము. కుబేరుడు వినకపోతే కుబేరునితో యుద్ధము చేసి ఓడించి లంకనుండి తరిమేద్దాము. అప్పుడు ఈ లంకానగరము నీది అవుతుంది. లంకకు నీవే అధిపతివి. నీవే మాకు చక్రవర్తివి. ఈ రాక్షస వంశమును ఉద్ధరించిన మహానుభావుడివి.”అని అన్నాడు.

సుమాలి దశగ్రీవునికి తాతగారు అవుతారు. తాత గారితో దశగ్రీవుడు ఇలా అన్నాడు. “తాతగారూ! తమరు ఇలా మాట్లాడటం న్యాయమా. కుబేరుడు నాకు సోదరుడు నేను అతనితో యుద్ధం

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

చేయడం ఏమిటి? లంకను అతనినే పాలించనీ." అని అన్నాడు. దశగ్రీవుని అభిప్రాయము తెలుసుకున్న సుమాలి మారు మాట్లాడలేదు. ఊరుకున్నాడు.

కొన్నాళ్ల తరువాత ఒక రోజు ప్రహస్తుడు దశగ్రీవునితో ఇలా అన్నాడు. "కుమారా! నీవు శూరుడవు.నీ ఆస్తిని మరొకరుఅపహరిస్తే నీ కళ్లముందే అనుభవిస్తూ ఉంటే చూస్తూ ఊరుకుంటావా! అది ఎంత అవమానము. నీ వంటి పరాక్రమవంతులు ఇలామాట్లాడవచ్చునా! నీ వంటి వీరులకు, శూరులకు ఈ ప్రేమలు ఉండకూడదు. నిరంకుశంగా ఉండాలి. కాబట్టి నా మాట విను.

కశ్యప ప్రజాపతికి ఇద్దరు భార్యలు. అదితి. దితి. అదితికి దేవతలు పుట్టారు. దితికి దైత్యులు పుట్టారు. అప్పట్లో ఈ భూమి అంతా దైత్యుల స్వాధీనంలో ఉండేది. ఈభూమి మీద సర్వాధికారాలు దైత్యులకే ఉండేవి. విష్ణువు దేవతల పక్షపాతి. అందుకని విష్ణువు దైత్యులతో యుద్ధము చేసి వారిని చంపి మూడు లోకములను దేవతలకు కట్టబెట్టాడు. అప్పటి నుండి సోదరులు అయిన దేవతలు, దైత్యులు బద్ధవిరోధులు అయ్యారు. కాబట్టి సోదరుల మధ్య విరోధము ఈనాటిది కాదు. యుగయుగాల నుండి వస్తూ ఉంది.

దశగ్రీవా! మనం ఇలా చెట్టు పుట్టలు పట్టుకొని ఎన్నాళ్లు తిరుగుతాము. లంకారాజ్యము మనది. దానిని నీవు స్వాధీనం చేసుకో. కుబేరుడిని తరిమెయ్యి." అని దుర్బోధ చేసాడు ప్రహస్తుడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఒకే మాటను పదిసార్లు చెబితే అదే నిజం అవుతుంది. ఒక మంచి వాడు చెప్పుడు మాటలకు ఎలా ప్రభావితుడవుతాడో ఇది ఒక తార్కాణము. ప్రహస్తుడి మాటలకు తలవంచాడు దశగ్రీవుడు. అలాగే అన్నాడు.

(ఇక్కడ మనం ఒక విషయం గమనించాలి. దశగ్రీవుడు స్వతాహాగా చెడ్డవాడు కాడు. ఇక్కడ ప్రహస్తుని చెడు మాటలతో కుబేరుని మీద వైరముపెంచుకున్నాడు. తరువాతి కాలంలో శూర్పణఖ దుర్బోధనలతో సీతను అపహరించాడు. ఈ రోజుల్లో కూడా చెప్పుడు మాటలు విని కాపురాలు, బంధుత్వాలు పాడుచేసుకొనేవాళ్లు కోకొల్లలు. ఇలాంటి చెప్పుడు మాటలకు తల ఒగ్గకూడదు అనే రామాయణం మనకు బోధిస్తుంది.)

తరువాత దశగ్రీవుడు రాక్షసుల నందరినీ సమీకరించాడు. ముందు ప్రహస్తుని కుబేరుని వద్దకు రాయబారిగా పంపాడు. "ప్రహస్తా! నీవు కుబేరుని వద్దకు పోయి సామరస్యపూర్వకంగా నా మాటలుగా చెప్పు.

" సోదరా కుబేరా! ఈ లంకానగరము రాక్షసులకు చెందిన నగరము. రాక్షసులు విష్ణువుకు భయపడి పారిపోవడం వల్ల నీవు లంకానగరాన్ని ఆక్రమించుకున్నావు. ఇది మంచిది కాదు. మేము మరలా బలం పుంజుకున్నాము. కాబట్టి ధర్మంగా ప్రవర్తించి, మా లంకానగరాన్ని మాకు స్వాధీనము చెయ్యి. మేము సంతోషిస్తాము. ధర్మాని పాటించు." ఈ మాటలు కుబేరునికి చెప్పి అతడు ఏమి చెబుతాడో ఆ మాటలు నాకు చెప్పు." అని అన్నాడు దశగ్రీవుడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ప్రహస్తుడు కుబేరుని వద్దకు వెళ్లాడు. కుబేరునితో ఇలా అన్నాడు.

“ఓ కుబేరా! నేను నీ సోదరుడు దశగ్రీవుని వద్దనుండి వచ్చాను. నా పేరు ప్రహస్తుడు. దశగ్రీవుడు ఆదేశానుసారము నాలుగు మాటలు నీకు చెబుతాను విను. ‘పూర్వము ఈ లంకానగరము సుమాలి అధీనములో ఉండేది. రాక్షసులు ఈ నగరంలో సుఖంగా నివసించేవారు. ప్రస్తుతము సుమాలి వారసులు అయిన దశగ్రీవుడు, రాక్షసులు లంకా నగరము తమకు కావాలని అంటున్నారు. కాబట్టి వారి నగరము వారికి ఇచ్చెయ్యి. అదే న్యాయము, ధర్మము.”అని అన్నాడు ప్రహస్తుడు.

ఆ మాటలు విన్న కుబేరుడు ఇలా అన్నాడు. “నా తండ్రి నన్ను ఈ నగరంలో ఉండమని నాకు లంకానగరాన్ని ఇచ్చాడు. నేను వచ్చినప్పుడు ఈ నగరంలో ఎవ్వరూ లేరు. నేను ఈ నగరాన్ని అభివృద్ధిచేసాను. భూమిని దానంగా ఇచ్చాను. నివాసయోగ్యంగా మార్చాను. ఈ లంకానగరము రాక్షసులదే. సందేహము లేదు. ఇప్పుడు మేము ఉంటున్నాము. ఈ లంకానగరాన్ని పంచుకోడం మంచి పద్ధతి కాదు. కాబట్టి నేను, దశగ్రీవుడు కలిసి ఈ లంకానగరాన్ని అనుభవిస్తాము. అని నామాటగా నాసోదరుడు దశగ్రీవునికి చెప్పు.” అని అన్నాడు కుబేరుడు.

వెంటనే కుబేరుడు తన తండ్రి విశ్రవసుని వద్దకు పోయి దశగ్రీవుని కోరికను ఆయనకు వివరించాడు. “తండ్రీ! తమరి కుమారుడు దశగీవుడు నా వద్దకు రాయబారిని పంపాడు. లంకా నగరములో పూర్వము రాక్షసులు నివసించేవారనీ, లంకానగరము

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తనది అనీ, తనకు ఇచ్చివేయమనీ కోరాడు. ఇప్పుడు నన్ను ఏమి చెయ్యమంటారు.” అని అడిగాడు కుబేరుడు.

బ్రహ్మర్షి అయిన విశ్రవసువు కుబేరునితో ఇలా అన్నాడు. “కుమారా! నా మాట విను. దశగ్రీవుడు ఈ విషయం నాతో కూడా అన్నాడు. నేను అతనిని మందలించాను. కాని అతడు వినలేదు. ఎందుకంటే దశగ్రీవుడు బ్రహ్మఇచ్చిన వరములతో విర్రవీగుతున్నాడు. పైగా అతనికి పక్కన ఉన్న వారు దుర్బోధలు చేస్తున్నారు. అతడు మంచి మాటలు వినే మార్గంలో లేడు. అతనికి మంచి చెడు విచక్షణ నశించింది. ఆ దుర్మార్గుడితో వైరము వద్దు. నీవు లంకానగరము అతనికి ఇచ్చివేసి కైలాస పర్వతము వద్దకు రా. అక్కడ ఒక నగరము నిర్మించుకో. ప్రశాంతంగా ఉండు. కైలాస పర్వత ప్రాంతంలో మందాకినీ నది ప్రవహిస్తూ ఉంది. దాని తీర ప్రాంతము అంతా ఫల,పుష్పములతో నిండిన వృక్షములతో శోభాయమానంగా ఉంటుంది. ఆ ప్రాంతలో దేవతలు, గంధర్వులు నివసిస్తూ ఉంటారు. నువ్వుకూడా వారితో పాటు అక్కడ నివసించు. దశగ్రీవుడు రాక్షసుడు. పైగా వరములతో గర్వించినవాడు. వాడితో వైరము ఎందుకు. నా మాట విను.” అని కుబేరునికి హితబోధ చేసాడు.

తండ్రి మాటలను విన్న కుబేరుడు తన వారితో కలిసి లంకానగరమును విడిచిపెట్టి వెళ్లిపోయాడు. తనతో పాటు తన ధనమును, వాహనములను, అనుచరులను ప్రజలను అందరినీ తీసుకొని వెళ్లిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న ప్రహస్తుడు దశగ్రీవుని వద్దకు పోయి ఇలా అన్నాడు. “కుమారా! నీ సోదరుడు కుబేరుడు లంకానగరమును వదిలిపెట్టి వెళ్లిపోయాడు. నీవు పోయి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

లంకానగరములో ప్రవేశించి పాలించు. రాక్షసులందరికీ లంకా నగరము నివాసముగా మార్చు." అని అన్నాడు. ప్రహస్తుని మాట మేరకు దశగ్రీవుడు రాక్షసులతో, తన సేనలతో లంకానగరము ప్రవేశించాడు. లంకానగరాన్ని తన నివాసంగా చేసుకున్నాడు. రాక్షసులంతా లంకా నగరాన్ని ఆక్రమించుకున్నారు. లంకా నగరం పూర్తిగా రాక్షసులతో నిండిపోయింది. ఇక్కడ కుబేరుడు కూడా కైలాస పర్వతము మీద ఒక నగరాన్ని నిర్మించుకున్నాడు.

శ్రీమద్రామాయణము

ఉత్తర కాండము పదకొండవ సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

## ఉత్తర కాండము

## పన్నెండవ సర్గ.

తరువాత లంకా రాజ్యానికి దశగ్రీవుడు పట్టాభిషిక్తుడు అయ్యాడు. దశగ్రీవుని చెల్లెలు పేరు శూర్పణఖ. రావణుడు ఆమెకు వివాహము చెయ్యాలని నిశ్చయించుకున్నాడు. కాలకుడు అనే రాక్షసుని కుమారుడు విద్యుజ్జిహ్వుడు. దశగ్రీవుడు తన చెల్లెలు శూర్పణఖను విద్యుజ్జిహ్వుడికి ఇచ్చి వివాహము చేసాడు.

ఒక రోజు దశగ్రీవుడు వేటకు వెళ్లాడు. అరణ్యములో రావణునికి దితి కుమారుడు అయిన మయుడు కనపడ్డాడు. ఆయన వెంట ఒక కన్య ఉంది. దశగ్రీవుడు మయుని చూచి ఇలా అడిగాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

"మీరు ఎవరు? ఈ కన్యను వెంటబెట్టుకొని ఎందుకు తిరుగుతున్నారు? ఇది క్రూరమృగములకు ఆవాసమైన ఘోరారణ్యము. ఈ అరణ్యములో ఒంటరిగా ఒక స్త్రీని వెంట బెట్టుకొని తిరగడానికి కారణమేమి?" అని అడిగాడు దశగ్రీవుడు .

దానికి మయుడు ఇలా సమాధానం చెప్పాడు. "నేను దితి కుమారుడను. నా పేరు మయుడు. నాకు హేమ అనే అప్సరసతో వివాహము అయింది. నేను పది వేల సంవత్సరములు ఆమెతో కాపురముచేసాను. ఆమె కొంత కాలము కిందట దేవ కార్యము నిమిత్తము దేవలోకమునకు వెళ్లిపోయింది. ఇంతవరకూ తిరిగి రాలేదు.

ఈమె నా కుమార్తె. పేరు మండోదరి. నా కుమార్తెకు వివాహము చేయు వయసు వచ్చినది. ఈమెకు తగిన వరుడిని వెదుకుతూ ఉన్నాను. వయసు వచ్చిన కన్య ఉన్న తండ్రికి ఆ కన్య గుండెల మీద కుంపటే కదా! ఆమెకు ఎప్పుడు ఏమి జరుగుతుందో అని, అటు తల్లి వంశమునకు ఇటుతండ్రి వంశమునకు ఎక్కడ మచ్చ తెస్తుందో అని నిత్యము బాధపడవలసినదే కదా! నాకు నా భార్య వలన ఈమె కాక ఇంకా ఇద్దరు పుత్రులు కలిగారు. వారు మాయావి, దుందుభి. నా గురించి నేను ఏమీ దాచకుండా చెప్పాను. నీవు ఎవరో ఇక్కడకు ఎందుకు వచ్చావో చెప్పండి." అని మయుడు దశగ్రీవుని అడిగాడు.

మయునితో దశగ్రీవుడు ఇలా అన్నాడు. "నా పేరు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

దశగ్రీవుడు. నేను విశ్రవసువు కుమారుడను. పులస్త్యుని పౌత్రుడను. నా

తండ్రి విశ్రవసువు బ్రహ్మ నుండి మూడవ వాడు. నేను లంకానగరాధీశు డను. వేట నిమిత్తము ఈ అడవికి వచ్చాను." అని అన్నాడు.

ఇతడు విశ్రవసు అనే మహర్షి కుమారుడు. నా పుత్రికకు తగిన వరుడు అని మనసులో అనుకున్నాడు. వెంటనే మయుడు దశగ్రీవుని చేతిలో తన కుమార్తె చేతిని ఉంచి పాణిగ్రహణము చేయించాడు. మయుడు దశగ్రీవుడుతో ఇలా అన్నాడు.

"ఈమె నా కుమార్తె మండోదరి. నాకు, హేమ అనే అప్సరసకు పుట్టిన కన్య. ఈమె నీకు తగిన భార్య. ఈమెను భార్యగా స్వీకరించు." అని అన్నాడు. దశగ్రీవుడు దానికి సమ్మతించాడు. అక్కడే ఉన్న చితుకులను పోగుచేసి అగ్నిని రగిల్చాడు. మయుడి కుమార్తె మండోదరిని అగ్నిసాక్షిగా పాణిగ్రహణం చేసాడు దశగ్రీవుడు.

దశగ్రీవుడు క్రూరస్వభావుడు, రాక్షస ప్రవృత్తి కలవాడు  అని విశ్రవసు తన భార్యతో  చెప్పినట్టు  మయునికి తెలుసు. కాని పులస్త్యబ్రహ్మ మనుమడు అనే ఒకే ఒక్క కారణంతో తన కుమార్తె మండోదరిని దశగ్రీవునికి ఇచ్చి వివాహం చేసాడు. తన కుమార్తెను వివాహమాడినందుకు గాను మయుడు దశగ్రీవునికి తాను ఎంతో తపస్సు చేసి సాధించిన శక్తి అనే దివ్యాస్త్రమును ఇచ్చాడు.

1రామా! ఆ శక్తి అస్త్రాన్నే దశగ్రీవుడు లక్ష్మణునిమీద ప్రయోగించాడు. గుర్తుందా నీకు!  రామా! ఆ ప్రకారంగా దశగ్రీవునికి మండోదరికి వివాహం జరిగింది. తరువాత దశగ్రీవుడు తనసోదరులు

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

అయిన కుంభకర్ణుడు విభీషణుల వివాహాలు కూడా జరిపించాడు. వైరోచనుని మనుమరాలు అయిన వజ్రజ్వాల అనే కన్యను కుంభకర్ణునికి, శైలూషుని కుమార్తె అయిన సరమ అనే కన్యను విభీషణునికి ఇచ్చి వివాహం జరిపించాడు. ఆ ముగ్గురు అన్నదమ్ములు తమ తమ భార్యలతో ఆనందంగా సాంసారిక జీవితం గడుపుతున్నారు.

కొంత కాలానికి మండోదరి గర్భం ధరించి ఒక పుత్రుడిని ప్రసవించింది. ఆ బిడ్డ పుట్టీ పుట్టగానే పెద్దగా ఏడవడం మొదలు పెట్టాడు. ఆ ధ్వని మేఘములు గర్జించినట్టు ఉంది. అందుకని ఆ కుమారునికి మేఘనాధుడు అనే పేరుపెట్టారు. తరువాతి కాలంలో అతడే ఇంద్రజిత్తు అని సార్ధకనామం పొందాడు. మేఘనాధుడు రావణుని అంత:పురములో దినదినప్రవర్ధమానంగా అల్లారుముద్దుగా పెరుగుతున్నాడు.

శ్రీమద్రామాయణము
ఉత్తర కాండము పన్నెండవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తర కాండము

## పదమూడవ సర్గ.

తరువాత కొంత కాలానికి బ్రహ్మ దేవుడు ఇచ్చిన వరాలు పనిచేయడం మొదలు పెట్టాయి. కుంభకర్ణుని అంతులేని నిద్ర ఆవహించింది. ఆ నిద్రను తట్టుకోలేకపోతున్నాడు కుంభకర్ణుడు. దశగ్రీవునితో ఇలా అన్నాడు. "అన్నయ్యా! ఈపాడు నిద్ర నన్ను వదలడం

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

లేదు.నేను సుఖంగా నిద్రించడానికి ఒక శయనమందిరం ఏర్పాటు చెయ్యి." అని అడిగాడు. దశగ్రీవుడు వెంటనే శిల్పులను పిలిపించి యోజనము వెడల్పు, మూడు యోజనములపొడవు ఉన్న ఒక పెద్ద గృహమును నిర్మింపజేసాడు. ఆ గృహమును రత్నములతోనూ మణుల తోనూ మాణిక్యములతోనూ, బంగారముతోనూ అలంకరింపజేసాడు. కుంభకర్ణునికి సుఖమైన హంసతూలికా తల్పమును ఏర్పాటు చేసాడు. కుంభకర్ణుడు ఆ ఇంట్లో ప్రవేశించాడు. హాయిగా నిద్రకు ఉపక్రమించాడు.

పుట్టుకతో బ్రాహ్మణుడైన దశగ్రీవుని సాత్త్విక గుణమునకు బదులు, రజస్తమోగుణములు ప్రధానంగా పెంపొందాయి. రాక్షసత్వము క్రూరత్వము, ద్వేషము, కోపము దశగ్రీవునిలో ప్రవేశించాయి. వాటి ప్రభావాలకు లోబడిన రావణుడు హింసకు పాల్పడ్డాడు. ఋషులను, దేవతలను, యక్షులను,గంధర్వులను పీడించడం మొదలు పెట్టాడు. దేవలోకములో ఉన్న అందమైన ఉద్యానవనములను నాశనం చేసాడు. ఉంటే నా దగ్గర ఉండాలి. నా దగ్గర లేనిది ఇంకెక్కడా ఉండకూడదు అనే ప్రాతి పదికన హింసాకాండ మొదలుపెట్టాడుదశగ్రీవుడు.

(ఈ రోజుల్లో ప్రేమ వ్యవహారలలో ఈ ధోరణి ప్రబలుతూ ఉ ంది. నాకు దక్కనిది ఇంకెవరికీ దక్కడానికి వీలు లేదు.అందుకే ఆసిడ్ పోస్తాను.నరుకుతాను. చంపుతాను అని ఆడపిల్లలను హింసిస్తున్నారు ఈ నాటి దశగ్రీవుని అంశలో పుట్టిన కుర్రాళ్లు. )

దశగ్రీవుడు సాగిస్తున్న హింసాకాండ దశగ్రీవుని అన్న కుబేరునికి తెలిసింది. దశగ్రీవుడు చేసేది తప్పు అని చెప్పడానికి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కుబేరుడు దశగ్రీవుని వద్దకు ఒక దూతను పంపాడు.ఆ దూత లంకా నగరం చేరుకున్నాడు. ముందు విభీషణుని వద్దకు వెళ్లాడు. విభీషణుడు ఆ దూతను సాదరంగా ఆహ్వానించాడు. కుశల ప్రశ్నలు వేసాడు. వచ్చిన  పని గురించి అడిగాడు. తరువాత దశగ్రీవుని వద్దకు తీసుకొని వెళ్లాడు. ఆ దూత దశగ్రీవుని చూచి జయజయధ్వానాలు చేసాడు. తరువాత దశగ్రీవునితో ఇలా అన్నాడు.

"ఓ దశగ్రీవ సార్వభౌమా! నీకు జయము కలుగుగాక! మీరు చేస్తున్న హింసా కాండను కుబేరుడు గమనిస్తున్నాడు. అందుకే నన్ను పంపాడు. ఆయన మాటలను నేను యథాతథంగా చెబుతాను అవధరించండి. " సోదరా! దశగ్రీవా!  నేను స్వర్గంలో మీరు ధ్వసం చేసిన నందన వనమును చూచాను. మీరు హింసించిన ఋషులతో మాట్లాడాను. నీవు సాత్వికులైన ఋషులను చంపుతున్నట్టు తెలిసింది. దేవతలను నీవు హింసిస్తున్నావట. దానికి ప్రతిగా దేవతలు నిన్ను చంపడానికి ప్రయత్నిస్తున్నారని నాకు తెలిసింది. ఓ రాక్షసరాజా! నీవు నా మీద కూడా విరోధము పెట్టుకున్నావు. కాని నేను దానిని సహించాను. లంకానగరాన్ని నీకు ఇచ్చాను. ఆ ఈశ్వరానుగ్రహంతో కైలాస శిఖరం మీద ఉంటున్నాను.

ఒక రోజు నేను ఆ పరమశివుని దర్శనార్థము కైలాసమునకు వెళ్లాను. పార్వతీ పరమేశ్వరులు కొలువుదీరి ఉన్నారు. దురదృష్టవశాత్తు నా ఎడమ కన్ను చూపుపార్వతీ దేవి మీదపడింది. ఆమె ఎవరా అని పరిశీలించి చూచానే కానీ వేరే ఉద్దేశము చేత కాదు. కాని ఆ మహాశక్తి దివ్యకాంతి నా కంటిలో ప్రవేశించి నా ఎడమ కన్ను చూపు పోయింది. ఆ పాప పరిహారార్థము నేను కైలాస పర్వతము

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

మీద ఎనిమిది వందల సంవత్సరములు మౌనవ్రతము పాటించాను. నా వ్రతానికి సంతోషించిన పరమశివుడు నాతో ఇలా అన్నాడు. “కుబేరా!నీవు చేసిన వ్రతమునకు నేను ఎంతో సంతోషించాను. ఇదివరలో ఈ వ్రతమును నేను చేసాను. ఇప్పుడు నువ్వుచేసావు. ఈ వ్రతము చేయగలవాడు వేరే ఎవరూ లేరు. అందుకని నేను నీతో స్నేహము చేస్తున్నాను. ఇప్పటి నుండి నీవు నా మిత్రుడవు. కుబేరా! దేవీప్రభావంతో నీ ఎడమ కన్ను కనపడకుండాపోయింది. ఏకాక్షివి అయ్యావు.అందుకని నీవు ఏకాక్షి పింగళి అనేపేరుతో పిలువబడతావు.” అని అన్నాడు ఈశ్వరుడు.

దశగ్రీవా! ఆ తరువాత నేను నీవు చేస్తున్న హింసా కాండ పాపకార్యముల గురించి విన్నాను. నీవు నా తమ్ముడివి. నా కన్నా చిన్నవాడివి. నీవు తప్పుచేస్తే అన్నగా నేను సరిదిద్దాలి కదా! అందుకని ఈ దూత ద్వారా నా సందేశమును పంపుతున్నాను.నీ దుష్కార్యముల వలన మన వంశమును అప్రతిష్ట తేవద్దు. ఇటువంటి అధర్మ కార్యముల నుండి నీ మనస్సు మరల్చుకో. నీ హింసాకాండకు కోపించిన దేవతలు, మునులు, ఋషులు నిన్ను చంపడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. జాగ్రత్తగా ఉండు.” అని కుబేరుడు తన మాటగా తమరికి చెప్పమన్నాడు. కుబేరుడు చెప్పిన మాటలు తమరికి యథాతథంగా వివరించాను.” అని పలికి ఆ దూత కూర్చున్నాడు.

ఆ దూత కుబేరుని సందేశమును వినిపిస్తున్నంతసేపూ దశగ్రీవుడు కోపంతో ఊగిపోతున్నాడు. పళ్లు పటపట కొరుకుతున్నాడు. దూత తన సందేశమును పూర్తిచేయగానే దశగ్రీవుడు ఆ దూతను చూచి ఇలా అన్నాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

"కుబేరుడి వద్ద నుండి వచ్చిన ఓ దూతా! కుబేరుని మాటలుగా నువ్వు చెప్పిన మాటలు విన్నాను. ఈ మాటలు విన్న తరువాత నువ్వుగానీ, కుబేరుడు గానీ ఆ లోకంలో బతకరు. ఎందుకంటే మీ మాటలు వినడం నాకు ఇష్టం లేదు. కుబేరుడు తనకు పరమేశ్వరునితో తనకు మిత్రత్వము ఉందని చెప్పుకుంటున్నాడు. అది నాకు అనవసరము. ఈ మాటలు అన్నందుకు నిన్ను నీ కుబేరుడిని ఇక్కడికిక్కడే చంపాలి. 'రావణుడు నా తమ్ముడు కదా నన్ను ఏమీ చెయ్యడు' అని అనుకుంటున్నాడేమో. నాకు ఎవరైనా ఒకటే. నాకు ఇష్టం లేని మాటలు చెప్పినా, ఇష్టం లేని పనులు చేసినా వారిని క్షమించను. ఇప్పటిదాకా నాకు తోచిన పనులు చేస్తున్నాను. ఇప్పుడు కుబేరుడు చెప్పాడు కాబట్టి ముల్లోకములను జయించవలెనని, ముల్లోకముల మీద ఆధిపత్యము వహించాలనీ నిశ్చయించుకున్నాను. నేను తక్షణమే లోకపాలకులను చంపాలని నిశ్చయించుకున్నాను."అని పలికాడు. తన ఆసనం మీది నుండి లేచాడు. కత్తితీసుకొని ఆ దూత తల నరికాడు. ఆ దూత శరీరమును తినమని రాక్షసులకు ఆదేశించాడు.

మూడులోకములను జయించవలెనని నిశ్చయించుకున్న దశగ్రీవుడు తన జైత్రయాత్రనుకుబేరునితో మొదలు పెట్టాడు. అపారమైన సేనలతో కుబేరుని మీదికి యుద్ధానికి బయలేదేరాడు.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము పదమూడవ సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

# ఉత్తర కాండము

## పదునాలుగవ సర్గ.

మొట్టమొదటగా సృష్టించబడ్డ ప్రాణులు మేము రక్షిస్తాము అన్న వారు రాక్షసులుగానూ, మేము పూజిస్తాము అన్న వారు యక్షులుగానూ పిలువబడ్డారు అని చదువుకున్నాము కదా! రాక్షసులు అందరూ లంకలో చేరి దశగ్రీవుని ఆధిపత్యంలో ఉంటే, యక్షులు అందరూ కైలాసపర్వతము వద్ద కుబేరుడు నిర్మించిన నగరంలో కుబేరుడిపాలనలో ఉన్నారు. ఆ కుబేరుడు దశగ్రీవునికి అన్నగారు. కుబేరుడు దశగ్రీవునికి మంచి మాటలు చెప్పడానికి దూతను పంపితే ఆ దూతను చంపాడు దశగ్రీవుడు. పంతానికిపోయి కుబేరుడి మీదికి యుద్ధానికి బయలుదేరాడు. దశగ్రీవుని సేనాధిపతులు అయిన మహోదరుడు, ప్రహస్తుడు, మారీచుడు, శుకుడు, సారణుడు, యుద్ధము లేకపోతే బతకలేని ధూమ్రాక్షుడు, తన మంత్రులతోనూ కలిసి దశగ్రీవుడు జైత్రయాత్రకు బయలుదేరాడు.

(కుబేరుడు అనవసరంగా దూతను పంపి దశగ్రీవుని రెచ్చగొట్టాడు. ఆ దూతను పంపకపోతే బాగుండేది. ఎవరి మానాన వారు బతుకుతూ ఉండేవారు.  అంతా విధిలిఖితం. ఎలా జరగాలో అలా జరగాలి కదా! ఈ నాడు కూడా మనలో చాలా మంది ఏదో ఒక వెధవ పని చేసి తరువాత చింతించడం పరిపాటి అయి పోయింది. దశగ్రీవుడు దుర్మార్గుడు మూర్ఖుడు. ఎవరి మాటా వినడు అని తెలిసికూడా వాడికి ధర్మం గురించి చెప్పడం కూడా మూర్ఖత్వమే. ఈ నాడూ అదే జరుగుతూ ఉంది. వినడని తెలిసికూడా చెప్పడం,

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

భంగపడటం పరిపాటి అయిపోయింది.)

దశగ్రీవుడు తన సేనలతో కైలాస పర్వతమును చేరుకున్నాడు. అపారమైన రాక్షస సేనలను చూచారు యక్షులు. వచ్చిన వాడు తమ అధిపతి కుబేరుని తమ్ముడు దశగ్రీవుడు అని తెలుసుకున్నారు.  వెంటనే యక్షులు అందరూ కుబేరుని వద్దకు పోయి “తమరి సోదరుడు దశగ్రీవుడు యక్షుల మీద యుద్ధం ప్రకటించాడు” అని చెప్పారు. కుబేరుడు చేసేది లేక రాక్షసులను ఎదుర్కోమన్నాడు. యక్షులుకూడా రాక్షసుల మీద యుద్ధం ప్రకటించారు.

యక్షులకు రాక్షసులకు ఘోరయుద్ధం జరిగింది. ఇరుపక్షములలో నష్టం జరిగింది. ఎంతోసులభంగా జయించవచ్చు అనుకున్న యక్షులు ఇలా తిరగబడేసరికి రాక్షస సేనలు కలవరపడ్డాయి. కాని దశగ్రీవుడు పట్టు వదలలేదు. యక్షుల మీద విజృంభించాడు. యక్షులు, గదలతోనూ, ఖడ్గములతోనూ, ముసలములతోనూ తోమరములతోనూ యుద్ధం చేస్తున్నారు. యక్షుల సేనలలోకి దశగ్రీవుడు చొచ్చుకుపోతున్నాడు. దశగ్రీవుని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు యక్షులు. కాని దశగ్రీవుడు కించిత్తు కూడా చలించడం లేదు. దశగ్రీవుడు తన గదతో యక్షులను సంహరిస్తున్నాడు. కార్చిచ్చు అడవిని కాల్చినట్టు దశగ్రీవుడు యక్షులను చంపుతున్నాడు. దశగ్రీవునికి తోడు మహోదరుడు, శుకుడు మొదలగు సేనానాయకులు యక్షులను తుదముట్టిస్తున్నారు. యక్షుల సేనలు తరిగిపోతున్నాయి. చాలామంది  పారిపోతున్నారు. పారిపోలేని వారు అక్కడికక్కడే పడిపోతున్నారు. ఆకాశంలో నిలబడిన దేవతలు, ఋషులు ఈ ఘోరాన్ని చూస్తున్నారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కుబేరుడు ఎప్పటికప్పుడు యుద్ధరీతులను సమీక్షిస్తూ సైన్యములను పంపుతున్నాడు. ఆ అదనపు సేనలకు సంయోధ కంటకుడు అనే యక్షుడు నాయకత్వం వహించాడు. రావడం రావడం ఆ యక్షుడు తన చక్రాయుధంతో మారీచుని కొట్టాడు. వాడు కిందపడ్డాడు. అంతలోనే లేచి మరలా సంయోధకంటకునితో యుద్ధంచేసాడు. మారీచుని పరాక్రమానికి తట్టుకోలేక సంయోధ కంటకుడు పారిపోయాడు. దశగ్రీవుడు కుబేరుని నగరంలోకి ప్రవేశించాడు. ముఖద్వారము నుండి అంతా బంగారుమయంగా ఉంది.

ముఖద్వారము వద్ద దశగ్రీవుని ద్వారపాలకులు అడ్డగించారు. దశగ్రీవుడు వారిని లక్ష్యపెట్టలేదు. ఆ ద్వారపాలకుడు ఒక తోరణ స్తంభమును పెరికి దానితో దశగ్రీవుని కొట్టాడు. ఆ దెబ్బకు దశగ్రీవునికి దిమ్మతిరిగింది. ఆ దెబ్బకు దశగ్రీవుడు చావాల్సింది కానీ బ్రహ్మవరము వలన చావు అతని దగ్గరకు రాలేదు. దశగ్రీవుడు ఆ యక్షుని చేతిలో నుండి ఆ తోరణ స్తంభమును తీసుకొని దానితో ఆ యక్షుని తుక్కుకింద కొట్టాడు. వాడి శరీరం ముక్కముక్కలయింది. అది చూచిన యక్షులు అందరూ భయంతో పారిపోయారు.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము పదునాల్గవ సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

# ఉత్తర కాండము

## పదునైదవ సర్గ.

యక్షులు పారిపోవడం చూచి కుబేరుడు కలత చెందాడు. మహాయక్షుడైన మణిభద్రుని పిలిచాడు. వెంటనే యక్షసేనలతో వెళ్లి దశగ్రీవుని సంహరించమని ఆదేశాలు ఇచ్చాడు. వెంటనే మణిభద్రుడు నాలుగువేలమంది యక్షులతో దశగ్రీవుని మీదికి యుద్ధానికి వెళ్లాడు. యక్ష, రాక్షసులకు యుద్ధం తీవ్రంగా జరుగుతూ ఉంది. ఈసారి యక్షులు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. యక్షులు ఆకాశంలో పక్షుల మాదిరి సంచరిస్తూ యుద్ధం చేస్తున్నారు. కాని రాక్షసులు చేసే మాయాయుద్ధము ముందు నిలువలేక పోతున్నారు. రాక్షసులు యక్షులను నిర్దాక్షిణ్యంగా చంపుతున్నారు.

మహోదరుడు, ప్రహస్తుడు చెరి ఒక వెయ్యిమంది యక్షులను చంపారు. మారీచుడు రెండువేల మంది యక్షులను చంపాడు. రాక్షసుల మాయాయుద్ధము ముందు యక్షులు నిలువలేకపోతున్నారు. ధూమ్రాక్షుడు మణిభద్రుని ఎదుర్కొని అతనిని ఒక ముసలంతో వక్షస్థలం మీద కొట్టాడు. కాని మణిభద్రుడు చలించలేదు. అదే గదతో ధూమ్రాక్షుని గుండెలమీద మోదాడు. ఆ దెబ్బకు ధూమ్రాక్షుడు నెత్తురు కక్కుతూ కిందపడిపోయాడు. అది చూచిన దశగ్రీవుడు మణిభద్రుని మీదికి పరుగెత్తాడు. మణిభద్రుడు రావణుని మీద మూడు శక్తి బాణములను ప్రయోగించాడు. రావణుడు మణిభద్రుని కిరీటమును పడగొట్టాడు. వెంటనే మణిభద్రుడు యుద్ధభూమి నుండి వెళ్లిపోయాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తరువాత కుబేరుడు యుద్ధానికి సన్నద్ధమై వచ్చాడు. కుబేరుని వెంట శుక్రుడు, పౌష్టుడు అనే అతని మంత్రులు కూడా యుద్ధానికి వచ్చారు. చేతిలో గదతో తన వైపు వస్తున్న కుబేరుని చూచాడు దశగ్రీవుడు. కుబేరుడు దశగ్రీవుని వద్దకు వచ్చాడు. దశగ్రీవునితోఇలా అన్నాడు.

"నేను నీకు మంచి మాటలు చెప్పాను. కానీ నీవు వినలేదు. నీ మరణానంతరము నరకములో పడ్డప్పుడు నా మాటల విలువ తెలుసుకుంటావు. నీవు పుట్టుకతో బ్రాహ్మణుడవు. కాని రాక్షసత్వము ప్రదర్శిస్తున్నావు. ఇప్పుడు నీవు మంచి పనులుచేసినా దేవతలు నిన్ను శ్లాఘించరు. తల్లితండ్రులను, గురువును, బ్రాహ్మణులను అవమానించిన వాడు నరకానికి పోతాడు. ఈ శరీరము శాశ్వతము కాదని తెలుసుకొని, బతికి ఉన్నప్పుడు మంచి పనులు చేయని మూఢుడు మరణానంతరము నరకబాధలు అనుభవిస్తాడు. రాజ్యము గానీ, ధనము కానీ, సుఖములు కానీ ధర్మబద్ధంగానే సంపాదించాలి. అనుభవించాలి. అధర్మంగా సంపాదించిన ధనము కానీ, రాజ్యము కానీ దు:ఖహేతువు. కాబట్టి పాపచింతన వదిలిపెట్టడం సర్వదా శ్రేయస్కరము. పాపకార్యములకు ఫలము దు:ఖము. దానిని పాపము చేసిన వాడు అనుభవించక తప్పదు. కాబట్టి తెలివికలవాడు పాపపు పనులు చేయడు. తల్లితండ్రుల సేవలోనే మంచి బుద్ధులు పుడతాయి. ఎందుకంటే మంచి కర్మలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని పెద్దలు చెప్పారు కదా! మానవులకు తాము చేసిన పుణ్య కర్మల వలననే వారికి సంతానము, ధనము, పరాక్రమము లభిస్తుంది. దుర్బుద్ధి కల నీకు అటువంటి మంచి ఫలితములు దక్కవు. నీకు నరకమే శరణ్యము.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఇంక నీతో నేను వాదించదలచుకోలేదు. నీ పాపములే నిన్ను కట్టికుడుపుతాయి. " అనికుబేరుడు ఆఖరు సారిగా తనకు తోచిన నాలుగు మంచి మాటలు చెప్పి యుద్ధమునకు ఉపక్రమించాడు.

కుబేరుడు దశగ్రీవుని సేనాధిపతులను, అమాత్యులను తరిమి తరిమి కొట్టాడు. కుబేరుని ధాటికి తట్టుకోలేక వారు పారిపోయారు. కుబేరుడు దశగ్రీవుని యుద్ధములో ఎదుర్కొన్నాడు. దశగ్రీవుని తల మీద తన గదతో మోదాడు. కాని దశగ్రీవుడు చలించలేదు. దశగ్రీవుడు కుబేరుడు ఒకరితో ఒకరు గదాయుద్ధము చేస్తున్నారు. ఒకరికి ఒకరు తీసిపోకుండా పోరాడుతున్నారు. కుబేరుడు దశగ్రీవుని మీద ఆగ్నేయాస్త్రము ప్రయోగించాడు. దశగ్రీవుడు దానిని వారుణాస్త్రముతో ఛేదించాడు.

దశగ్రీవుడు మాయాయుద్ధమును ఆశ్రయించాడు. ఎన్నోవేలమంది రకరకాల రూపములతో యుద్ధం చేస్తున్నట్టు భ్రమకలిగించాడు. దశగ్రీవుడు తనకు తాను పులి, సింహము, వరాహము, మేఘము, పర్వతము, నదీప్రవాహము, మహావృక్షము ఇలాగా రకరకాల రూపములతో కుబేరుని అతని సైన్యమును భయపెట్టసాగాడు. దశగ్రీవుడు తన అసలు రూపం కనపడనీయకుండా రకరకాల రూపాలతో యుద్ధం చేస్తున్నాడు. దశగ్రీవుడు తాను కనపడకుండా ఒక గదతో కుబేరుని తలమీద కొట్టాడు. ఆ దెబ్బకు కుబేరుడు తల నుండి రక్తం కారుతూ కిందపడిపోయాడు. కుబేరుని అనుచరులు అతని చుట్టు చేరి అతనినిపక్కనే ఉన్న నందన వనమునకు తీసుకొని వెళ్లి ఉపచారములు చేసారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

కుబేరుడు పడిపోగానే దశగ్రీవుడు విజృంభించాడు. కుబేరుని వద్ద ఉన్న పుష్పకము అనే విమానమును అపహరించాడు. ఆ పుష్పక విమానము పూర్తిగా బంగారముతో నిర్మింపబడింది. బంగారు స్తంభములు, బంగారు గోపురములు, బంగారు ముఖద్వారము కలిగి ఉంది. దాని మీద ముత్యాల సరములు వేలాడుతున్నాయి. ఈ విమానము మనం ఎలా చెబితే అలా ప్రయాణం చేస్తుంది. లోపలసుఖంగా  కూర్చోడానికి సుతిమెత్తని ఆసనములు అమర్చబడి ఉన్నాయి. దానిలోకి ఎక్కడానికి బంగారుమెట్లు అమర్చారు. దానిని దేవతల కోసరం నిర్మించారు. అది పాడయిపోవడం అంటూ ఉండదు. ఆ విమానంలో ఏ కాలములో నైనా సమశీతోష్ణంగా, సుఖంగా ఉంటుంది. (ఈ నాటి ఎయిర్‌కండిషన్ ప్రక్రియ ఆ రోజుల్లో కూడా ఉందేమో!)

ఆ విమానము చూడగానే దశగ్రీవుడికి దానిని అపహరించాలని దుర్బుద్ధి పుట్టింది. వెంటనే ఆ విమానము ఎక్కి వెళ్లిపోయాడు. ఆ ప్రకారంగా దశగ్రీవుడు కుబేరుని ఓడించి పుష్పకవిమానమును అపహరించాడు.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము పదిహేనవసర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

# ఉత్తరకాండము

## పదహారవ సర్గ.

కుబేరుని జయించిన దశగ్రీవుడు కైలాసములో ఇతర ప్రదేశములను చూడటానికి వెళ్లాడు. అతడు కుమార స్వామి జన్మస్థానమైన శరవణమునకు వెళ్లాడు. (శరవణము అంటే రెల్లు గడ్డి. అందుకే కుమారస్వామికి శరవణభవుడు అనే నామం వచ్చింది.). ఆ వనములో తెల్లటి రెల్లు గడ్డి తళా తళా ప్రకాశిస్తూ ఉంది. ఆ రెల్లుగడ్డి అందాలను తిలకిస్తూ రావణుడు పుష్పక విమానంలో వెళుతున్నాడు.

ఇంతలో హటాత్తుగా విమానం ఆగిపోయింది.  విమానం ఎందుకు ఆగిందని దశగ్రీవుడు తన మంత్రులను అడిగాడు. “నా విమానము ఎవరు ఆపారు? ఈ పర్వతముమీద ఉన్న వారు ఎవరైనా ఆపారా! ఎవరికి అంత ధైర్యం?” అని కోపంతో పలికాడు.

అప్పుడు మారీచుడు ఇలా అన్నాడు. “రాక్షసేంద్రా! పుష్పకము కదలడం లేదంటే దానికి కారణం ఏదో ఉంటుంది. ఈ విమానమును ఇప్పటిదాకా కుబేరుడు ఉపయోగించేవాడు. ఇప్పుడు అతను విమానంలో లేకపోవడం వలన, ఆగిపోయిందేమో!” అని అన్నాడు.

మారీచుని మాటలు పూర్తి కాకముందే పరమేశ్వరుని అనుచరుడు అయిన నందీశ్వరుడు అక్కడకు వచ్చాడు.దశగ్రీవుని చూచి ఇలా అన్నాడు. “దశగ్రీవా! ఇది శంకరుని కేళికావనము. ఇక్కడ ఇతరులు ప్రవేశించరాదు. నీ విమానము ముందుకు నడువదు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఇప్పుడు శంకరుడు ఈ పర్వతము మీద ఉన్నాడు. ఆయన మీదినుండి విమానము వెళ్లదు.  ఈ సమయములో యక్ష,గంధర్వ, నాగ, రాక్షసులు ఎవరూ ఈ ప్రాంతములో సంచరించకూడదు. కాబట్టి వెనకు మరలిపో. నామాట వినకపోతే నీకు నాశనము తప్పదు.” అని నందీశ్వరుడు దశగ్రీవునికి హితోపదేశము చేసాడు.

ఆ మాటలు విన్న దశగ్రీవునికి కోపం వచ్చింది. పుష్పకము నుండి విసురుగా కిందికి దిగాడు. “ఈ శంకరుడు ఎవరు?” అంటూ ఆ కైలాస పర్వతము దగ్గరకు వచ్చాడు. అక్కడ నందీశ్వరుడు అపర శివుని మాదిరి చేతిలో శూలము ధరించి నిలబడి ఉన్నాడు. నందీశ్వరుడు అంటే ఎద్దు. ఎద్దు మొహంతో ఉన్నాడు. నందీశ్వరుని ముఖం దశగ్రీవునికి వానర ముఖం మాదిరి కనపడింది. దశగ్రీవుడు పకా పకా నవ్వాడు. నందీశ్వరుని వానరముఖాన్ని చూచి హేళన చేసాడు.

దశగ్రీవుని హేళనతో కూడిన నవ్వును చూచి నందీశ్వరుడు కోపంతో ఊగిపోయాడు. దశగ్రీవుని చూచి ఇలా అన్నాడు. “నా రూపము వానర రూపము మాదిరి ఉందని  అని అవహేళన చేసావు కదా! నన్ను చూచి హేళనగా పెద్దగా  నవ్వావు కదా! నాతో సమానమైన పరాక్రమములు కల వానరుల చేతిలో నీ రాక్షస కులం సర్వనాశనం అవుతుంది. ఇదే నా శాపము. గోళ్లు, పళ్లు ఆయుధములుగా కలిగిన మహా వేగవంతులైన, అధిక బలవంతులైన,  గొప్ప పరాక్రమవంతులైన వానరులు నీ వంశనాశనమునకు కారకులుగా  జన్మించగలరు. వారి దాకా కూడా అక్కర లేదు. నేను తల్చుకుంటే ఇప్పుడే ఈ క్షణంలోనే నిన్ను చంపగలను. కాని అది నా పని కాదు. నీపాపపుపనులచేత

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నువ్వు ఎప్పుడో చచ్చావు. ఇంకా నిన్ను చంపడం.వృధా! ” అని పలికాడు నందీశ్వరుడు.

బ్రహ్మవలన చావులేకుండా వరము పొందిన దశగ్రీవుడు నందీశ్వరుని మాటలు లెక్కచేయలేదు. కైలాస పర్వతము వద్దకు వెళ్లాడు. “శంకరా! నీ మూలమున, నీవు ఈ పర్వతము మీద ఉన్న కారణమున నా విమానము ఆగిపోయింది. కాబట్టి ఈ పర్వతమును నా మార్గము నుండి తొలగిస్తాను. ఈ పర్వతమును పెకలించి నా మార్గమును సుగమం చేసుకుంటాను. అయినా ఈ శంకరుడు ఎవరి అండచూచుకొని ఇలా క్రీడలలో మునిగి తేలుతున్నాడు. నేను పర్వతమును పెకలిస్తానన్నా భయపడటం లేదు. నా ప్రతాపం చూపిస్తాను.” అంటూ దశగ్రీవుడు తన బుజములతో కైలాస పర్వతమును కదిల్చాడు.

దశగ్రీవుని బలానికి ఆ పర్వతము కంపించింది. పర్వతము మీద ఉన్న పార్వతీ పరమేశ్వరులు కూడా కదిలిపోయారు. పార్వతి భయపడి పక్కనే ఉన్న పరమేశ్వరుని కౌగలించుకుంది. ఇదంతా లీలా మాత్రంగా చూస్తున్న పరమేశ్వరుడు తన కాలి బొటనవేలిని పర్వత శిఖరము మీద గట్టిగా అదిమాడు. ఆ సమయంలో దశగ్రీవుడు తన చేతులు పర్వతము కిందపెట్టి పర్వతమును పైకి లేపుతున్నాడు. పరమేశ్వరుడు తన కాలి బొటనవేలితో నొక్కడంతో, ఆ పర్వతము కింద పడి దశగ్రీవుని చేతులు, భుజములు నలిగిపోయాయి. దశగ్రీవుడు ఆబాధ భరించలేక పెద్ద పెద్దగా అరిచాడు. కేకలు పెట్టాడు. దశగ్రీవుని కేకలకు ముల్లోకములు ప్రతిధ్వనించాయి. ఆ అరుపులకు స్వర్గములో ఉన్న ఇంద్రుడు దిక్పాలకులు కూడా ఆశ్చర్యపోయారు. ఏదన్నా ప్రళయం

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ముంచుకొచ్చిందేమో అని భయపడ్డారు. యక్షులు, సిద్ధులు, విద్యాధరులు ఏమి జరిగింది అని ఒకరిని ఒకరు అడుగుతున్నారు. కాని ఎవరికీ అసలు కారణం తెలియదు.

దశగ్రీవుని పక్కనే ఉన్న మంత్రులు దశగ్రీవునితో ఇలా అన్నారు. “రాక్షసరాజా! నీవు ఎత్తినది కైలాసపర్వతము. దానికి అధిపతి పరమేశ్వరుడు. ఆయన తప్ప వేరెవరూ ఈ సమయంలో నిన్ను రక్షించలేరు. కాబట్టి ఆ పరమేశ్వరుని శరణు వేడడమే ఉత్తమమైన మార్గము. కాబట్టి ఆ పరమేశ్వరుని ప్రార్థించు. స్తుతించు. ఆ శంకరుడు సంతోషించి నిన్ను అనుగ్రహిస్తాడు.” అని చెప్పారు.

అప్పటికి దశగ్రీవుని అహంకారము దిగింది. పరమేశ్వరుని స్తోత్రం చేసాడు. కాపాడమని వేడుకున్నాడు. కాని శంకరుడు కరుణించలేదు. ఆ ప్రకారంగా వేయి సంవత్సరములు గడిచిపోయాయి. ఈ వేయిసంవత్సరములు దశగ్రీవుడు పరమశివుని స్తుతిస్తూనే ఉన్నాడు. అప్పుడు కరుణించాడు పరమశివుడు. దశగ్రీవుని చేతులను, భుజములను పర్వతముకింది నుండి విడిచిపెట్టేటట్టు తన పట్టు సడలించాడు. దశగ్రీవుడు లేచి నిలబడ్డాడు. దశగ్రీవుని చూచి మహాశివుడు ఇలా అన్నాడు.

“ఓ దశగ్రీవా! నీ వీరత్వానికి ఓర్పుకు ఎంతోసంతోషించాను. ఈ పర్వతము కిందపడి నలిగిపోతూ నీవు భయంకరంగా అరిచావు. కేకలు పెట్టావు. నీ అరుపులకు ముల్లోకములు కంపించాయి. ఆ భయంకర ధ్వనికి దేవతలు, మానవులు,యక్షులు క్షోభించారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఏడిచారు. అందరినీ ఏడిపించావు కాబట్టి నీవు ఈ నాటి నుండి "రావణుడు" అనే పేరుతో పిలువబడతావు. ముల్లోకములను ఏడిపించిన రావణునిగా ప్రసిద్ధిచెందుతావు. నేను నీకు అనుమతి ఇస్తున్నాను. నీవు ఏ దారిలో వెళ్ల దలచుకుంటే ఆ దారిన వెళ్లు. నీ ఇష్టం."అని అన్నాడు పరమశివుడు.

పరమశివుని మాటలకు ఎంతోసంతోషించాడు దశగ్రీవుడు. "ఓ పరమశివా! నాకు ఒక వరము ప్రసాదించండి. నేను బ్రహ్మదేవుని వలన దేవ, దానవ, గంధర్వ, యక్ష, నాగుల వలన మరణం లేకుండా వరం పొందాను. ఇంక మిగిలింది మానవులు. మానవులు అంటే నాకు ఎలాంటి భయంలేదు. వాళ్లు నన్ను ఏమీ చెయ్యలేదు. అంతే కాకుండా నేను బ్రహ్మదేవుని నుండి దీర్ఘాయుష్మంతుడిగా వరం పొందాను. కాని చాలా కాలము తపస్సులతోనూ ఇప్పుడు ఈ పర్వతము కింద నలుగుతూ చాలా ఆయుష్షు వృధా అయిపోయింది. గడిచిపోయిన నా ఆయుష్షును కూడా తిరిగి నాకు ప్రసాదించు. అంతేకాకుండా, నాకు ఒక దివ్యశక్తిని ప్రసాదించు."అని కోరాడు.

దానికి పరమశివుడుసమ్మతించాడు. రావణునికి ఒక ఖడ్గం ఇచ్చాడు. "రావణా! ఇది చంద్రహాసము అనే దివ్యఖడ్గము. దీనిని నీకు ఇస్తున్నాను. దీనిని భక్తితో పూజించు. దీనిని అవమానిస్తే, ఇది నా దగ్గరకు వచ్చిచేరుతుంది. నీవు కోరినట్టు నీకు గడిచిపోయిన ఆయుష్షు కూడా నీకు ఇస్తున్నాను."అని అన్నాడు ఈశ్వరుడు.

పరమశివుని చేత రావణుడిగా పేరుపెట్టబడిన దశగ్రీవుడు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

పరమశివునికి నమస్కరించి పుష్పకవిమానమును ఎక్కివెళ్లిపోయాడు.

తరువాత రావణుడు మరలా భూలోకములో ఉన్న క్షత్రియులను బాధించడం మొదలుపెట్టాడు.కొంతమంది క్షత్రియులు రావణుని ప్రతాపానికి దాసోహం అని లొంగిపోయారు. రావణుని ఎదిరించిన వారు రావణుని ఆగ్రహానికి బలి అయ్యారు.

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము పదహారవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తరకాండము

## పదిహేడవ సర్గ.

ఆ ప్రకారంగా రావణుడు భూలోకంలో జైత్రయాత్ర సాగిస్తూ ఒక సారి హిమవత్పర్వత ప్రాంతమునకు వెళ్లాడు. ఆ అరణ్యములలో తిరుగుతున్నాడు. ఒక నాడు రావణుడు తపోదీక్షలో ఉన్న ఒక యువతిని చూచాడు. ఆమె నిండు యవ్వనవతి. కాని తలకు జటలు ధరించి, జింక చర్మము మీద కూర్చుని నియమనిష్టలతో తపస్సు చేసుకుంటూ ఉంది.

రావణుడు కామాతురుడు. పరాయి కాంతను చూడగానే కామంతో రెచ్చిపోతాడు. నిండు యవ్వనంతో అందంగా ఉన్న ఆమెను చూడగానే రావణునికి కామం ప్రకోపించింది. ఆమె దగ్గరకు వెళ్లాడు. విలాసంగా నిలబడి ఆమెను చూచి ఇలా అన్నాడు. "యవ్వనవతీ! నీ యవ్వనానికీ, నీ అందానికీ, నీవు చేస్తున్న పనికీ ఎక్కడా పొందిక లేదు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

నీ వంటి సౌందర్యవతి తన యవ్వనమును ఇలా వృధా చేసుకోవచ్చునా. నిన్ను చూస్తుంటే పురుషులకు కామోన్మాదం కలగడంలో వారి తప్పు ఏమీ లేదు. అది నీ అందం, యవ్వనం తప్పు. వాటిని వృధా చేస్తున్న నీ తప్పు. నీది తపస్సు చేసుకొనే వయసూ కాదు. తపస్సు నీకు తగినదీ కాదు. ఇంతకూ నీవు ఎవరు? ఇక్కడ ఎందుకు ఉన్నావు. ఈ తపస్సు దేని కోసరం, ఎవరి కోసరం చేస్తున్నావు? నీకు వివాహము అయినదా! నీ భర్త ఎవరు? ఎందుకంటే నీ అందాన్ని యౌవనాన్ని అనుభవించే వాడు ఈలోకంలో కల్లా అత్యంత అదృష్టవంతుడు. నీ గురించి వివరంగా చెప్పు." అని అడిగాడు రావణుడు.

ఆమె రావణునికి యధావిధిగా అతిథి సత్కారములను చేసి ఇలా చెప్పింది. "దేవ గురువు బృహస్పతి కుమారుడైన కుశధ్వజుడు నా తండ్రి. నా పేరు వేదవతి. నా తండ్రి వేదవేదాంగ పారంగతుడు. నన్ను వివాహం చేసుకోవాలని దేవతలు, యక్షులు, రాక్షసులు, నాగులు ఎంతో మంది వచ్చి మా తండ్రిని నన్ను ఇమ్మని అడిగారు. నా తండ్రి నిరాకరించాడు. మా తండ్రి గారికి నన్ను సాక్షాత్తు విష్ణువుకు ఇచ్చి వివాహం చేయవలెనని కోరిక. అందుకని నన్ను ఎవరికీ ఇవ్వడానికి ఆయన ఇష్టపడలేదు. అందరూ ఊరుకున్నారు కానీ శంభుడు అనే దైత్యులకు రాజు ఊరుకోలేదు. నా తండ్రి మీద కక్షకట్టాడు. నా తండ్రి నిద్రించుచుండగా నా తండ్రిని చంపాడు. నా తల్లి నా తండ్రితో సహా సహగమనము చేసింది.

నా తండ్రి కోరిక నెరవేర్చడానికి నేను కూడా సదా నారాయణుని నా మనస్సులో తలచుకుంటున్నాను. నారాయణ జపం

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

చేస్తున్నాను. నారాయణుని నా భర్తగాపొందగోరి ఈ తపస్సు చేస్తున్నాను. ఇదీ నా వృత్తాంతము. నారాయణుడే నా భర్త. నా దైవము. నారాయణుని తప్ప పరులను నేను కన్నెత్తిచూడను. ఇంక నీ గురించి నాకు తెలియును. నా తపోబలంతో నాకు దివ్యదృష్టి సంప్రాప్తించింది. నీవు రావణుడు అనే రాక్షస రాజువు. కామాతురుడవు. నా గురించి విచారించక. నీవు నీ లంకారాజ్యమునకు మరలిపో. అదే నీకు క్షేమము." అని పలికింది వేదవతి.

కాని కామంతో కళ్లు మూసుకుపోయిన రావణునికి వేదవతి మాటలు చెవికెక్కలేదు. ఆమెతో ఇలా అన్నాడు. "నీవు అందంగా ఉన్నావని నీకుపొగరు. అందుకే ఇలా మాట్లాడుతున్నావు. నీవు నాకు తగిన దానవు. నీయౌవనాన్ని ఇలా తపస్సుతో ఎందుకు వృధా చేసుకుంటావు. తపస్సు వయసు మళ్లిన వాళ్లకు కానీ నీ వంటి యవ్వనవతికి కాదు. అదీ కాకుండా నీవు అతిలోకసుందరివి.  రోజు రోజుకూ నీ యవ్వనం కరిగిపోతుంటే నాకు బాధగా ఉంది. పోయిన యవ్వనం తిరిగిరాదుకదా! నేను లంకేశ్వరుడను. నా పేరు దశగ్రీవుడు. రావణుడు అని కూడా అంటారు.  నన్ను వరించు. నిన్ను స్వర్గసుఖాలలో తేలుస్తాను. నా భార్యవై ముల్లోకవాసుల పూజలు అందుకో! నీవు వరించిన విష్ణువు అందములో కానీ, వీరత్వములోగానీ, పరాక్రమములో గానీ, తపస్సు చేత గానీ, భోగలాలసతలో గానీ నాతో సాటి రాడు. అన్నింటిలో ఆ విష్ణువు కంటే నేను అధికుడను. అందుకని నన్ను వరించు. నీకు శుభం జరుగుతుంది." అని రావణుడు అంటూ ఉండగానే వేదవతి అతనిని "ఆపు!.... ఇంక మాట్లాడకు. ఆ మాదిరి అసలే మాట్లాడకు." అనివారించింది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

"రాక్షసేంద్రా! బుద్ధి జ్ఞానం కలవాడు ముల్లోకాధి పతి అయిన విష్ణువును అవమానించడు. నీ సంగతి నాకు తెలియదు." అనగానే రావణునికి కోపం వచ్చింది. బలవంతంగా రావణుడు వేదవతి జుట్టుపట్టుకున్నాడు. వేదవతి ఉగ్రురాలయింది. తన చేతినే కత్తిగా చేసి రావణుడు పట్టుకున్నంత మేరా తన తల వెంట్రుకలను ఖండించింది. రావణుని వంక చుర చుర చూసింది. వెంటనే అగ్నిని రగిల్చింది. అగ్నిలో దూకపోయే ముందు రావణునితో ఇలా అంది. "దుర్మార్గుడా! నీ చెయ్యితగిలిన తరువాత నేను బతికి ఉండటం అసంభవం. నువ్వు చూస్తూ ఉండగానే నేను అగ్నికి ఆహుతి అవుతాను. కాని నిన్ను వదలను. నువ్వు నన్ను అవమానించావు కాబట్టి, నిన్ను చంపడానికి మరలా జన్మ ఎత్తుతాను. ఒక పుణ్యాత్ముని గృహములో, అయోనిజగా జన్మిస్తాను. నీ మరణానికి కారకురాలిని అవుతాను. ఇప్పటికిప్పుడు, నీ లాంటి నీచుడిని చంపడానికి నా తపస్సు వృధా చేసుకోను. కాబట్టి బతికిపోయావు పో." అని పలికింది వేదవతి.

వేదవతి వెంటనే అగ్నిప్రవేశము చేసింది. అప్పుడు ఆకాశము నుండి పుష్పవృష్టి కురిసింది. ఆపుష్పములలో ఉన్న ఒక పద్మములో ఆమె ప్రవేశించింది. అది గమనించిన రావణుడు ఆ పద్మమును, ఆపద్మము మధ్యలో పొరాడుతున్న శిశువును చేతిలోకి తీసుకున్నాడు. లంకా నగరానికి వెళ్లాడు. ఆ పద్మమును అందులో శిశువును తన మంత్రికి చూపించాడు. ఆ శిశువును పరిశీలించిన ఆ మంత్రి రావణునితో ఇలా అన్నాడు. "లంకేశ్వరా! ఈ శిశువు సామాన్యురాలు కాదు. నిన్ను చంపడానికే పుట్టింది. అందుకే నువ్వు పనికట్టుకొని ఈ శిశువును నీ ఇంటికి తెచ్చుకున్నావు." అని అన్నాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఆ మాటలు విన్న రావణుడు వెంటనే ఆ శిశువును సముద్రములోని విసిరివేసాడు. ఆ శిశువు క్రమక్రమంగా జనకుని రాజ్యములోకి చేరింది. జనకునికి నాగేటి చాలులో దొరికింది. ఓ రామా! ఆమెయే తన కోరిక తీర్చుకోడానికి సాక్షాత్తు విష్ణుమూర్తి అయిన నీకు భార్యఅయింది. రావణునికి తను ఇచ్చిన శాపం నెరవేర్చడానికి అతని మరణానికి కారకురాలయింది. (వేదవతి అగ్నిలో ప్రవేశించిన తరువాత జరిగిన వృత్తాంతము మూల రామాయణంలో లేదనీ, కేవలం కల్పితము అనీ, తరువాత చేర్చబడినది అని పండితుల అభిప్రాయము.)

ఓ రామా! మహాపరాక్రమవంతుడైన రావణాసురుడు వేదవతి కోపముతో సగం మరణించాడు. సీతగా జన్మించి నీ సాయముతో రావణుని పూర్తిగా తుదముట్టించింది. ఆనాడు అగ్నిలో దూకిన వేదవతి జనకమహారాజు యాగము నిమిత్తము భూమిని దున్నుతుంటే నాగేటి చాలులో దొరికింది. నాగేటి చాలులో దొరికింది కాబట్టి ఆమెకు సీత అనే పేరు వచ్చింది. (సీత అంటే నాగేటి చాలు అని అర్థము). ఆ నాటి వేదవతి ఈ నాడు సీతగా జన్మించింది.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము పదిహేడవ సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

# ఉత్తరకాండము

## పదునెనిమిదవ సర్గ.

రావణుడు వేదవతి సంగతి ఆనాడే మరిచిపోయాడు. మరలా భూలోకంలో జైత్రయాత్ర సాగిస్తున్నాడు. ఒక సారి రావణుడు ఉశీరబీజము అనేక్షేత్రమునకు వెళ్లాడు. అక్కడ  మరుత్తు అనే మహారాజు యజ్ఞము చేస్తున్నాడు. ఆ యజ్ఞములో హావిర్భాగములను స్వీకరించడానికి దేవతలందరూ వచ్చారు.  ఆ యాగమునకు దేవగురువు బృహస్పతి సోదరుడు అయిన సంవర్తుడు అనే మహర్షి ఆధ్వర్యము వహిస్తున్నాడు.

యాగశాలలోకి ప్రవేశించిన రావణుని చూచి దేవతలందరూ భయపడిపోయారు. దేవతలు అందరూ  జంతువులు గానూ, పక్షులు గానూ  మారిపోయారు. ఇంద్రుడు  నెమలిగానూ, యముడు కాకిగానూ, కుబేరుడు తొండగానూ వరుణుడు హంసగానూ మారిపోయారు. ఇతర దేవతలు కూడా రకరకాల జంతువులు పక్షుల రూపములు ధరించారు. ఇది చూచిన రావణుడు తాను కుక్కగా మారిపోయాడు.

కుక్కగా మారిన రావణుడు యజ్ఞశాలలో ప్రవేశించాడు. నేరుగా మరుత్తు దగ్గరకు వెళ్లాడు. "నాతో యుద్ధం చేస్తావా లేక ఓటమిని అంగీకరిస్తావా" అని మరుత్తును అడిగాడు. మరుత్తుకు ఏమీ అర్థం కాలేదు. "నీవు ఎవరు? ఇక్కడకు ఎందుకు వచ్చావు?' అని అడిగాడు. రావణుడు  పెద్దగా నవ్వాడు. "నన్నే ఎరుగవా! నేను రావణుడను. ఇంతకాలం నా గురించి నీకు తెలియకపోవడం

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఆశ్చర్యంగా ఉంది. నాతో యుద్ధంచేస్తే నేను ఎవరో నీకు బాగా తెలుస్తుంది. నేను నా సోదరుడు కుబేరుని జయించి అతని వద్దనుండి ఈ పుష్పకవిమానమును అపహరించాను. అటువంటి నా గురించి నా బల పరాక్రమముల గురించి తెలియని వాడు ఎవరున్నారు నువ్వు తప్ప." అని అన్నాడు రావణుడు.

దానికి మరుత్తు ఇలా బదులు చెప్పాడు. "ఓహో! ఆ ఘనుడవు నీవేనా! అన్నగారినే యుద్ధములో ఓడించి గొప్ప పనిచేసావు. అంతటి ఘనకార్యము చేసిన  నీ వంటి వాడిని ముల్లోకములు పొగడవలసినదే.  స్వంత అన్నగారితో యుద్ధం చేయడం దుర్మార్గులు చేసే పని. నీవు చేసిన పనిని ఎవరూ మెచ్చుకోరు. అందుకే నీ గొప్పలు నీవే చెప్పుకుంటున్నావు. నీవు బ్రహ్మను గురించి తపస్సుచేసి వరములు పొందావని మాత్రము విన్నాను. ఇప్పుడు నిన్ను నీవు పొగుడుకొనే విషయముల గురించి నేను ఎప్పుడూ వినలేదు. ఏది ఏమైనా ఇక్కడి దాకా వచ్చావు. నా ఎదురుగా ఉన్నావు. నీవు ప్రాణాలతో ఇక్కడనుండి బయటపడలేవు. ఇప్పుడే నిన్ను సంహరిస్తాను." అని తన ధనుర్బాణములు తీసుకున్నాడు.

ఇంతలో సంవర్తనుడు వారించాడు. "ఆగండి. ఇప్పుడు మీరు వెళ్లకండి. యజ్ఞములో హింస పనికిరాదు. వాడి మానాన వాడిని వెళ్లనివ్వండి. ఇప్పుడు యుద్ధము చేయడం ఉత్తమమైన పని కాదు. ఎందుకంటే ఇప్పుడు మీరు యజ్ఞదీక్షలో ఉన్నారు.యజ్ఞదీక్షలో ఉన్న వారికి కోపము పనికిరాదు. యుద్ధము చేయరాదు. అదీ నియమము. ఈ నియమాన్ని ఉల్లంఘిస్తే వంశనాశనము జరుగుతుంది. అదీ కాకుండా జయాపజయాలు దైవాధీనాలు. పైగా ఈ రావణుని

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

జయించడం కష్టం. వాడి చేతిలో నువ్వు మరణిస్తే అర్థాంతరంగా యజ్ఞము ఆగిపోతుంది." అని హితవు పలికాడు సంవర్తనుడు.

సంవర్తనుని మాటలు విని మరుత్తు రావణునితో యుద్ధం చేయాలి అన్న ఆలోచన విరమించాడు. ధనుర్బాణములను పక్కన బెట్టి యజ్ఞము చేయడానికి కూర్చున్నాడు. రాక్షస సేనాధిపతి అయిన శుకుడు "మరుత్తుతో చేసిన యుద్ధములో రావణుడు గెలిచాడు" అని ప్రకటించాడు. వెంటనే అక్కడ ఉన్న రాక్షసులు దొరికిన వాడిని దొరికినట్టు విరుచుకు తిన్నారు. తరువాత రావణుడు తన సేనలతో అక్కడి నుండి వెళ్లిపోయాడు.

రావణుడు వెళ్లి పోయాడని తెలుసుకున్న దేవతలు తాము ధరించిన జంతువులు పక్షుల రూపములను వదిలి బయటకు వచ్చారు. నెమలి ఆకారమును ధరించిన ఇంద్రుడు నెమలికి సర్పముల వలన భయం లేకుండా వరం ఇచ్చాడు. ఇంకా తన ఒంటికి ఉన్న వేయి కళ్లు నెమలి పింఛమునకు వస్తాయనీ, వర్షము కురిసే ముందు నెమళ్లు ఆనందంతో పింఛములు విప్పి నాట్యం చేస్తాయి అని వరం ఇచ్చాడు. అప్పటినుండి నెమలి పింఛమునకు అన్నీ కళ్లే. (నెమలి ఈకను నెమలి కన్ను అని పిలుస్తారు.)

కాకి రూపమును పొందిన యముడు కాకితో ఇలా అన్నాడు. "ఓ కాకీ! నేను నరులను, జంతువులను రకరకాల రోగాలతో బాధపెడుతూ ఉంటాను. కానీ నువ్వు ఏమి తిన్నా నీకు ఎలాంటి రోగమూ రాదు. నీకుగా నీకు చావు రాదు. ఎవరన్నాచంపితే తప్ప నువ్వు చావవు. నీకు మరొక వరం కూడా ఇస్తున్నాను. నీ ద్వారా పితృదేవతలకు ఆహారం

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అందుతుంది. అందుకని నరులు నీకు మంచి ఆహారం పెట్టి తమ పితృదేవతలకు పెట్టినట్టు తృప్తిపొందుతారు. ఇదే నేను నీకు ఇచ్చే వరము." అని అన్నాడు యముడు.

హంస రూపము ధరించిన వరుణుడు హంసతో ఇలా అన్నాడు. "నీవు అత్యంత సుందరమైన పక్షిగా పాల నురగ వంటి తెల్లని కాంతితో ప్రకాశిస్తూ ఉంటావు. నేను జలమునకు అధిపతిని. అందుకని జలమును నీకు నివాసముగా ఏర్పరుస్తున్నాను. ఎల్లప్పుడు నువ్వు నావద్దనే ఉండు. ఎల్లప్పుడూ సంతోషంతో విహరించు." అని హంసకు వరం ఇచ్చాడు వరుణుడు.

రామా! అంతకు పూర్వము హంసలు పూర్తిగా తెల్లగా ఉండేవి కావు. వరుణుడు వరం ఇచ్చినప్పటినుండి స్వచ్ఛమైన తెల్లటి రంగులో ప్రకాశిస్తున్నాయి.

తరువాత తొండ రూపమును ధరించిన కుబేరుడు తొండతో ఇలా అన్నాడు. "నీ శరీరం ఇక మీదట బంగారు రంగుతో ప్రకాశిస్తూ ఉంటుంది." అని అన్నాడు.

మరుత్తు యజ్ఞమును నిర్విఘ్నముగా పూర్తి చేసాడు. దేవతలు తమ తమ హవిర్భాగములు స్వీకరించి వెళ్లిపోయారు.

శ్రీమద్రామాయణము ఉత్తరకాండము పద్దెనిమిదవ సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

# ఉత్తరకాండము

## పంతొమ్మిదవ సర్గ.

రావణుడు మరుత్తును జయించిన తరువాత ఇతర రాజుల మీదికి యుద్ధానికి వెళ్లాడు. ఒక్కొక్క రాజు దగ్గరకు వెళ్లి నాతో యుద్ధం చేయండి లేకపోతే నాకు లొంగి పొండి అని అందరినీ యుద్ధానికి ఆహ్వానిస్తున్నాడు. రావణుని ఈ జైత్రయాత్ర గురించి తెలిసిన వారు, బుద్ధిమంతులు, సాత్వికులు, ఈ దుర్మార్గుడితో మనకు ఎందుకు, వీడు బలవంతుడు, క్రూరుడు వీడితో యుద్ధం చేసి సైనికుల, ప్రజల ధన,మాన,ప్రాణములను  బలి పెట్టడం ఎందుకని, రావణునికి లొంగి పోయారు. మేము ఓడిపోయాము అని ఒప్పుకున్నారు. దుష్యంతుడు, సురథుడు, గాధి, గయుడు, పురూరవుడు, మొదలగు చక్రవర్తులు కూడా రావణునికి లొంగిపోయామని ప్రకటించారు.

ఆ కాలంలో అయోధ్యను అనరణ్యుడు అనే రాజు పరిపాలిస్తున్నాడు. రావణుడు అనరణ్యుని దగ్గరకు వెళ్లాడు. "నేను రావణుడిని విశ్వవిజేతను. నాతో యుద్ధం చేస్తావా. లేక నాకు లొంగిపోతావా" అని అడిగాడు. అనరణ్యుడికి కోపం వచ్చింది. "నీవు ఎవరు? నేను నీకు ఎందుకు లొంగిపోవాలి. చేతనైతే యుద్ధం చెయ్యి. మన బలాబలాలు తేల్చుకుందాము."అని అన్నాడు. అనరణ్యుడు కూడా సామాన్యుడు కాదు. అతని వద్ద పదివేల ఏనుగులు, లక్షహయములు, వేలకొద్దీ రథములు, కాల్బలము ఉన్నాయి. వాటితో అనరణ్యుడు రావణునితో యుద్ధానికి దిగాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

రావణుడికి, అనరణ్యుడికి ఘోరయుద్ధం జరిగింది. రావణ సైన్యము అంతా రాక్షస సైన్యము. ఆ రాక్షస సైన్యముతో అనరణ్యుని మానవ సైన్యము సరితూగలేక పోయింది. రావణుని ఆధ్వర్యంలోని రాక్షస సైన్యము  అనరణ్యుని సైన్యాన్ని సమూలంగా నాశనం చేసింది. క్రమక్రమంగా తరిగిపోతున్న తన సైన్యాన్ని చూచాడు అనరణ్యుడు. ఇంక కోపం తట్టుకోలేక పోయాడు. తానే స్వయంగా రావణుని మీదికి యుద్ధానికి బయలుదేరాడు. అనరణ్యుని పరాక్రమానికి రావణుని సేనాధిపతులు అయిన ప్రహస్తుడు, మారీచుడు, శుకుడు,సారణుడు, తట్టుకోలేకపోయారు. వారందరూ యుద్ధభూమి విడిచిపెట్టి పారిపోయారు.

అది చూచిన అనరణ్యుడు అమితోత్సాహంతో 800 బాణములను రావణుని మీద వర్షం మాదిరి కురిపించాడు. అనరణ్యుడు ప్రయోగించిన బాణములు రావణుని ఏమాత్రమూ గాయపరచలేకపోయాయి. రావణుడు అనరణ్యుని దగ్గరగా పోయి అతని తల మీద తన అరిచేతితో బలంగా మోదాడు. ఆ దెబ్బకు అనరణ్యుడు కూలబడిపోయాడు. అప్పుడు రావణుడు విలాసంగా నిలబడి అనరణ్యునితో ఇలా అన్నాడు.

“నాతో యుద్ధం చేస్తానన్నావు. నన్ను ఎదిరించావు. ఏమి సాధించావు. అనవసరంగా అపారమైన సేనలను పోగొట్టుకున్నావు. ఓడి పోయాను అని ఒక్కమాట చెబితే సరిపోయేది కదా! నేను రావణుడను. నన్ను జయించేవాడు ఈ భూలోకంలో లేడు. నిరంతరము కామ భోగములలో మునిగి తేలుతున్న నువ్వు నా గురించి నా పరాక్రమము గురించి విని ఉండవు. అందుకే

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అనవసరంగా నాతో యుద్ధానికి దిగావు. సర్వనాశనం అయ్యావు. ఇప్పటికైనా తెలుసుకో! నేను  లంకాధి పతి రావణుడను. బ్రహ్మ వరప్రసాదిని. చావు లేకుండా వరం పొందిన వాడిని. అజేయుడను.” అని పలికాడు రావణుడు.

అనరణ్యుడు తలవంచుకొని “ఏమి చేస్తాను. కాలం కలిసిరానపుడు ఇటువంటివి తప్పవుకదా. కాలమును అతిక్రమించడం ఎవరి తరమూ కాదు. కానీ నన్ను జయించానని సంతోషపడకు. నీవు కేవలం నిమిత్తమాత్రుడవు. కాలం కలిసిరాక ఈనాడు నేను ప్రాణాపాయ స్థితిలో ఉన్నాను. అంతే కానీ, నీకు ఓడిపోయి కాదు. నేను యుద్ధభూమి నుండి పారిపోలేదు. నీకు ఓడిపోయాను అని నేను ప్రకటించలేదు. కేవటం గాయపడ్డాను అంతే.  నీవు నన్ను కాదు నా ఇక్ష్వాకు వంశమునే అవమానించావు. దానికి తగిన ప్రతిఫలము అనుభవిస్తావు. నేనే కనక యజ్ఞయాగములు, దాన ధర్మములు చేసినవాడినయితే, నా ప్రజలను కన్నబిడ్డల మాదిరి రక్షించిన వాడిని అయితే, ఈ ఇక్ష్వాకు వంశములో పుట్టిన వాడు నీ మరణ కారకుడు అవుతాడు. ఇక్ష్వాకు వంశరాకుమారుని చేతిలో నీ మరణం తప్పదు. ఇదే నా శాపము.” అని అన్నాడు అనరణ్యుడు. ఈ మాటలు అనరణ్యుడు పలకుతున్నప్పుడు దేవదుందుభులు మోగాయి. ఆ మాటలు అన్న తరువాత అనరణ్యుడు యుద్ధభూమిలో పడి మరణించాడు. అనరణ్యుని ఓడించాను అన్న గర్వంతో రావణుడు అక్కడి నుండి వెడలిపోయాడు.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము పంతొమ్మిదవ సర్గ సంపూర్ణము

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తర కాండము

## ఇరువదవ సర్గ.

ఆ ప్రకారంగా రావణుడు భూలోకంలో ఉన్న క్షత్రియులను అందరినీ భయభ్రాంతులను చేస్తూ ఓడిస్తూ, చంపుతూ తిరుగు తున్నప్పుడు రావణుని వద్దకు నారదుడు వచ్చాడు. రావణుని పుష్పక విమానంలో కలుసుకున్నాడు. రావణుడు నారదునికి నమస్కరించి. క్షేమములు అడిగి, అర్ఘ్య పాద్యములు అర్పించాడు. నారదుని రాకకు కారణం అడిగాడు.

“లంకేశ్వరా! నీ జైత్రయాత్ర గురించి విన్నాను. నువ్వు ఎందరో రాజులను జయించావు. దైత్యులను సంహరించావు.గంధర్వులను, నాగులను ఓడించావు. నీ పరాక్రమానికి వీరత్వానికి సంతోషించాను. ఈ సందర్భంలో నీకు ఒక మాట చెబుతాను సావధానంగా విను. తరువాత నీ ఇష్టం వచ్చినట్టు చెయ్యి. నీవు భూలోకంలో ఉన్న రాజుల మీద, సైనికుల మీద దాడి చేసి వారిని చంపుతున్నావు. దీని వలన ఏమి ప్రయోజనము. మానవులు పుట్టగానే వారికి మృత్యువు నిర్ణయం అయి ఉంటుంది. వారు మృత్యువు చేతిలో ఎప్పుడో చంపబడ్డారు. నీవు వారిని చంపి ప్రయోజనం ఏముంది. మానవ లోకము అంతా మృత్యువుకు వశం అయి ఉంది కదా! నీకు బ్రహ్మ ఇచ్చినవరం ప్రకారము నిన్ను దేవతలు, గంధర్వులు, యక్షులు, రాక్షసులు దైత్యులు చంపలేరు. మనుష్యులు అంటే నీకు లెక్క లేదు. అందుచేత నీవు మనుషులను చంపడం సరికాదు. అయినా భూలోకములో ఉన్న మానవులు అందరూ రోగాలతో ముసలి తనంతో చావుతో

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

బాధపడుతూ నిత్యమూ చస్తున్నారు. అటువంటి మానవులను చంపితే నీకు ఏం పేరు వస్తుంది. ప్రతిరోజూ సంసారంలో పడి బాధలు పడే మానవులు నీతో యుద్ధం చేయడానికి ఆసక్తి చూపిస్తారా! కాబట్టి ప్రతిరోజూ ఆకలితో, దప్పికతో, ముసలితనంతో చస్తున్న మానవులను, మానవలోకాన్ని దయచేసి నాశనం చేయవద్దు.

ఒక్కసారి ఆ మానవుల వంక చూడు. వాళ్లకు ఏమి చెయ్యాలో తెలియదు. ఏమి చెయ్యకూడదో తెలియదు. గమ్యంలేకుండా ప్రయాణం చేస్తుంటారు. తుదకు కష్టాలపాలవుతారు. ఇంకా చూడు. కొంతమంది అంతులేని సంపదలతో, సుఖసంతోషాలతో, నృత్యగానములతో వినోదిస్తూ హాయిగా కాలం గడుపుతున్నారు. మరి కొంతమంది తినడానికి తిండి లేక, కట్టుకోడానికి బట్ట లేక, దుర్భర దారిద్ర్యమును అనుభవిస్తున్నారు. ఉన్నదానితో తృప్తిచెందక మరి కొందరు నిత్యం ఏడుస్తూ ఉన్నారు. తిన్నది అరగక మరొకడు బాధపడుతున్నాడు. దీనికి తోడు తల్లి, తండ్రి, భార్య, పిల్లలు, బంధువులు, స్నేహితులు వీరి మీద ప్రేమతో వ్యామోహంతో అన్యాయాలు, అక్రమాలూ చేసి, వాటి వలన కలిగే పరిణామలను తట్టుకోలేక నానాబాధలు పడుతున్నారు.

ఇన్ని విధాలుగా బాధలు పడుతున్న ఈ మానవ లోకాన్ని ఇంకా ఎందుకు నీ యుద్ధములతో బాధపెడుతున్నావు. ఓ రావణా! నీవు మానవ లోకమును ప్రత్యేకంగా జయించనక్కరలేదు. నీవు జయించినట్టే అనుకో! ఎందుకంటే, ఈ మానవులందరూ మృత్యువు అధీనంలో అంటే యముని అధీనంలో ఉన్నారు. నీవు ఆ యముడిని జయిస్తే మానవులను జయించినట్టే కదా! కాబట్టి నీ వీరత్వము,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

పరాక్రమము అంతా యముని మీద చూపించి యముడిని జయించు. మృత్యువుకు ప్రతిరూపమైన యముడిని జయిస్తే అందరినీ జయించినట్టే. ఆలోచించు.” అని నారదుడు రావణుని యముని మీదికి యుద్ధానికి పురికొల్పాడు.

నారదుని మాటలు రావణునికి బాగా నచ్చాయి. నారదునితో ఇలా అన్నాడు. “ఓ మహర్షీ! నీకూ యుద్ధం అంటే ఇష్టంలా ఉంది. నాకు మంచి ఆలోచన చెప్పావు. నిజమే. ఈ తుచ్ఛమానవులను జయిస్తే ఏం కీర్తి వస్తుంది. యముడిని జయిస్తేనే నాకీర్తి ఇనుమడిస్తుంది. ఇప్పుడే నేను రసాతలమునకు వెళతాను. మూడులోకాలను జయిస్తాను. అమృతం కొరకు సముద్రాన్ని మథిస్తాను.” అని అన్నాడు.

నారదుడు కంగారుగా “అదేమిటి రావణా! యముడి సంగతి మరిచి రసాతలమునకు వెళతాను, సముద్రమధనం చేస్తాను అంటున్నావు. ముందు ఆ యముడి సంగతి చూడు.” అని యముడితో యుద్ధాన్ని గుర్తుచేసాడు. నారదుడు. ఆ మాటలకు రావణుడు పెద్దగా వికటాట్టహాసము చేసాడు. “నారదా! యముడి పని పూర్తి అయినట్టే. అంతకుడికి అంత్యకాలము సమీపించింది. అందుకే దక్షిణదిక్కుగా ప్రయాణం చేస్తున్నాను. నారదా! నేను నలుగురు లోక పాలకులను జయిస్తాను అని ప్రతిజ్ఞచేసాను. ఆ ప్రతిజ్ఞలో భాగం గానే ఇప్పుడు నేను యమలోకమునకు పోయి యముడిని చంపుతాను.”అని పలికిన రావణుడు నారదునికి నమస్కరించి తన సేనలతో సహా దక్షిణదిక్కుగా ప్రయాణం అయ్యాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

రావణుడు అటు పోగానే నారదుడు ధ్యానంలో కూర్చున్నాడు. నారదునికి ఒక ఆలోచన వచ్చింది. మూడులోకములను మరణము లతో శాసించే యముడిని ఈ రావణుడు ఎలా జయించగలడు. పైగా యముడు లోక సాక్షి. మానవులు చేసే పాపపుణ్యములను లెక్కకడుతూ వారికి ఫలములను ఇస్తూ ఉంటాడు. ఆ యముని అనుగ్రహంతోనే మానవులు తమ తమ పుణ్య, పాప కార్యములను చేసుకుంటూ ఉంటారు. యముడు అంటేనే మూడు లోకములు భయంతో వణికి పోతాయి. అటువంటి యముడిని ఈ రావణుడు ఎలా జయిస్తాడు? లోకంలో ఉన్న ప్రాణులు చేసిన కర్మలను అనుసరించి పుణ్య పాపములను సమంగా పంచిపెట్టేవాడు యముడు. మూడులోకములు యముని అధీనంలో ఉన్నాయి. అటువంటి యముడిని ఈ రావణుడు ఏ ఉపాయంతో జయిస్తాడు. ఇదేదో విచిత్రంగా నే ఉంది. అందుకని నేను యమలోకమునకు పోయి యమ రావణుల యుద్ధరీతులనుస్వయంగా చూస్తాను." అని అనుకున్నాడు. వెంటనే నారదుడు యమలోకం వైపుకు వెళ్లాడు.

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము ఇరవయ్యవసర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తరకాండము

## ఇరవై ఒకటవ సర్గ.

నారదుడు యమలోకము చేరు సమయానికి యముడు ప్రాణుల యొక్క పాపపుణ్యములను విచారించి వారికి తగిన

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఫలములను ప్రసాదిస్తున్నాడు. ప్రాణులుచేసిన పాపపుణ్యములకు సాక్షిగా అగ్నిదేవుడు సాక్షిగా సాక్ష్యము ఇస్తున్నాడు. ఆసమయంలో నారదుడు అక్కడకు వచ్చాడు. యముడు తన ఆసనము నుండి పైకి లేచి నారదుని సాదరంగా ఆహ్వానించాడు. అర్ఘ్యము పాద్యము సమర్పించాడు. ఉచితమైన ఆసనమును ఇచ్చాడు.

అప్పుడు యముడు నారదుని ఇలా అడిగాడు. "ఓ దేవర్షీ! అన్నిలోకములు క్షేమమే కదా! ధర్మము సక్రమంగా ఆచరింపబడుతూ ఉంది కదా! ఇంతకూ తమరు నా వద్దకు వచ్చినపని ఏమి?" అని అడిగాడు యముడు.

నారదుడు యమునికి ఈ విధంగా సమాధానం చెప్పాడు. "దశగ్రీవుడు అనే రాక్షసుడు లంకానగరాన్ని పరిపాలిస్తున్నాడు. అతడు భూలోకములో ఉన్న రాజులందరినీ ఓడించాడు. ఇప్పుడు నీ మీదికి యుద్ధానికి వస్తున్నాడు. అతడు నిన్ను ఎలా జయిస్తాడో చూడాలని వచ్చాను." అని నారదుడు అంటూ ఉండగానే దూరంగా పుష్పక విమానము యమపురికి వస్తూ కనిపించింది. విమానము వచ్చి యమపురిలో దిగింది.

రావణుడు యమలోకంలో పుణ్యఫలములు పాపఫలములు అనుభవించుచున్న ప్రాణులను చూచాడు. యముని సైన్యాన్ని చూచాడు. పాపఫలములను అనుభవిస్తున్న పాపులు వేసే కేకలు అరిచే అరుపులు వింటున్నాడు. పాప ఫలితములను అనుభవించే పాపులను ఆసక్తిగా చూస్తున్నాడు రావణుడు. కొంతమంది పాపులను క్రిములు

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

కొరుక్కుతింటున్నాయి. కొంతమందిని కుక్కలు పీక్కుతింటున్నాయి. కొందరు పాపులను యమభటులు  భయంకరమైన తిట్లు తిడుతూ క్షోభపెట్టడం చూచాడు రావణుడు. మరి కొంతమంది రక్తంప్రవహించే వైతరణీనదిని దాటుతున్నారు. మరి కొంతమందిని బాగా కణకణ కాలుతున్న ఇసుక మీద నడిపిస్తున్నారు. కొంతమంది పాపులను సూదుల మాదిరి కత్తుల మాదిరి కొనలు కలిగిన ముళ్లపొదల మధ్య నడిపిస్తున్నారు. మరి కొంతమందిని రౌరవ నరకంలో కత్తుల అంచుల మీద నడిపిస్తున్నారు. కొంతమంది ఆకలితో, దప్పికతో అరుస్తుంటే వారికి ఆహారము నీరు కూడా ఇవ్వడం లేదు. కొంతమంది ఆహారము, నీరు, నిద్రలేక కృంగి కృశించి అస్థిపంజరముల మాదిరి పడి ఉన్నారు. కొంత మంది మలమూత్రములలో పడి పొర్లాడు తున్నారు. కొంతమంది భయంతో అటు ఇటు పరుగెడు తున్నారు.  ఇటువంటి పాపులను చూచాడు రావణుడు.

పాపులసంగతి ఇలా ఉంటే పుణ్యము చేసిన వారు రమ్యమైన సౌధములలో నృత్యగానములతో వినోదిస్తున్నారు. అటువంటి వారిని కూడా చూచాడు రావణుడు. భూలోకములలో బతికి ఉండగా గోదానములు, భూదానములు చేసిన వారు వారి పుణ్యఫలములను అనుభవిస్తున్నారు. మరి కొంతమంది చక్కటి ఆభరణములను, దుస్తులను ధరించి,అందమైన స్త్రీలను పక్కన ఉంచుకొని  ఆనందంగా తిరుగుతున్నారు.

పాపాత్ముడైన రావణునికి కూడా కొంచెం ధర్మబుద్ధి కలిగినట్టు ఉంది. పాపఫలములను అనుభవించుచున్న పాపులను బలవంతంగా యమభటుల బారినుండి విడిపించాడు. ఆ పాపులు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కేరింతలు కొట్టుకుంటూ రావణుని పొగిడారు. ఇది చూచిన యమభటులు రావణుని మీదికి తిరగబడ్డారు. అతనిని వారించారు.

ఇంతలో యముని సేనలు రావణుని మీదికి దూకాయి. యమభటులు పుష్పక విమానమును చుట్టు ముట్టి దానిని ముసలములతోనూ, శక్తులు, శూలములు తోమరములతోనూ కొట్టారు. పుష్పక విమానము లోకి ఎక్కి దాని స్తంభములను, తోరణములను, ఆసనములను పాడుచేసారు. విరిచేసారు. యమభటులు ఆ పుష్పకమును ఎంత పాడు చేసినా అది చెక్కుచెదరలేదు. పూర్వము మాదిరి ప్రకాశిస్తూ ఉంది.

యముడి సేనలు అపారంగా ఉన్నాయి. గుంపులు గుంపులుగా రావణసేన మీద విరుచుకుపడుతున్నారు యమభటులు. రాక్షసులు యమభటుల మధ్య యుద్ధం తీవ్రంగా ఉంది. రావణుడు యమభటుల మీద బాణవర్షము కురిపిస్తున్నాడు. రావణుని సేనాధిపతులు వృక్షములతోనూ శూలములతోనూ యమభటులను ఎదుర్కొంటున్నారు. రావణుని మంత్రులు సేనాధి పతులుల తీవ్రంగా గాయపడ్డారు. అయినా ప్రాణాలకు తెగించి యుద్ధం చేస్తున్నారు. పోరు ఘోరంగా సాగుతూ ఉంది.

వీరితో ఎందుకని యమభటులు అందరూ రావణుని మీద ఒక్కుమ్మడిగా దాడి చేసారు. తమ చేతిలోని ఆయుధములతో రావణుని శరీరం అంతా తూట్లు కింద కొట్టారు. రావణుని శరీరం నుండి రక్తం వరదలా ప్రవహిస్తూ ఉంది. ఆ పరిస్థితిలో కూడా

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

రావణుడు ఏ మాత్రం జంకకుండా యమభటుల మీద అస్త్రములను శస్త్రములను, శూలములను, గదలను, ప్రాసలను, శక్తి ఆయుధము లను, తోమరములను ధారాపాతంగా ప్రయోగిస్తున్నాడు. యమభటులు రావణుడు ప్రయోగించిన ఆయుధములను, బాణములను విరిచి, రావణుని విల్లు విరిచి, రావణుని తుక్కు కింద కొట్టారు. మేఘాలు ఆకాశంలో కమ్ముకున్నట్టు యమభటులు రావణుని చుట్టు చేరి రావణుని ఊపిరి సలపకుండా కొట్టారు. రావణుని కవచము బద్దలయింది. రక్తంతో శరీరం అంతా తడిసిపోయింది.

రావణుడు పుష్పకం దిగి నేలమీద ధనుర్బాణములు, గద ధరించి రెండవ యమధర్మరాజు మాదిరి నిలబడ్డాడు. పాశు పతాస్త్రమును తీసుకున్నాడు. తన విల్లు మీద అస్త్రమును సంధించాడు. అభిమంత్రించాడు. యమభటుల మీద పాశుపతాస్త్రమును ప్రయోగించాడు. ఆ పాశుపతాస్త్రము యమలోకమును సాంతం భస్మీపటలం చేస్తూ ఉంది. యమభటులు ఆ అస్త్రముధాటికి మలమలా మాడిపోతున్నారు. అది చూచిన రావణుడు దిక్కులు పిక్కటిల్లేటట్లు సింహనాదం చేసాడు.

(బ్రహ్మాస్త్రము, పాశుపతాస్త్రము అంటే ఈ నాటి అణుబాంబులు, అణ్వస్త్రాలు అని  అనుకోవచ్చు అనుకుంటాను.)

శ్రీమద్రామాయణము

ఉత్తర కాండము ఇరవై ఒకటవ సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

# ఉత్తరకాండము

## ఇరవై రెండవ సర్గ.

రావణుడుచేసిన వికటాట్టహాసమును విన్నాడు యముడు. రావణుడు జయించాడు తన సైన్యాలు ఓడిపోతున్నాయి అని తెలుసుకున్నాడు. తానే స్వయంగా రావణునితో యుద్ధానికి సన్నద్ధం అయ్యాడు. వెంటనే తన రథమును తీసుకొని రమ్మని సారథిని ఆదేశించాడు. సారథి తెచ్చిన రథాన్ని ఎక్కాడు యముడు. వెంటనే మృత్యుదేవత వచ్చి యముని ముందర నిలిచింది. యముని ఆయుధము అయిన కాలదండము సాకారంగా యముని పక్కన నిలబడింది. కాలపాశములు యమునికి అటు ఇటు నిలబడ్డాయి. ఇటువంటి యముడిని చూచి మూడులోకాలు వణికిపోయాయి. లోకభయంకరుడైన యముడు తన రథము మీద మృత్యువు వెంటరాగా రావణుని మీదికి యుద్ధానికి వెళ్లాడు.

యముడు ఎక్కిన రథమునకు కట్టిన అశ్వములు వాయువేగమనోవేగాలతో పరుగెడుతున్నాయి. భయంకరుడైన మృత్యుదేవతను, కాలయముడిని చూచి రావణుని మంత్రులు సేనాపతులు భయంతో పారిపోయారు.

“లంకేశ్వరా! మేమేదో అందరినీ భయపెట్టి యుద్ధంచేస్తాము కానీ ఇలా యముడిని మృత్యువును చూచి భయంతో వణుకుతూ యుద్ధం చేయడం మా వల్ల కాదు.” అంటూ తలోకదిక్కు పట్టిపోయారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

కాని రావణుడు  ఏ మాత్రం కంగారుపడలేదు.యముడు తోమరములతో రావణుని మర్మస్థానములలో కొట్టాడు. రావణుడు యముని మీద శరవర్షము కురిపించాడు. యముడు వందలకొద్ది శక్తులను రావణుని వక్షస్థలమునకు తగిలేట్టు ప్రయోగించాడు. ఆ ప్రకారంగా యముడు రావణుని ఏడు రోజులపాటు స్పృహ పోయేట్టు కొట్టాడు. యుద్ధభూమిని వదిలిపోయేటట్టు చేసాడు. రావణుడు కూడా తెలివితెచ్చుకొని యమునితో యుద్ధం చేస్తున్నాడు.

రావణ యముల యుద్ధము ముల్లోకములలో ప్రళయాన్ని సృష్టించింది. రావణుడు తన ధనుస్సు నుండి ఎడతెరపి లేకుండా బాణములను యముని మీదికి వదులుతున్నాడు. నాలుగు బాణాలతో మృత్యువును కొట్టాడు. ఏడు బాణాలతో యముని సారథిని కొట్టాడు. లక్షబాణములతో యముని మర్మస్థానములలో కొట్టాడు. అది చూచిన యముడి ముఖంలో నుండి కోపముతో కూడిన అగ్నిజ్వాలలు వెలువడ్డాయి.

అప్పుడుమృత్యువు యముడిని చూచి ఇలా అన్నాడు. “నన్ను ఆ రాక్షసుని మీదికి ప్రయోగించు. వెంటనే ఆ రాక్షసుని చంపుతాను. ఎందుకంటే వీడు ఈ లోకములో ఉండటానికి అర్హతలేని వాడు. జీవించడానికి అర్హత లేని వాళ్లను  నేను ఎంత మందిని చంపానో నీకు తెలియదా! హిరణ్యకశిపుడు, నముచి,శంబరుడు, విసంధి, ధూమకేతువు, బలిచక్రవర్తి, దంభుడు, వృత్రుడు, బాణుడు, వీరుగాక రాజర్షులు, గంధర్వులు, పన్నగులు, దైత్యులు, యక్షులు, అప్సరసలు, నరులు ఇలా ఎంతోమందిని చంపాను. ఈ రాక్షసుడు ఒక లెక్కా! నన్ను చూడగాన యక్ష,రాక్షస,దైత్య,మానవులు ప్రాణాలు వదులుతారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఈ రాక్షసుడు ఏ పాటి! యమధర్మరాజా! ఆలస్యం చేయకుండా నన్ను ప్రయోగించు. వీడిని వెంటనే సంహరిస్తాను. నేను నా గురించి గొప్పలు చెప్పుకోడం కాదు. నన్ను చూడగానే ఎవడైనా చావాలి అది ప్రకృతిసిద్ధమైన ఏర్పాటు. నా కంటబడ్డవాడు బతకడం కల్ల." అని అన్నాడు.

అప్పుడు యముడు మృత్యువుతో ఇలా అన్నాడు. "నీ సంగతి నాకు తెలియదా! కాని కాస్త ఆగు. నా వల్ల కాకపోతే నీసాయం తప్పకుండా తీసుకుంటాను." అని అన్నాడు.

వెంటనేయముడు కాలదండమును చేతిలోకి తీసుకున్నాడు. ఆ యమదండానికి రెండు పక్కలా కాలపాశములు కట్టబడి ఉన్నాయి. ఆ యమదండమును చూడగానే ప్రాణుల ప్రాణములు వారి శరీరముల నుండి బయటకు వస్తాయి. ఇంక దానిని ప్రయోగిస్తే చెప్పేదేముంది. ముల్లోకములను భస్మీపటలం చేస్తుంది. యముడు కాలపాశములతో కూడిన యమదండమును చేత ధరించగానే యుద్ధభూమిలో ఉన్న వారు భయంతో కంపించి పారిపోయారు.

రావణుని మీద ప్రయోగించడానికి యముడు తన యమదండమును పైకి ఎత్తాడు.  అందరూ రావణుడి చరిత్ర పరిసమాప్తము అని అనుకున్నారు. యమదండము అగ్నిజ్వాలలు విరజిమ్ముతూ రావణుని మీదికి దూకడానికిసిద్ధంగా ఉంది.

ఆ సమయంలో బ్రహ్మదేవుడు ప్రత్యక్షం అయ్యాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

"యమధర్మరాజా! ఆగు. ఆగు. వీడిని చంపకు. నా వరము నిర్వీర్యము

చెయ్యకు. నా మాటను అబద్ధం చేయకు. వాడు మానవుడైనా దేవగణములకు చెందిన వాడైనా నా మాటను ధిక్కరిస్తే అతడు మూడులోకములను అసత్యము పాలు చేసినట్టే. నీవు ఈ యమదండమును వదిలితే ఇది రావణునే కాదు, ముల్లోకములను భస్మం చేస్తుంది. అయిన వారినీ కాని వారినీ అందరినీ చంపుతుంది. నేను నీకు ఈ యమదండాన్ని సృష్టించి ఇచ్చాను. ఈ లోకాలను సృష్టించాను. ఈ యమదండము ఇప్పుడు ముల్లోకములను నాశనం చేస్తే, నేను మరలా సృష్టి మొదలుపెట్టాలి. కాబట్టి దీనిని రావణుని మీద ప్రయోగించవద్దు.

ఇందులో ఇంకొక రహస్యం కూడా ఉంది. ఈ యమదండము ఎవడి మీద ప్రయోగిస్తే వాడు తప్పకచావాలి. ఇప్పుడు నీవు ఈ యమదండమును రావణుని మీద ప్రయోగిస్తే రావణుడు చస్తాడు. అప్పుడు నేను ఇచ్చినవరం అబద్ధం అవుతుంది. నా వర ప్రభావం చేత ఈ యమదండంతో రావణుడు చావలేదనుకో, నేను యమదండమునకు ఇచ్చిన శక్తి అబద్ధం అవుతుంది. రావణుడు చచ్చినా చావకపోయినా నా మాట అబద్ధం అవుతుంది. కాబట్టి నామాట నిజం కావాలంటే, నీవు ఇప్పుడు యమదండమును ప్రయోగించకపోవడమే మంచిది.” అని అన్నాడు బ్రహ్మ.

బ్రహ్మదేవుని సంకట స్థితిని అర్థం చేసుకున్న యముడు యమదండప్రయోగమును ఉపసంహరించాడు. “బ్రహ్మదేవా! నీవు ముల్లోకములకు పూజ్యుడవు. నాకూ ఆరాధ్యుడవు. నీ కోరిక మేరకు యమదండమును ఉపసంహరించాను. నీ వరప్రభావంతో వీడు ఎవరి చేతిలోనైనా చావడు. మరి ఇప్పుడు నేనేం చేయాలి. వీడికి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఓడిపోయానని ప్రకటించాలా! లేక వీడిని చంపి నీ మాటను అబద్ధం చేయాలా! ఏం చెయ్యమంటారు?" అని అడిగాడు యముడు.

అప్పుడు బ్రహ్మ "ఏముంది. మనకు చేతిలో ఒక విద్య ఉంది కదా! హటాత్తుగా అంతర్ధానం కావడం. అలా ఆ రాక్షసునికి కనపడకుండా అంతర్ధానం అయిపో. వాడు నీ కోసం వెతికి కనపడక పోతే అరుచుకుంటూ వెళ్లిపోతాడు. దానితో సమస్యపరిష్కారం అవుతుంది. వాడి చావుకు నేను తగిన ఏర్పాట్లు చేస్తాను." అని అన్నాడు బ్రహ్మదేవుడు.

బ్రహ్మదేవుని ఆదేశము ప్రకారము యముడు అంతర్ధానం అయ్యాడు. యముడి వద్దకు బ్రహ్మ రావడం, వారు ఏదేదో మాట్లాడు కోవడం తరువాత ఇద్దరూ అంతర్హితులు కావడం గమనించాడు రావణుడు. విజయోత్సాహంతో అరిచాడు. యముడిని జయించాను అని చాటి చెప్పాడు. విజయ గర్వంతో యమలోకాన్ని విడిచి పెట్టి వెళ్లిపోయాడు. ఇదంతా కళ్లారా చూచిన నారదుడు హమ్మయ్య అనుకుంటూ తన దారిన తాను హరినామస్మరణ చేసుకుంటూ వెళ్లిపోయాడు.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము ఇరువది రెండవ సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

# ఉత్తరకాండము

## ఇరువది మూడవ సర్గ.

యముడిని జయించిన ఉత్సాహంతో ఉన్న రావణుడు తన మంత్రులు సేనాపతులు, సైన్యముతో పాటు పుష్పకమును ఎక్కాడు. ఆ పుష్పకము మీద రసాతలమునకు ప్రయాణము అయ్యాడు. ముందు నాగులకు ఆవాసము అయిన భోగవతీ పురమునకు వెళ్లాడు. భోగవతిని వాసుకి అనే నాగుడు పరిపాలిస్తున్నాడు. రావణుడు వాసుకిని ఓడించాడు.

తరువాత అక్కడి నుండి బయలుదే నివాత కవచుల వద్దకు వెళ్లాడు. వాళ్లను కూడా యుద్ధము చెయ్యమని ఆహ్వానించాడు. నివాత కవచులు దైత్యులు. మంచి పరాక్రమ వంతులు. వారు రావణుని ఎదిరించారు. రాక్షసులకు దైత్యులకు ఘోరమైనయుద్ధము జరిగింది. ఒకరిని ఒకరు శూలములతోనూ, పట్టిసములతోనూ, కత్తులతోనూ, గొడ్డళ్లతోనూ కొట్టుకున్నారు. ఆ మాదిరి సంవత్సరము పాటు యుద్ధముచేసినా ఎవరికీ జయము కలగలేదు.

పాతాళములో జరుగుతున్న వీరి యుద్ధము చూచిన బ్రహ్మ వారి వద్దకు వచ్చాడు. రావణుడు, నివాత కవచులు మధ్య నిలిచి వారితో ఇలా అన్నాడు. "ఓ దైత్యులారా! ఈ రావణునికి ఎవరిచేతిలో చావులేని వరం ఉంది. అందుకని ఇతనిని ఎవరూ జయించలేరు. కాబట్టి మీరు ఈ రావణునితో స్నేహం చేసుకోండి. ఇలా ఎన్ని సంవత్సరాలు యుద్ధం చేసినా, మీ మీ సేనలు నశించి పోవలసిందేకాని, రావణుడు చావడు. మీకు విజయం సిద్ధించదు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కాబట్టి సంధియే తరుణోపాయము." అని అన్నాడు బ్రహ్మ.

బ్రహ్మదేవుని ఆదేశము ప్రకారము నివాత కవచులు రావణునితో మైత్రి చేసుకున్నారు. వెంటనే అగ్నిని వ్రేల్చి అగ్నిసాక్షిగా నివాత కవచులు రావణుడు మిత్రులు అయ్యారు. రావణుని తమ అతిథిగా ఆహ్వానించారు నివాత కవచులు. రావణుడు ఒక సంవత్సరం పాటు నివాత కవచులకు అతిథిగా ఉండి సకలభోగాలు అనుభవించాడు. నివాత కవచుల వద్ద మంత్ర తంత్రములు, మాయలు, నేర్చుకున్నాడు రావణుడు. మాయాయుద్ధంలో ప్రవీణుడు అయ్యాడు.

తరువాత మరొక లోకపాలకుడైన వరుణుని కొరకు రసాతలము అంతా వెతకడం మొదలెట్టాడు రావణుడు. కాలకేయులు అనే రాక్షసులు అశ్మనగరాన్ని పాలిస్తున్నారు. రావణుడు అశ్మనగరానికి వెళ్లాడు. కాలకేయులను చంపాడు. ఆ సమయంలో తన బావ, శూర్పణఖ భర్తఅయిన విద్యుజ్జిహ్వుడు అక్కడే ఉన్నాడు. జరుగుతున్న అన్యాయాన్ని చూచి సహించలేక విద్యుజ్జిహ్వుడు రావణుని ఎదిరించాడు. రావణుడు నిర్దాక్షిణ్యంగా తన బావ విద్యుజ్జిహ్వుని కత్తితో నరికాడు. అతనితో పాటు నాలుగు వందలమంది దైత్యులను కూడా చంపాడు.

రావణుడు అక్కడి నుండి బయలుదేరి వరుణుని నివాసమునకు వెళ్లాడు. వరుణుని దగ్గర ఉన్న కామధేనువును చూచాడు. ఆ కామధేనువు పొదుగునుండి నిరంతరమూ ఆగకుండా కారుతున్న పాల వలననే క్షీరసాగరము పుట్టింది. ఆ కామధేనువు రుద్రుని వాహనమైన నందికి తల్లి. క్షీరసాగరము నుండి దేవతలు,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఋషులు ఆరగించే సుధ, పితృదేవతలు భుజించే స్వధ పుట్టాయి. రావణుడు సురభి అనే పేరుగల ఆ కామధేనువుకు నమస్కరించాడు. తరువాత వరుణుని మందిరంలోకి ప్రవేశించాడు.

రావణుని వరుణుని సైనికులు, సేనాధ్యక్షులు అడ్డగించారు. రావణుడు వారితో యుద్ధము చేసి చంపాడు. చావగా మిగిలిన వవారిని చూచి “మీరు పోయి రావణుడు వచ్చాడని నా మాటలుగా మీ వరుణునికి చెప్పండి. ‘రావణుడు యుద్ధానికి వచ్చాడు. రావణునితో యుద్ధం చేస్తావా లేక లొంగిపోయి శరణు వేడుతావా. చేతులు జోడించి ఓడిపోయాను అని ఒప్పుకుంటావా తేల్చుకో’ అని చెప్పండి.” అని ఆజ్ఞాపించాడు రావణుడు.

ఈ విషయం తెలిసిన వరుణుని కుమారులు, పౌత్రులు, వారి వారి సేనలతో రావణుని మీదికి యుద్ధానికి వచ్చారు.అందరూ రథాల మీద బయలుదేరారు. కాని రావణుని ముందర రావణుని సేనానాయకుల ముందు నిలువలేక పోయారు. రావణుడు అతని సైన్యము పుష్పక విమానమునుండి యుద్ధ చేస్తున్నారు. వరుణుని కుమారులు భూమి మీద నిలబడి యుద్ధం చేస్తున్నారు. ఇలా కాదని వరుణ కుమారులు, తాము కూడా తమ రథములను ఆకాశము లోకి లేపారు. పుష్పక విమానములో ఉన్నరావణుని తో సమానంగా నిలబడి యుద్ధం చేస్తున్నారు.  వరుణ కుమారులు తమ తమ అస్త్ర శస్త్రములతో రావణుని దారుణంగా కొట్టారు.  విజయోత్సాహంతో అరుస్తున్నారు.

రావణుడు ఓడిపోయే పరిస్థితి వచ్చింది. రావణుని సేనాధి పతి అయిన మహోదరుడు ఇది చూచాడు. తమ రాజు

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఓడిపోతున్నాడు అనితెలుసుకున్నాడు. తన గద తీసుకున్నాడు. వరుణ కుమారులను మనుమలను తన గదతో వరసగా బాదుతున్నాడు. ఆ దెబ్బకు తట్టుకోలేక వరుణకుమారులు నేలమీదికి దూకారు. మహోదరుడు వరుణ పుత్రుల రథములను విరగ్గొట్టాడు, రథములకు కట్టిన గుర్రములను చంపాడు. వారిని నిరాయుధులను చేసాడు.

కాని సహజ పరాక్రమ వంతులైన వరుణ పుత్రులు ఏమీ వ్యథ చెందలేదు. తమ తమ ధనుస్సులు తీసుకొని మహోదరుని ఒక్కుమ్మడి చుట్టుముట్టారు. మరి కొంతమంది రావణుని చుట్టు ముట్టారు. వరుణ కుమారులు తమ వాడి అయిన బాణములతో మహోదరుని శరీరాన్ని చీల్చిచెండాడారు. అది చూచిన రావణునికి కోపం మిన్నుముట్టింది. తన వాడి అయిన బాణములతో వరుణ కుమారుల మర్మస్థానములలో కొట్టాడు. రావణుడు వరుణ కుమారుల మీద ముసలములను, భల్లబాణములను, పట్టిశములను, శక్తిబాణములను, శతఘ్నులను ప్రయోగించాడు. (శతఘ్నులు అంటే నేటి ఫిరంగులు).

రావణుని ధాటికి వరుణకుమారులు వారి సేనలు నిలువలేకపోయాయి. అది చూచి రావణుడు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేసాడు. రెట్టించిన ఉత్సాహంతో రావణుడు వరుణ కుమారులను, మనుమలను చేతికి ఏది అందితే ఆ ఆయుధంతో చావ గొట్టాడు. రావణుని దెబ్బకు వారుతట్టుకోలేక కిందపడిపోయారు. వారిని సైనికులు వరుణుని మందిరమునకు మోసుకొని పోయారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

రావణుడు ప్రహాసుడు అనే వరుణుని మంత్రిని చూచి "నీవు వెళ్లి రావణుడు జయించాడు అని వరుణుడికి చెప్పు" అని అన్నాడు. అప్పుడు ప్రహాసుడు ఇలా అన్నాడు. "లంకేశ్వరా! వరుణుడు ప్రస్తుతము బ్రహ్మలోకమునకు వెళ్లాడు. ఇక్కడ లేడు. రాజు లేనపుడు నీవు ఎవరిని యుద్ధమునకు పిలుస్తావు. నీ చేతిలో వరుణుని పుత్రులు, పౌత్రులు ఓడిపోయారు కదా. ఇక్కడ నీతో యుద్ధం చేయగలవారు ఎవరూ లేరు. ఇంక నీవు వెళ్లవచ్చు." అని అన్నాడు. వరుణుని జయించాను అన్న గర్వంతో నేను వరుణుని జయించాను అని ప్రగల్భాలు పలుకుతూ రావణుడు అక్కడి నుండి పుష్పకము ఎక్కి వెళ్లిపోయాడు.

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము ఇరువది మూడవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

(ఈ సర్గ నుండి ఐదు సర్గలు  తరువాత చేర్చబడినవి, మూల రామాయణలో లేవనీ, వీటికి ఎటువంటి వ్యాఖ్యలు రాయబడలేదనీ బ్రహ్మశ్రీ ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు గారు తమ రామాయణము బాలానందినీ వ్యాఖ్యలో రాసారు. అయినా విషయ పరిజ్ఞానము కొరకు మనము ఈ ఐదు సర్గలుకూడా చదువుకుందాము. వీటికి సంఖ్యలు లేవు కాబట్టి అన్నీ కలిపి రాస్తున్నాను.)

ఆ సమయంలో బలి చక్రవర్తి పాతాళంలో అశ్మనగరంలో ఉండేవాడు. రావణుడు పాతాళ లోకంలో సంచరిస్తూ అశ్మనగరానికి వచ్చాడు. అశ్మనగరంలో రావణుడు ఒక సుందరమైన భవనమును

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

చూచాడు. వెంటనే ప్రహస్తుని పిలిచి “ఈ భవనము ఎవరిదో తెలుసుకొనిరా!” అని ఆజ్ఞాపించాడు. రావణుని ఆజ్ఞ ప్రకారము ప్రహస్తుడు ఆ గృహములోకి వెళ్లాడు. ఆ ఇంట్లో ఎవరూ కనపడలేదు. ఒక్కొక్క ద్వారము దాటుకుంటూ వెళ్లాడు ఏడు ద్వారములు దాటగానే అతనికి ఒక వెలుగు కనిపించింది. ఆ వెలుగులో ఒక వ్యక్తిని చూచాడు ప్రహస్తుడు. ఆ వ్యక్తి సాక్షాత్తు యమధర్మరాజు మాదిరి ఉన్నాడు. ప్రహస్తుడు వెంటనే బయటకు వచ్చి ఈ విషయాన్ని రావణునికి తెలిపాడు.

రావణుడు ఆ ఇంట్లోకి వెళ్లడానికి ప్రయత్నించాడు. ఇంతలో ఒక పెద్దశరీరము కలవాడు వచ్చి రావణునికి అడ్డంగా నిలబడ్డాడు. అతడు పెద్ద కోరలతో చూడ్డానికి మహాభయంకరంగా ఉన్నాడు. అతడి చేతిలో ఒక పెద్ద రోకలి ఉంది. అంతటి లోకభయంకరుడైన రావణునికి కూడా ఆ ఆకారాన్ని చూచి భయం పుట్టింది. రావణుని చూచి ఆ భయంకారాకారుడు ఇలా అన్నాడు. “ఓ రాక్షసుడా! ఏమి ఆలోచిస్తున్నావు. నీవు యుద్ధం యుద్ధం అంటూ అరుస్తూ తిరుగుతున్నావు కదా. నేను నీకు యుద్ధం రూపంలో మంచి ఆతిథ్యం ఇస్తాను. స్వీకరించు.” అని అన్నాడు.

రావణుడు మాట్లాడలేదు. “యుద్ధం చేస్తావా లేక ఓడిపోయానని ఒప్పుకుంటావా!” అని గద్దించాడు ఆ మహాకాయుడు. ధైర్యం కూడగట్టుకున్న రావణుడు ఆ మహాకాయునితో ఇలా అన్నాడు. “నేను యుద్ధం చేస్తాను. కానీ నీతో కాదు. ఈ భవనంలో ఎవరున్నారో చెప్పు. వారితో యుద్ధం చేస్తాను.” అని అన్నాడు రావణుడు. అప్పుడు ఆ మహాకాయుడు ఇలా అన్నాడు. “ఈ భవనంలో దానవేంద్రుడు అయిన

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

బలి చక్రవర్తి నివసిస్తున్నాడు. అతడు ధర్మాత్ముడు. వీరుడు, శూరుడు. పరాక్రమవంతుడు. అతడు యమునితో సమానమైన శక్తి కలవాడు. యుద్ధములో పరాజయము ఎరుగని వాడు. అతని పట్టుదల అనితర సాధ్యము. మంచి బలవంతుడు. కాని క్రూరుడు కాడు. ధర్మపరుడు. ఉదారబుద్ధికలవాడు. ఎప్పుడూ సత్యమునే పలుకుతాడు. అన్నమాట నిలబెట్టుకుంటాడు. గురువులను, బ్రాహ్మణులను పూజిస్తాడు. సత్వగుణ సంపన్నుడు. వేదములు చదువుకున్నాడు. పంచభూతముల శక్తిని తనలో ఇముడ్చుకొన్నాడు. అతడు దేవ,దానవ,రాక్షస,గంధర్వ గణాలకు భయపడడు. అటువంటి వీరుడితో నువ్వు యుద్ధం చెయ్యాలని అనుకుంటున్నావు. నిజంగా నీకు బలిచక్రవర్తితో యుద్ధం చెయ్యాలని కోరిక ఉంటే లోపలకు వెళ్లు. ఏ మాత్రం ఆలస్యం చేయకు." అని అన్నాడు.

ఓటమి ఎరుగని రావణుడు ధైర్యంగా లోపలకు ప్రవేశించాడు. బలి చక్రవర్తి ఎదురుగా నిలబడ్డాడు. బలి రావణుని చూచి పెద్దగా నవ్వాడు. రావణుని దగ్గరకు పిలిచాడు. తన పక్కన కూర్చోబెట్టుకున్నాడు. "రావణా!ఇక్కడకు ఎందుకు వచ్చావు. ఏ పని మీద వచ్చావు? ఏమి కోరి వచ్చావు? నేను నీ కోరిక ఎలా తీర్చగలను?" అని అడిగాడు బలి.

దానికి రావణుడు ఇలా అన్నాడు. "ఓ బలిచక్రవర్తీ! పూర్వము నిన్ను విష్ణువు బంధించి పాతాళమునకు పంపాడనీ, నీవు ఇంకా ఆ విష్ణువుకు బందీగానే ఉన్నావనీ విన్నాను. నిన్ను నా బలపరాక్రమాలతో బంధవిముక్తుడిని చేస్తాను."అని అన్నాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

దానికి బలి పెద్దగా నవ్వాడు.

"రావణా! నీకు అసలు సంగతి తెలియదు. నేను చెబుతాను విను. నీవు వచ్చేటప్పుడు ద్వారము వద్ద ఒక మహాపురుషుడిని చూచావు కదా! ఆయన దానవులను, నీపూర్వీకులను, వాళ్ల పూర్వీకులను జయించాడు. నన్ను కూడా జయించి ఈ మందిరంలో బంధించాడు. నేనే కాదు ఈ లోకంలో ఎవరైనా ఆ మహాపురుషునికి బందీ కావలసిందే! ఆ ద్వారము నందు నిలబడ్డ ఆ మహాపురుషుడు ముల్లోకములలో ఉన్న చరాచర భూతములను పోషించి లయం చేయగల సమర్థుడు. అన్ని కార్యములను అతడే చేస్తాడు చేయిస్తాడు. అందరినీపోషిస్తాడు. లయం చేస్తాడు. భూత,భవిష్యత్‌వర్తమానములను నిర్దేశించేది అతడే.

అతడే కాలస్వరూపుడు. కలి పురుషుడు. ఒక్కమాటలో చెప్పాలంటే. అతడినిగురించి తెలుసుకోవడం మనకెవ్వరికీ సాధ్యం కాదు. ఎందుకంటే అతడు ఈ మూడులోకములను సృష్టిస్తాడు, పోషిస్తాడు, సంహరిస్తాడు.ఈ ముల్లోకములలో ఉన్న చరాచర ప్రాణికోటికి అతడే ప్రభువు. అతడికి మొదలు లేదు తుది లేదు. ఒక పక్క ప్రాణికోటిని సంహరిస్తూ మరొక పక్క సృష్టికార్యము కొనసాగిస్తూ ఉంటాడు. సకల యజ్ఞములకు యాగములకు ఆయనేకర్త. యజ్ఞము ఆయనే. హెూమము ఆయనే. అటువంటివాడు ముల్లోకములలో వేరొకడు లేడు. ఆయనకు ఆయనే సాటి.

ఓ రావణా! ఆ మహాత్ముడే నిన్ను, నన్ను, ఈ సమస్త జీవకోటిని నడిపిస్తున్నాడు. ఓ రావణా! నీవు వృత్రుడు, దనువు, శుకుడు,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

శంభుడు, నిశుంభుడు, శుంభుడు, కాలనేమి, కూటుడు,మృదువు, యమలార్జునులు, కంసుడు, కైటభుడు, మధువు వీరి గురించి విన్నావుకదా! వీరు, ఇంకా వీరి లాంటివారు ఎన్నో యజ్ఞములు యాగములు చేసారు. తపస్సుచేసారు. అందరూ మహాత్ములే. ఎన్నో భోగభాగ్యములు అనుభవించారు. దానాలు ధర్మాలు చేసారు. ప్రజలను పాలించారు. కాని వారికి పక్షపాతము ఎక్కువ. తన వారిని రక్షించారు. శత్రువులను నాశనం చేసారు. మహా పరాక్రమవంతులైన వారు ఏ యుద్ధములో ఓడిపోలేదు.

ఎందుకో వీరంతా దేవతల మీద కక్షకట్టారు. దేవతలతో యుద్ధం చేసారు. దేవతా గణములను జయించారు. వీరంతా ఎల్లప్పుడూ దేవతలకు ఎలా అపకారం చెయ్యాలా అని ఆలోచిస్తుంటారు. అందుకే వీరంతా దేవతల పక్షం వహించిన విష్ణువుకు శత్రువులు అయ్యారు. విష్ణువు ఎల్లప్పుడూ వీరిని ఎలా సంహరించాలా అని ఎదురు చూస్తున్నాడు. వీరిని సంహరించడం కోసరం ఎన్నో అవతారములు ఎత్తుతున్నాడు. దేవతలను బాధించేవారిని సంహరిస్తున్నాడు. తిరిగి తన స్వస్వరూపమును పొందుతున్నాడు. ఈ విధంగా అవతారములను ఎత్తిన భగవానుడు ఎందరో దానవులను అసురులను నాశనం చేసాడు. ఎన్నడూ ఏయుద్ధములో కూడా ఓడి పోరని ప్రసిద్ధిచెందిన వీరాధి వీరులను కూడా విష్ణువు లొంగదీసుకున్నాడు. ఈ లోకము నుండి విముక్తి కల్పించాడు.” అని ఆగాడు బలిచక్రవర్తి.

మరలా ఇలా అన్నాడు. “ఓ రావణా! అదుగో అక్కడ ఒక కుండలము ఉంది కదా! దానిని తీసుకొని రా! తరువాత నువ్వు నన్ను ఎలా విడుదల చేస్తావో నీకు ఉపాయం చెబుతాను.” అని అన్నాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

బలి చెప్పిన మాటలను ఓపిగ్గా విన్న రావణుడు తనలో తాను నవ్వుకున్నాడు. పైకి లేచి ఆ కుండలము వద్దకు వెళ్లాడు. తన చిటికినవేలితో ఆ కుండలమును లేపడానికి ప్రయత్నం చేసాడు. అది కదలలేదు. తరువాత చేతిని, తరువాత రెండుచేతులను ఉపయోగించాడు. ఊహూ! ఆ కుండలము ఇసుమంత కూడా కదలలేదు. బలవంతంగా ఎత్తడానికి ప్రయత్నించి రావణుడు వెల్లకిలా పడిపోయాడు. పుష్పక విమానము లోనుండి ఇదంతా చూస్తున్న రావణుని మంత్రులు రావణుడు వెల్లకిలా పడిపోవడం చూచి అయ్యో అయ్యో ఏమయింది అని ఆతురతగా చూచారు.

రావణుడు లేచి నిలబడ్డాడు. బలి ముందు తల వంచుకొని నిలబడ్డాడు. సిగ్గుతో తలవంచుకొని నిలబడి ఉన్న రావణుని చూచి బలి ఇలా అన్నాడు. “ఆ కుండలమును నీవు ఎత్తలేవు గానీ ఇక్కడకురా! ఆ కుండలము మా ముత్తాతగారైన హిరణ్యకశిపులవారిది. ఈ కుండలము ఆయన చెవికి అలంకారముగా శోభిల్లుతూ ఉండేది. మా ముత్తాతగారైన హిరణ్యకశిపుల వారు యుద్ధము చేస్తూ ఉండగా ఈ కుండలము ఈ ప్రదేశమునందే ఆయన చెవినుండి జారి కిందపడింది. మరొక కుండలము ఒక పర్వతము మీద పడింది. ఆయన కిరీటము వేది అనే ప్రదేశము దగ్గర పడింది. నీ మాదిరే మా ముత్తాతగారికి కూడా ఎవరి చేతిలోనూ మరణము లేదు. వ్యాధులు గానీ, మృత్యువు గానీ ఆయన దగ్గరకు రావడానికి భయపడతాయి. ఆయనను హింసించే వారు ఎవరూ లేరు. ఆయనను పగలు గానీ, రాత్రి గానీ, ఎండిన దానితో గానీ, పచ్చిదానితో గానీ,ఎటువంటి అస్త్రముతో గానీ,శస్త్రముతో గానీ, ఎవరు గానీ చంపలేరు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

కాని హిరణ్యకశిపుడు వితండ వాది. తన పట్టుదల తనదే కానీ ఎవరి మాటా వినడు. ఆయనకు తన కుమారుడు ప్రహ్లాదునితో విరోధము కలిగింది. అప్పుడు ప్రహ్లాదుని రక్షించడానికి మహావిష్ణువు నరసింహావతారముతో వచ్చి తన గోళ్లతో చీల్చి హిరణ్యకశిపుని సంహరించాడు. హిరణ్య కశిపుని అవతారమును దాల్చిన వాసుదేవుడే నా ఇంటి వాకిట కాపలావాడిగా ఉన్నాడు. అంత మాత్రం చేత ఆయన గొప్పదనము తగ్గిపోలేదు.

ఆయన గొప్పదనమును గూర్చి నాలుగు మాటలు చెబుతాను విను. ఆయన  దర్శనము కొరకు ఎందరో ఇంద్రులు, వేలకొలది దేవతాగణములు, ఋషులు పరితపిస్తూ ఉంటారు. అటువంటి శ్రీహరి నా ఇంటి ముందు ద్వారపాలకుడుగా ఉన్నాడు." అని అన్నాడు.

ఆ మాటలు విన్న రావణుడు బలితో ఇలా అన్నాడు. "నేను యముడిని చూచాను. ఆయన వద్ద ఉన్న కాలపాశమును చూచాను. ఆయన చేతిలో ఉన్న మృత్యుదండమును చూచాను. ఆయన పక్కన ఉన్న మృత్యుదేవతను చూచాను. అటువంటి యమునితో యుద్ధం చేసి యముడిని కాలమును, మృత్యువును జయించాను. అటువంటి నేను ఎవరికీ భయపడను. ప్రత్యేకించి ఆ విష్ణువుకు అసలే భయపడను. కాని ఆ విష్ణువును నేను ఇప్పటి దాకా చూడలేదు. ఆయన ఎలా ఉంటాడో చెప్పగలవా!" అని అడిగాడు రావణుడు.

ఆ మాటలు విన్న బలి రావణునితో ఇలా అన్నాడు. "విష్ణువు సమస్త లోకములకు అధిపతి. ఆయనకు ఆది, అంతము లేదు. ఆయన

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సర్వవ్యాపకుడు. ఆయనకు అపజయము అనేదే లేదు. ఆయన సత్పురుషులహృదయముల యందు. యజ్ఞములయందు నివసిస్తాడు. దుర్జనులకు కాలపాశము వంటి వాడు. శ్రీ మహావిష్ణువు పన్నెండుగురు ఆదిత్యులతో సమానమైన వాడు. దేవతలందరూ ఆయన అధీనములో ఉంటారు. ఆయన యోగులకు యోగి. భక్తులకు సులభంగా స్వాధీనమవుతాడు. భక్తులు అంటే ఆయనకు అపరిమితమైన ప్రేమ, అభిమానము. ఆయనే ఈ లోకములు అన్నింటినీ సృష్టిస్తాడు, పోషిస్తాడు, లయింపజేస్తాడు. ఆయనే యజ్ఞము, ఆయనే యజ్ఞపురుషుడు. సకల దేవతల స్వరూపము ఆయనే. ఆయన తప్ప వేరే దైవము లేదు.

అంతే కాదు సకల చరాచరభూతములలో ఆయనే ఉన్నాడు. ఆయన లేని చోటు లేదు. ఆయనే జ్ఞానము. ఆయనను తెలుసుకుంటే సర్వము తెలుసుకున్నట్టే. ఏరూపంలో ఏ దేవుని కొలిచినా అది విష్ణుస్వరూపమే. ఆయన ముల్లోకములను పాలిస్తూ ఉంటాడు. ఆయన అవ్యయుడు. (వ్యయము లేని వాడు). ఈ భవబంధముల నుండి విముక్తి కోరువారు, ఆయననే స్మరిస్తుంటారు. ఆయన సర్వాంతర్యామి అని తెలుసుకున్నవారు ఏ పాపమూ చెయ్యరు. అటువంటి శ్రీమహావిష్ణువును స్మరిస్తే సకలమైన కోరికలు నెరవేరుతాయి." అని అన్నాడు బలి.

తన శత్రువైన విష్ణువును తన ఎదురుగా బలి పొగుడుతుంటే రావణునికి కోపం కట్టలు తెంచుకొని వస్తోంది. కళ్లు ఎరబడ్డాయి. ముఖం జేవురించింది. చేతిలో ఉన్న ఆయుధమును తీసుకున్నాడు. ఎదుట ఉన్న విష్ణువును చంపడానికి బయలుదేరాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఇదంతా దూరంనుండి చూచిన విష్ణువు "వీడు నా మీదికి వస్తున్నాడు. కానీ వీడికి ఇంకా కాలం సమీపించలేదు. వీడిని ఇప్పుడు చంపకూడదు. వీడిని ఇప్పుడు ఇక్కడ చంపితే బ్రహ్మ ఇచ్చిన వరం అసత్యం అవుతుంది." అని మనసులో అనుకున్న విష్ణువు అక్కడి నుండి అంతర్ధానం అయ్యాడు.

విష్ణువు కొరకు వెతుకుతున్నాడు రావణుడు. కాని విష్ణువు కనపడలేదు. అలా వెతుకుతూ వెతుకుతూ ఏ మార్గం ద్వారా వరుణలోకానికి వెళ్లాడో అదే ద్వారం గుండా బయటకు వచ్చాడు. విష్ణువు తనకు భయపడి పారిపోయాడు అని హర్షధ్వానాలు చేస్తూ వెళ్లిపోయాడు రావణుడు.

వరుణ లోకం నుండి బయలు దేరిన రావణుడు తన పుష్పక విమానమునుఎక్కి తన పరివారముతో సహా సూర్యలోకానికి వెళ్లాడు. సూర్యలోకములో రావణుడు సూర్యుని చూచాడు. సూర్యుడు ధగా ధగా మెరిసిపోతున్నాడు. సూర్యుడు లోకసాక్షి. ఈ జగత్తునకు ప్రాణ దాత. రావణుడు సూర్యుని కనీసము తేరిపారచూడలేకపోయాడు. వెంటనే తన సైన్యాధి పతి ప్రహస్తుని చూచి ఇలా అన్నాడు. "నీవు సూర్యుని వద్దకు పోయి రావణుడు యుద్ధము చేయడానికి వచ్చాడు.యుద్ధము చేస్తావా లేక ఓడిపోయానని ఒప్పుకుంటావా! అని నా మాటగా చెప్పు." అని అన్నాడు.

రావణుని ఆదేశము మేరకు ప్రహస్తుడు సూర్యుని వద్దకు పోయాడు. సూర్యుని మందిరము వద్ద ఇద్దరు ద్వారపాలకులను చూచాడు. వారి పేరు పింగళుడు. దండి. వారితో రావణుని మాటలు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

చెప్పి సూర్యునికి చెప్పిరమ్మనాడు. వారిలో దండి అనేవాడు సూర్యుని వద్దకు పోయి నమస్కరించి రావణుని మాటలు యధాతథంగా చెప్పాడు. సూర్యుడు దండితో ఇలా అన్నాడు. "రావణుని నేను చూడను. నీకు ఇష్టం అయితే రావణునితో యుద్ధం చెయ్యి. లేకపోతే చేయను అని చెప్పు." అని అన్నాడు. ఇదంతా మనకెందుకు అని దండి రావణుని వద్దకుపోయి "సూర్యుడు నీతో యుద్ధం చేయడానికి ఇష్టపడటం లేదు." అని అన్నాడు. రావణుడు పెద్దగా అట్టహాసం చేసాడు. సూర్యుడిని యుద్ధంలో ఓడించాను అని ప్రకటించుకున్నాడు.

అక్కడి నుండి చంద్రమండలానికి తరలిపోయాడు. రావణుడు తన పరివారముతో పుష్పకవిమానము మీదవెళుతూ ఉంటే, ఒక దివ్యపురుషుడు రథం మీద వెళుతున్నాడు. ఆయన అందంగా అలంకరించుకొని ఉన్నాడు. అతనిని అప్సరసలు సేవిస్తున్నారు. అతనిని చూచాడు రావణుడు. అతడు ఎవరో తెలుసుకోవాలని అనుకున్నాడు. అక్కడే ఉన్న ఒక ఋషిని చూచి అతని గురించి అడిగాడు. ఆ ఋషి రావణునితో ఇలా అన్నాడు. "ఓ దేవర్షీ! అతను ఎవరు. అప్సరసలు అతనిని ఎందుకు సేవిస్తున్నారు. నన్ను చూచి కూడా నిర్భయంగా వెళు తున్నాడు." అని అడిగాడు.

అప్పుడు ఆ ఋషి రావణుని తో ఇలా అన్నాడు. " ఇతడు ఒక మహాపురుషుడు. యజ్ఞములు చేసాడు. సోమపానం చేసాడు. ఇప్పుడు ఉత్తమ లోకములకు వెళుతున్నాడు. నీవంటి శూరులు ఇటువంటి ఉత్తముల మీద కోపించకూడదు. ఇంతలో మరొక రథము కనపడింది.ఆ రథము కూడా దేదీప్యమానంగా మెరిసిపోతూ ఉంది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

రథములో కూర్చున్న అతనిని కిన్నరులు, అప్సరసలు సేవిస్తున్నారు. ఆయన గురించి కూడా రావణుడు ఆ దేవర్షిని అడిగాడు. "ఓ రావణా! ఇతను యుద్ధములో తన పరాక్రమము చూపి, తన రాజు కోసరము యుద్ధములో తన ప్రాణములను త్యజించి వీరస్వర్గమును పొందాడు. ఇప్పుడు అతడు ఇంద్రుని వద్దకు వెళుతున్నాడు." అని అన్నాడు. ఇంతలో మరొక మానవుడు  కనిపించాడు. అతనిని నరులు సేవిస్తున్నారు. అతని చుట్టు చేరి పాటలు పాడుతూ నాట్యం చేస్తున్నారు. అతనినిగురించి కూడా అడిగాడు రావణుడు. "ఇతడు సువర్ణుడుడు అనే రాజు. ఇతడు కూడా ఉన్నతలోకములకు వెళుతున్నాడు." అని అన్నాడు ఆ ఋషి.

"ఇంతమంది వెళుతున్నారు కదా! వీరిలో ఎవరైనా నాతో యుద్ధము చేసి గెలువగలరా!" అని అడిగాడు రావణుడు. రావణుని మాటలకు ఆ ఋషి నవ్వాడు. వీరంతా భవబంధములు విడిచిపెట్టి మోక్షము కొరకు వెళుతున్నారు. వీరు నీతో యుద్ధము చేయరు. నీతో యుద్ధము చేయగలవాడుఒకడున్నాడు. అతడి పేరు మాంధాత. అతడు ఏడు ద్వీపములకు మహారాజు. గొప్ప పరాక్రమవంతుడు. అతడు నీకు యుద్ధభిక్ష పెట్టగలడు."అని అన్నాడు. "ఓ మహాఋషీ! ఆ మాంధాత ఎక్కడ ఉంటాడు. అక్కడకు నేనుఎలావెళ్లాలి." అని అడిగాడు రావణుడు. "ఓ రాక్షస రాజా! మాంధాత  యవనాశ్వుని కుమారుడు. అయోధ్యకు మహారాజు. సప్తద్వీపములకు అధిపతి.  ఇక్ష్వాకు వంశస్థుడు. ప్రస్తుతము అతను జైత్రయాత్రలో ఉన్నాడు. త్వరలో ఇక్కడకు వస్తాడు." అని అన్నాడు ఆ ఋషి.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఋషి ఆ మాటలు మాట్లాడుతూ ఉండగానే మాంధాత అక్కడకు వచ్చాడు.

మాంధాతను చూడగానే రావణుడు "ఓ మాంధాతా! రా. నాతో యుద్ధము చెయ్యి. లేకపోతే ఓడిపోయానని ఒప్పుకో." అని అన్నాడు.

ఆ మాటలకు మాంధాత నవ్వి "ఓ రాక్షస రాజా! నీకు ఈభూమి మీద జీవించాలని ఆశ లేకపోతే నాతో యుద్ధం చెయ్యి.  నన్ను ఎదుర్కొన్నవాడు జీవించడం కల్ల." అని అన్నాడు మాంధాత.

"ఓ మాంధాతా! నేను వరుణుని, యముని, కుబేరుని జయించాను. వారికే నేను భయపడలేదు. సాధారణ మానవుడివి. నీకు భయపడతానా! రా నాతో యుద్ధం చెయ్యి." అని అన్నాడు.

రావణుని ఆజ్ఞను అందుకొన్న ప్రహస్తుడు మొదలగు రాక్షస సేనాధి పతులు మాంధాతతో యుద్ధానికి తలపడ్డారు. మహాబలవంతు డైన మాంధాత రావణుని సేనాధిపతులైన ప్రహస్తుడు, శుకుడు, సారణుడు, మహెూదరుడు, విరూపాక్షుడు, మారీచుడు, అకంపనుడు మొదలగు వారిని ఎదుర్కొన్నాడు. వారిని తన బాణములతో చావకొట్టాడు. ప్రహస్తుడు కూడా మాంధాత మీద బాణవర్షము కురిపించాడు. కాని మాంధాత ఆ బాణములను మధ్యలోనే తుంచాడు. మాంధాత ఐదు తోమరములను ప్రహస్తుని మీదకు ప్రయోగించాడు. మాంధాత తన చేతిలో ఉన్న ముద్గరను గిరా గిరా తిప్పి రావణుని మీదికి విసిరాడు. ఆ దెబ్బకు రావణుడు స్పృహ తప్పి కింద

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

పడిపోయాడు. మాంధాత హర్షాతి రేకంతో సింహనాదం చేసాడు. రావణ సేనలు హాహాకారాలు చేస్తూ రావణుని చుట్టు చేరారు. అంతలోనే రావణునికి స్పృహ వచ్చింది. రావణుని సేనలుసింహ నాదం చేస్తూ మరలా యుద్ధానికి సన్నద్ధంఅయ్యాయి.

రావణుడు మాంధాతను స్పృహపోయేట్టు కొట్టాడు. కాని మాంధాత అంతలోనే తేరుకున్నాడు. రాక్షస సేనల మీద శరవర్షము కురిపించాడు. మాంధాత ధాటికి రాక్షస సేనలు నిలువలేకపోయాయి. ఇలా కాదని రావణుడు, మాంధాత, చెరి ఒక ఖడ్గము తీసుకొని ఎదురు ఎదురుగా నిలబడ్డారు. ఒకరితో ఒకరు ఖడ్గయుద్ధము చేసుకుంటున్నారు. ఇరువురి శరీరముల నుండి రక్తం కారుతూ ఉంది. రావణుడు రౌద్రాస్త్రమును సంధించి మాంధాత మీదికి విసిరాడు. మాంధాత ఆగ్నేయాస్త్రముతో రౌద్రాస్త్రమును తునాతునకలు చేసాడు. రావణుడు గాంధర్వాస్త్రమును ప్రయోగించగా మాంధాత దానిని వారుణాస్త్రముతో నిర్వీర్యము చేసాడు.

రావణుడు బ్రహ్మాస్త్రమును ప్రయోగించడానికి సన్నద్దం అయ్యాడు. మాంధాత పాశుపతాస్త్రమును సంధించడానికి సిద్ధపడ్డాడు. అది చూచి ముల్లోకములు తల్లడిల్లిపోయాయి. దేవలోకము నాగలోకము గడగడలాడాయి. నిరంతరము ధ్యానములో ఉన్న పులస్త్యుడు, గాలవుడు ఈ విషయాన్ని దివ్యదృష్టితో తెలుసుకున్నారు. రావణుని వద్దకు వచ్చారు. రావణుని మాంధాతను చెడామడా తిట్టి, వారిని ఆ మారణాయుధములను ప్రయోగించకుండా నివారించారు. రావణునికి మాంధాతకు స్నేహము కుదిర్చి వెళ్లిపోయారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

తరువాత రావణుడు తన పరివారముతో పుష్పక విమానము మీద వాయుమార్గములో ప్రయాణం చేస్తున్నాడు. మార్గమధ్యంలో రావణునికి ఆగ్నేయములు, పక్షులు, బ్రాహ్మ అనే మూడు విధములైన మేఘములు తగిలాయి. వాటిని దాటిన తరువాత సిద్ధులు, చారణులు, నివసించే వాయుమార్గములో ప్రయాణించాడు. తరువాత రావణుడు భూతములు, వినాయకుడు నివసించే వాయుమార్గములో ప్రయాణించాడు. అవి కూడా అధిగమించిన తరువాత రావణుడు గంగానది, కుముదము, మొదలగు దేవ నదులు, దిగ్గజములు ఉండే వాయుమార్గములో ప్రయాణిస్తున్నాడు. ఆ దిగ్గజములు గంగానదిలో దిగి క్రీడిస్తున్నప్పుడు తమ తొండములతో నీటిని పైకి తుంపర్లుగా విరజిమ్ముతుంటే ఆ తుంపర్లు మీద సూర్యకిరణముల మీద పడి కిందికి జారి, భూమి మీద నీరుగానూ మంచుగానూ వర్షిస్తూ ఉంది. తరువాత రావణుడు గరుత్మంతుడు నివసించే వాయుమార్గంలో ప్రయాణించాడు. దాని తరువాత సప్తఋషి మండలము ఉండే వాయు మార్గంలో ప్రయాణించాడు. ఆ తరువాత సూర్యుడు ప్రయాణించే మార్గంలోకి ప్రవేశించాడు. అక్కడే ఆకాశ గంగ ప్రవహిస్తూ ఉంది. అక్కడికి ఎనభయి వేల యోజనముల దూరములో ఉన్న చంద్రమండలములో ప్రవేశించాడు.

అది చంద్రుని నివాసస్థానము. అక్కడ గ్రహములు, నక్షత్రములు సంచరిస్తూ ఉంటాయి. చంద్రుని నుండి ప్రసరించే లక్షల కిరణములు భూమి మీద ఉన్న ప్రజలకు ప్రకాశాన్ని, సంతోషాన్ని ఆహ్లాదాన్ని కలిగిస్తుంటాయి. శీతల కరుడైన చంద్రుడు కోపంతో రగిలిపోతున్న రావణుని చూచాడు. చంద్రుని చల్లదనానికి రావణుడు,

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

అతని పరివారము తట్టుకోలేక పోయారు. అప్పుడు ప్రహస్తుడు

రావణుని చూచి ఇలా అన్నాడు. "రాక్షసేంద్రా! ఈ చల్లదనానికి తట్టుకోలేకపోతున్నాము. శరీరాలు గడ్డకట్టుకుపోతున్నాయి. ఇక్కడ నుండి వెనక్కు వెళ్లిపోదాము" అని వేడుకున్నాడు.

ప్రహస్తుని మాటలు విన్న రావణుడు కోపంతో మండిపడ్డాడు. చంద్రుని మీద నారాచబాణములను సంధించాడు. చంద్రుని చల్లదనానికి రావణుని బాణముల అగ్ని విఘాతం కలిగించడం గమనించాడు బ్రహ్మ. అది లోకములకు ప్రమాదము అని గ్రహించాడు. వెంటనే రావణుని వద్దకు వచ్చాడు. "రావణా! చంద్రుడు లోకములకు చల్లదనాన్ని కలిగిస్తూ లోకహితము కొరకు పాటుపడే వాడు. అతనిని ఏమీ చెయ్యకు. నీ లాంటి యుద్ధోన్మాదికి అతనితో పనిలేదు. వెంటనే ఇక్కడి నుండివెళ్లిపో. దానికి ప్రతిగా నీకు ఒక మంత్రమును అనుగ్రహిస్తాను. ఆ మంత్రము కేవలము ప్రాణాపాయ స్థితిలోనే జపించాలి. అప్పుడు మరణము నీ చెంతకు రాదు."అని అన్నాడు.

రావణుడు చేతులు జోడించి బ్రహ్మదేవునితో ఇలా అన్నాడు. "ఓబ్రహ్మదేవా! దయచేసి నాకు ఆ మంత్రము ప్రసాదించు. నేను మరణమే లేకుండా అజేయుడను అవుతాను." అని అన్నాడు. "ఓ రావణా! ఈ మంత్రము కేవలము ప్రాణాపాయ పరిస్థితులలోనే జపించాలి. అది గుర్తుపెట్టుకో. ఇదిగో ఈ జపమాల తీసుకో. ఈ మంత్రమును జపించు." అని బ్రహ్మదేవుడు రావణునికి మంత్రోపదేశము చేసాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

(ఇది ఒక అష్టోత్తరశతనామావళి. దీనిని బ్రహ్మదేవుడు రావణునికి ఉ పదేశించాడు. దీనిని చదువుకుంటే అకాల మృత్యుభయము పోతుంది. సర్వదా జయం కలుగుతుంది. పాఠకుల సౌకర్యార్థం ఈ అష్టోత్తరాన్ని యధాతథంగా ఇక్కడ పొందు పరుస్తున్నాను. కావలసిన వాళ్లు జపం చేసుకోవచ్చు.

1. నమస్తే దేవదేవేశ సురాసురనమస్కృత,
భూతభవ్య మహాదేవ హర పిఙ్గలలోచన.

2. బాలస్త్వం వృద్ధరూపీ చ వైయాఘ్రవసనచ్ఛద,
అర్చనీయో2సి దేవ త్వం త్రైలోక్య ప్రభురీశ్వర:.

3. హరో హరితనేమీ చ యుగాన్తదహనో2నల:
గణేశో లోకశంభుశ్చ లోకపాలో మహాభుజ:

4. మహాభాగో మహాశూలీ మహాదంష్ట్రీ మహేశ్వర:
కాలశ్చ బలరూపీ చ నీలగ్రీవో మహోదర:.

5. దేవాన్తగస్తపోన్తశ్చ పశూనాం పతిరవ్యయ:
శూలపాణిర్వృష: కేతుర్నేతా గోప్తా హరో హరి:

6. జటీ ముణ్డీ శిఖణ్డీ చ లకుటీ చ మహాయశా:
భూతేశ్వరో గణాధ్యక్ష: సర్వాత్మా సర్వభావన:

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

7. సర్వగ: సర్వహారీ చ స్రష్టాచ గురురవ్యయ:
కమణ్డలుధరో దేవ: పినాకీ ధూర్జటిస్తథా

8. మాననీయశ్చ ఓంకారో వరిష్ఠో సామవేదగ:
మృత్యుశ్చ మృత్యుదూతశ్చ పారియాత్రశ్చ సువ్రత:

9. బ్రహ్మచారీ గృహవాసీ వీణాపణవతూణవాన్
అమరో దర్శనీయశ్చ బాలసూర్యనిభస్తథా

10. శ్మశానవాసీ భగవానుమాపతిరనిన్దిత:
భగస్యాక్షినిపాతీ చ పూష్ణో దశననాశన:

11. జ్వరహర్తా పాశహస్త: ప్రలయ కాల ఏవచ
ఉల్కాముఖో2గ్ని కేతుశ్చ మునిర్దీపో విశాంపతి:

12. ఉన్మాదవేపథుకర: సమర్థో లోకసత్తమ:
వామనో వామదేవశ్చ ప్రాగ్దక్షిణ్యశ్చ నామత:

13. భిక్షుశ్చ భిక్షురూపీ చ త్రిజటీ జటిల: స్వయమ్
శక్రహస్తప్రతిష్టమ్భీ వసూనాం స్తమ్భనస్తథా

14. ఋతుర్ఋతుకర: కాలో మధుర్మధురలోచన:
వానస్పత్య: శ్రీకరశ్చ నిత్యమాశ్రితపూజిత:

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

15. జగద్ధాతా చ కర్తాచ పురుష: శాశ్వతో ధ్రువ:
ధర్మాధ్యక్షో విరూపాక్ష స్త్రివర్గా భూతభావన:

16. త్రినేత్రో బహురూపశ్చ సూర్యాయుతసమప్రభ:
దేవదేవో2తిదేవశ్చ చన్ద్రాఙ్కితజటస్తథా

17. నర్తకో లాసకశ్చైవ పూర్ణేన్దుసదృశానన:
బ్రహ్మణ్యశ్చ శరణ్యశ్చ సర్వజీవమయస్తథా.

18. సర్వతూర్యనినాదీ చ సర్వబన్ధవిమోక్షక:
మోహనో బన్ధకశ్చైవ సర్వధారీ వరోత్తమ:

19. పుష్పదన్తో విభాగశ్చ ముఖ్య: సర్వహరస్తథా
హరిశ్మశ్రుర్ధనుర్ధారీ భీమో భీమ పరాక్రమ:

20. మయాప్రోక్తమిదం పుణ్యం నామాష్టశతముత్తమమ్
సర్వపాపహరం పుణ్యం శరణ్యం శరణార్థినామ్
జప్తమేతద్దశగ్రీవ కుర్యాచ్ఛత్రువినాశనమ్.

ఓ రావణా! నా చే చెప్పబడిన ఈ అష్టోత్తర శత నామ స్తోత్రము అత్యంత పుణ్యప్రదము. దీనిని చదివితే సకల పాపములు తొలగిపోతాయి. ఇది నీకు సర్వత్రా విజయం సిద్ధించేటట్లు చేస్తుంది." అని బ్రహ్మదేవుడు రావణునికి చెప్పి అంతర్ధానం అయ్యాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

బ్రహ్మదేవుడు వెళ్లిపోగానే రావణుడు చంద్రలోకము నుండి బయలేదేరాడు. పశ్చిమ సముద్ర తీరానికి వెళ్లాడు. పశ్చిమ సముద్ర తీరంలో ఒక ద్వీపం ఉంది. అక్కడ ఒక పురుషుడు కనిపించాడు. ఆపురుషుని ఒంటి ఛాయ బంగారు రంగులో ఉంది. ఆ పురుషుడు ఐరావతము వలె ఎత్తుగా బలంగా ఉన్నాడు. అతనికి పెద్దపెద్ద కోరలు ఉన్నాయి. ఆ పురుషుని ముఖము సింహము ముఖమును పోలి ఉంది. అతని అరికాళ్లు పద్మముల వలె ఉన్నాయి. అతడు వాయు వేగ మనోవేగములు కలిగి ఉన్నాడు.

యుద్ధోన్మాది అయిన రావణుడు ఆ పురుషుని యుద్ధానికి రమ్మని పిలిచాడు. రావణుని వెంట ఉన్న అతని మంత్రులు భయంకరంగా గర్జించారు. రావణుడు అతని సైన్యము ఆ పురుషుని మీద శక్తి, శూలము, పట్టిశము మొదలగు ఆయుధములను ప్రయోగించారు. అప్పుడు ఆపురుషుడు రావణుని తో ఇలా అన్నాడు. "ఓ రాక్షసా! నీకు ఉన్న యుద్ధోన్మాదమును నేను పోగొడతాను." అని అన్నాడు. రావణుని వద్ద ఎటువంటి భయంకరమైన అస్త్ర శస్త్రములు ఉన్నాయో అవి అన్నీ ఆ పురుషుని వద్ద ఉన్నాయి. సకల దేవతా మూర్తులు అతని శరీరమును ఆశ్రయించి ఉన్నారు. ఆ పురుషుడు తన చేతిని అలా పైకి ఎత్తాడు. రావణుని తలమీద అలవోకగా కొట్టాడు. ఆ దెబ్బకు రావణుడు గిరా గిరా తిరిగి కిందపడిపోయాడు. ఆ పురుషుడు నవ్వుతూ పాతాళానికి వెళ్లాడు.

కొద్ది సేపటికి రావణుడు మూర్ఛనుండి తేరుకున్నాడు. "ఆ పురుషుడు ఎక్కడకుపోయాడు చెప్పండి" అని అడిగాడు. రాక్షస
This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.
వీరులందరూ అక్కడే ఉన్న ఒక బిలమును చూపించి అందులోకి

వెళ్లాడు అని చెప్పారు. రావణుడు తన ఖడ్గము చేత ధరించి ఆ బిలములోకి ప్రవేశించాడు. ఆ బిలములో నల్లటి యుద్ధవీరులను చూచాడు. వారందరూ అక్కడ నృత్యగానవినోదములతో మునిగి తేలుతున్నారు. రావణుడు ద్వారము వద్ద నిలబడి నృత్యము చేస్తున్న వారిని చూస్తున్నాడు. వారందరూ ఒకే వేషము, ఒకే రూపముతో, నాలుగు భుజములతో ఉన్నారు. వారిని చూచి రావణుడు ఆశ్చర్యపోయాడు. రావణుడు వారిని దాటుకుంటూ వెళ్లాడు.

అక్కడ రావణుడు ఒక శయ్య మీద పడుకొని ఉన్న పురుషుడిని చూచాడు. ఒక స్త్రీ అతని పక్కన నిలబడి వింజామర వేస్తూ ఉంది. ఆమె లక్ష్మీదేవి వలె ప్రకాశిస్తూ ఉంది. రావణుడు ఆమెను చూచి మన్మధావేశమునకు లోనయ్యాడు. ఆ దేవిని పట్టుకోడానికి ప్రయత్నించాడు. ఆమె చెయ్యిపట్టుకోబోయాడు. అది చూచి అక్కడే శయనించి ఉన్న పురుషుడు బిగ్గరగా నవ్వాడు. ఆ నవ్వుకు ఆ పురుషుని తేజస్సుకు భయపడిపోయిన రావణుడు కిందపడ్డాడు.

"ఓ రాక్షసరాజా! మరొకడైతే ఈ పాటికి మరణించే వాడు. కాని నీకు మరణం లేదు కదా అందుకని నీవు చావలేదు. లే. పైకి లే.నీకు బ్రహ్మఇచ్చిన వరము నిన్ను రక్షిస్తూ ఉంది. నీవు ఓ పట్టాన చావవు. కాబట్టి నీవు ఇక్కడినుండి వెళ్లిపో." అని అన్నాడు.

రావణునికి ఏమీ అర్థం కావడం లేదు. నెమ్మదిగా లేచి నిలబడ్డాడు. ఆ పురుషుని చూచి ఇలా అన్నాడు. "ఓ మహాత్మా! నీవు ఎవరు? ఇక్కడ ఎందుకు ఉన్నావు?"అనిఅడిగాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

దానికి ఆపురుషుడు నవ్వి "నేను ఎవరైతే నీకు ఎందుకు. కొద్దికాలములోనే నీవు నా చేతిలో మరణించబోతున్నావు." అని అన్నాడు.

దానికి రావణుడు నవ్వి "బ్రహ్మదేవుని వరము వలన నాకు మరణములేదు. నేను అజేయుడను. నన్ను చంపేవాడు ముల్లోకము లలో లేడు. ఇప్పటిదాకా పుట్టలేదు. ఇకమీదట పుట్టబోడు. దాని గురించి నీవు ప్రయత్నించడం వృథా పయాస. నాకు ఎవరిని చూచినా భయము లేదు. అది తెలుసుకో!" అనిఅన్నాడు.

అంతలోనే రావణుడు మరొక మాట అన్నాడు. "ఓ దేవా! నాకు మరణం అంటే వస్తే నీ వలననే వస్తుంది. నీచేతిలో నేను మరణిస్తే నాకు అంతకంటే కావలసినది ఏమున్నది. అది నాకు కీర్తిప్రతిష్టలు తెచ్చిపెడుతుంది." అని అన్నాడు.
( రావణుడంతటి మహావీరుడు యుద్ధోన్మాది అసహాయశూరుడు అంతలోనే మాట మారుస్తాడా. వాల్మీకి లాంటి మహాకవి ఇలా క్షణంలో మాట మార్చి నట్టు రాస్తాడా! అందుకే ఇదంతా కల్పితము అని అన్నారు).

తరువాత రావణుడు ఆ పురుషునిలో మూడు లోకములను దర్శించాడు. ఆదిత్యులు,మరుత్తులు, సాధ్యులు, వసువులు, అశ్వినీదేవతలు, రుద్రులు, పితృదేవతలు, యముడు, కుబేరుడు, సముద్రములు, పర్వతములు, నదులు, వేదములు, విద్యలు, త్రేతాగ్నులు, గ్రహములు, నక్షత్రములు, ఆకాశము, సిద్ధులు, గంధర్వులు, చారణులు, మహర్షులు, గరుడుడు, సర్పములు, దేవతాగణములు, దైత్యులు,

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

రాక్షసులు, మొదలగా వారంతా ఆ పురుషునిలో కనపడ్డారు."అని చెబుతున్న అగస్త్యుడిని రాముడు ఇలా అడిగాడు.

"మునీంద్రా! ఇంతకూ ఆ పురుషుడుఎవరు? అతనిలో కనపడ్డ వారంతా ఎవరు?ఎలా కనబడ్డారు?" అని అడిగాడు.

అప్పుడు అగస్త్యుడు రామునితో ఇలాఅన్నాడు. "రామా! అ పురుషుని పేరు కపిలుడు. అక్కడ నృత్యముచేస్తున్నవారు దేవతలు. కపిలుడు ఆ రాక్షసుని కోపదృష్టితో చూచినా చాలు భస్మము అయిపోయి ఉండేవాడు. బ్రహ్మవరము అతనిని కాపాడినది. అందుకే బతికిపోయాడు. " అని అన్నాడు అగస్త్యుడు.

తరువాత రావణుడు తన సేనల వద్దకు వచ్చాడు. తన సేనలతో పుష్పకము ఎక్కి వెళ్లిపోయాడు.

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము ప్రక్షిప్త సర్గలు సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తర కాండము

## ఇరువది నాలుగవ సర్గ.

రావణుడు ఆ విధంగా కనపడిన వాడితో యుద్ధం చేస్తూ వారిని జయిస్తూ జైత్రయాత్ర సాగిస్తున్నాడు. తనతో యుద్ధము చేసి ఓడిపోయిన వారి వద్ద ఉన్న రాచ కన్యలను, ఋషుల వద్ద ఉన్న

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఋషి కన్యలను, దేవ కాంతలను, గంధర్వ కాంతలను, అపహరించి తీసుకొని వచ్చాడు. అంతే కాకుండా దారిలో వస్తున్నప్పుడు ఎవరైనా అందమైన సుందరి కనపడితే చాలు ఆమెను ఎత్తుకొని వచ్చేవాడు. ఆమె తల్లి తండ్రులు గానీ, బంధువులు గానీ అడ్డంవస్తే, వారిని అడ్డంగా నరికేవాడు. రావణుని కంటపడ్డ కన్య పుష్పకము ఎక్కాల్సిందే కాని వేరు మార్గము లేదు. కులము, జాతి, వయస్సుతో నిమిత్తం లేకుండా ఎందరో స్త్రీలను అపహరించాడు. ఆ విధంగా రావణుడు నాగ, రాక్షస, అసుర, దైత్య, మనుష, యక్ష, దానవ కన్యలను తన పుష్పకము మీద ఎక్కించుకొని లంకకు తీసుకొని వచ్చాడు.

తమ వారి నందరినీ కళ్లముందే పోగొట్టుకున్న ఆ కన్యల శోకమునకు అంతులేదు. నిరంతరము కన్నీరు కారుస్తూ ఏడుస్తున్నారు. రావణుడు ఏమి చేస్తాడో అని భయంతో వణికిపోతున్నారు. వారంతా సింహము అధీనంలో ఉన్న లేడికూనల వలె వణికిపోతున్నారు. “ఇతడు రాక్షసుడు నన్ను తింటాడేమో” అని కొందరూ “కాదు కాదు ఇతడు నన్ను చంపేస్తాడు కానీ తినడు.” అని మరికొందరూ తమకు తోచిన విధంగా అనుకుంటున్నారు. “అయ్యో నాకు భర్తలేడు. నేను ఎవరికోసరం బతకాలి. ఓ మృత్యుదేవతా! నన్ను తీసుకొనిపో” అని కొంతమంది మృత్యువును బతిమాలుకుంటున్నారు.

మరి కొందరు మానవ లోకమును దూషిస్తున్నారు. “ఆహా! ఈ మనుష్యలోకము ఎంతటి దుర్మార్గమయింది. ఈ రావణుడు మా భర్తలను, బంధువులను నిర్దాక్షిణ్యంగా చంపి మమ్ములను అపహరించాడు. ఇంతటి అన్యాయము ఈ మనుష్యలోకంలో తప్ప ఇంకెక్కడైనా ఉంటుందా! ఈ రాక్షసుడు రావణుడు ఎప్పుడూ ఎవరిని

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

చంపుదామా అని ఆలోచిస్తున్నాడు కానీ, తాను తప్పుచేస్తున్నాడు అని తెలుసుకోలేకపోతున్నాడు. ఏమి విచిత్రము. ఈతడు మహాతపస్వి అని విన్నాము కానీ వీడు చేసే పనులుమాత్రము వీడు చేసిన తపస్సుకు తగినట్టుగా లేవు. ఎప్పుడూ పరస్త్రీలను కోరుకొనే వీడి తపస్సు ఎందుకు కాల పెట్టనా!" అని మరికొందరు అనుకుంటున్నారు.

ఇంకొంతమంది రాచకన్యలు "వీడు ఈ ప్రకారము రాచకన్యలను అపహరిస్తున్నాడు, ఆ రాచకన్యల ఉసురుకొట్టి చస్తాడు. ఎవరో ఒక రాచకన్య మూలంగా నే వీడు మరణిస్తాడు." అని శాపనార్థాలు పెడుతున్నారు.

ఈ మాటలన్నీ రావణుడు విలాసంగా వింటున్నాడు. అందరూ లంకా నగరము చేరుకున్నారు. తాను అపహరించిన కన్యలతో సహా రావణుడు లంకానగరప్రవేశం చేసాడు. లంకానగర వాసులు జైత్రయాత్ర ముగించుకొని విజయుడై తిరిగి వచ్చిన రావణునికి ఘనస్వాగతం పలికారు. రావణుడు తన మందిరములోనికి ప్రవేశించగానే రావణుని చెల్లెలు శూర్పణఖ గబా గబా వచ్చి రావణుని కాళ్ల మీద పడి "అన్నా అన్నా" అంటూ ఏడవసాగింది.

చెల్లెలు శూర్పణఖ ఆ ప్రకారంగా శోకించడం చూచి తట్టుకోలేకపోయాడు రావణుడు. "చెల్లీ ఏమయింది. ఎందుకు ఏడుస్తున్నావు. నీ శోకానికి కారణం ఏమిటి" అని అనునయిస్తూ అడిగాడు రావణుడు. "అన్నా! నేను ఎందుకు ఏడుస్తున్నానో నీకు తెలియదా! నీవు నా భర్త విద్యుజ్జిహ్వుని వధించి, నాకు బలవంతంగా

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

వైధవ్యమును తెచ్చిపెట్టినావు కదా! నీవు 14,000 మంది కాలకేయులను చంపావు గుర్తుందా! అందులో నా భర్త విద్యుజ్జిహ్వుడు కూడా ఉన్నాడు. అందరితో పాటు నా భర్తను కూడా చంపావు. నన్ను విధవనుచేసావు. సాధారణంగా అన్నలు చెల్లి భర్తను రక్షిస్తారు కానీ నీ మాదిరి భక్షించరుకదా! నా భర్తను చంపి కూడా ఇంకా సిగ్గులేకుండా ఎందుకు ఏడుస్తున్నావు అని అడుగుతున్నావా!"అని అన్న రావణునిచీవాట్లు పెట్టింది.

తను చేసిన తప్పు తెలుసుకున్నాడు రావణుడు. చెల్లి శూర్పణఖను ఓదార్చసాగాడు. "చెల్లెలా! ఏడవకు. జరిగిందేదో జరిగింది. ఇప్పుడు నీకు నేను నీ భర్తను తెచ్చి ఇవ్వలేను కదా! నీవు ఏది కోరితే అది ఇస్తాను. నీ మనసుకు సంతోషము కలుగచేస్తాను. నీ దు:ఖము పారద్రోలుతాను. కాలకేయులతో నాకు భయంకరయుద్ధము జరిగింది. అప్పుడు ఎవరెవరో తెలియలేదు. నేను వదులుతున్న బాణములు ఎవరిని చంపుతున్నాయో నేను పట్టించుకోలేదు. నీ భర్త, నా అల్లుడు నా ఎదురుగా ఉన్నాడంటే నేను అతనిని నా బాణములకు ఎర చేస్తానా చెప్పు. ఏదో పొరపాటున తెలియకుండా జరిగిపోయింది. నీ భర్త నా చేతిలో మరణించడం నీ దురదృష్టం.

ఖరుడు నీకు తెలుసు కదా! మీ పిన్ని కొడుకు. నీకు సోదరుడు. అతనిని దండకారణ్యమునకు అధిపతిగా పంపుతున్నాను. నీవు కూడా అతనితో పాటు వెళ్లు. దండకారణ్యములో ఉండు. ఖరుడు నీవు చెప్పినదల్లా చేస్తూ నిన్ను సేవిస్తుంటాడు. మీకు దండనాధునిగా దూషణుని పంపుతున్నాను. 14,000 సేనలతో మీరు దండకారణ్యము లో నిశ్చింతగా ఉండండి."అని చెప్పాడు రావణుడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఆ మాటలతో శూర్పణఖ శాంతించింది. ఖరుని తోపాటు దండకారణ్యమునకు వచ్చింది. ఖరుడు దండకారణ్యములో తన స్థావరమును నెలకొల్పాడు. శూర్పణఖ కూడా ఖరునితోపాటు దండకారణ్యములో నివసించసాగింది.

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము ఇరువది నాలుగవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

## ఉత్తరకాండము

## ఇరువది ఐదవ సర్గ.

రావణుడు తన సోదరి శూర్పణఖను దండకారణ్యమునకు పంపిన తరువాత కొంచెం ఊరట చెందాడు. ఒక నాడు రావణుడు తన అనుచరులతో లంకకు పరిసరప్రాంతములలో ఉన్న నికుంభినీ వనమునకు వెళ్లాడు. ఆ వనములోనే నికుంభినీ దేవి ఆలయము ఉంది. ఆ వనములో ఒక మహాయజ్ఞము జరుగుతూ ఉండటం గమనించాడు. వేలకొలది ఊపస్తంభములకు రకరకాల జంతువులు కట్టబడి ఉన్నాయి. రావణుని కుమారుడు ఇంద్రజిత్తు ఆ మహాయజ్ఞము చేస్తున్నాడు. మేఘనాధుడు పులి చర్మము కట్టుకొని ఉన్నాడు. ఒక చేతిలో దండము, మరొక చేతిలో కమండలము ధరించి, శిఖను ముడి వేసుకొని మునివృత్తిలో ఉన్నాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

కుమారుడు మేఘనాధుని చూచి రావణుడు ఆనందంతో అతనిని కౌగలించుకున్నాడు. "కుమారా మేఘనాధా! ఏమిటిది? ఏమి యాగము తలపెట్టావు" అని అడిగాడు. అప్పుడు మేఘనాధుడు యాగదీక్షలో మౌనవ్రతంలో ఉన్నాడు. మాట్లాడితే దీక్షా భంగం అవుతుందని, యజ్ఞమును చేయించుచున్న శుక్రుడు రావణునితో ఇలా అన్నాడు.

"రాక్షస రాజా! నీకుమారుడు మేఘనాధుడు ఇప్పటికి ఏడు యజ్ఞములు పూర్తిచేసాడు. అశ్వమేధము, రాజసూయము, గోమేధము, వైష్ణవము అనే యజ్ఞములను కూడా పూర్తి చేసాడు. ఇంద్రజిత్తు మహేశ్వరము అనే యజ్ఞమును చేయగానే శివుడువచ్చి కుమారునికి కోరిన వరములను ప్రసాదించాడు. నీ కుమారుడు మేఘనాధుడు మహేశ్వరుని వద్ద నుండి నేలమీదకానీ, ఆకాశములో గానీ తన ఇష్టం వచ్చినట్టు సంచరించే ఒక దివ్య రథమును, కావాలనుకున్నప్పుడు గాడాంధకారమును సృష్టించే తామసి అనే మాయను పొందాడు. లంకేశ్వరా! యుద్ధములో ఈమాయను ప్రయోగిస్తే దేవతలు గానీ అసురులు గానీ, ఇంద్రజిత్తు ఎక్కడ ఉన్నాడో ఎవరూ తెలుసుకోలేరు. కాని అతని బాణములు వారిని చంపుతాయి. అదీకాకుండా ఇంద్రజిత్తు మహేశ్వరుని వద్దనుండి అక్షయ తూణీరమును, దివ్యము, ధృఢము అయిన ధనుస్సును, దివ్యాస్త్రములను పొందాడు. ఈ రోజుతో అన్ని యజ్ఞములు పరిసమాప్తి అయ్యాయి. ఈ రోజు కుమారుడు తమరి దర్శనము చేయవలెనని ఉవ్విళ్లూరు తున్నాడు. తమరే వచ్చారు. కుమారుని ఆశీర్వదించండి." అనిఅన్నాడు శుక్రుడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

శుక్రుడు చెప్పినది అంతా సావధానంగా విన్న రావణుడు ఇలా అన్నాడు. "మీరు చేసిన పని ఏమీ బాగాలేదు. దేవతలు, ఇంద్రుడు, దిక్పాలకులు, మనకు శత్రువులు. వారిని పూజించి, వారికి హవిర్భాగము లను సమర్పించి, వారి వలన వరాలు పొందడం ఏమీ బాగాలేదు. సరే. జరిగింది ఏదో జరిగిపోయింది. ఇంక ఈ యజ్ఞయాగములు ఆపండి. మన మందిరములకు పోదాము రండి." అనిఅన్నాడు రావణుడు.

తరువాత విభీషణుడు, ఇంద్రజిత్తు, రావణుడు తమ తమ మందిరములకు వెళ్లారు. విభీషణుడు రావణుడు అపహరించి తెచ్చిన కన్యలను చూచాడు. రావణుని చూచి ఇలా అన్నాడు. "రాక్షసేంద్రా! నీవు ఎంతో కీర్తి ప్రతిష్టలను సంపాదించావు. ఈ కన్యలను అపహరించి తెచ్చి నీవు సంపాదించిన కీర్తిని నాశనం చేసుకున్నావు. నీకు అన్నీ తెలుసు. కానీ ఏమీ తెలియని వాడి వలె నీ తోటి ప్రాణులను యుద్ధం పేరుతో నిర్దాక్షిణ్యంగా హింసిస్తున్నావు. నీవు ఈ కన్యలను అపహరించి తెచ్చి వీరి తల్లి తండ్రుల మనస్సులను క్షోభపెట్టావు. ఇక్కడ మధువు అనే వాడు కుంభీనసిని అపహరించి నిన్ను క్షోభకు గురిచేసాడు. అది ఆలోచించు. ఎవరు చేసిన పాపం వారిని కట్టికుడుపుతుంది కదా!" అని అన్నాడు విభీషణుడు.

ఉలిక్కిపడ్డాడు రావణుడు. "ఎవడు వాడు? ఆ మధువు ఎవడు? మన కుంభీనసిని ఎందుకు అపహరించాడు? వాడికి ఎంత ధైర్యం?" అని కోపంతో ఊగిపోయాడు రావణుడు. అంతే కోపంతో విభీషణుడు రావణునితో ఇలా అన్నాడు. "నీవు చేసినపాపపు పనులకు ఫలితం వెంటనే లభించింది కదా! నీవు ఈ కన్యలను అపహరిస్తే, నీ

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

వాళ్లను మరొకడు అపహరించాడు. మన తాతగారు అయిన సుమాలికి అన్న మాల్యవంతుడు. ఆయన మనుమరాలే కుంభీనసి. అంటే మనకు సోదరీ సమానురాలు. మన తల్లి సోదరి అనల ఉంది కదా. ఆ అనల కుమార్తె ఈ కుంభీనసి. ఈమె మనకందరికీ చెల్లెలు. మేఘనాధుడు యజ్ఞము చేస్తున్నాడు. నేను తపస్సు చేసుకుంటున్నాను. కుంభకర్ణుడు దీర్ఘనిద్రలో ఉన్నాడు.  ఆ సమయంలో మధువు అనే రాక్షసుడు, నీ అంత:పురములో ఉన్న  కుంభీనసిని అపహరించి బలాత్కారంగా  తీసుకొని వెళ్లాడు. తరువాత మాకు ఈవిషయం తెలిసింది. కాని మేము ఆ మధువును చంపలేదు. ఎందుకంటే ఏ నాటికైనా మనము కుంభీనసికి వివాహము చెయ్యాలి కదా! ఈ విధంగా రాక్షస వివాహము జరిగింది అనుకున్నాము. కాని నీవు చేసిన దుష్కార్యమునకు ఫలితము ఇప్పుడు అనుభవము లోకి వచ్చింది అని తెలుసుకో! నీవు మరొకరి కన్యలను అపహరిస్తే, మరొకడు  మన కన్యను అపహరించాడు."అని అన్నాడు విభీషణుడు.

విభీషణుడి మాటలు విన్న రావణుడు కోపంతో ఊగిపోయాడు. వెంటనే రథం సిద్ధం చేయమన్నాడు. సైన్యాన్ని యుద్ధానికి సర్వసన్నద్ధం కమ్మన్నాడు. అందరినీ ఆయుధములు ధరించి వాహనములు ఎక్కమన్నాడు. "అందరూ యుద్ధానికి సన్నద్ధం కండి. మనము మధువు అనే రాక్షసుని మీదికి యుద్ధానికి  వెళు తున్నాము. ఆ రాక్షసుని చంపి మనము దేవలోకము మీదికి యుద్ధము నకు వెళ్లాలి. దేవలోకమును జయించాలి." అని అన్నాడు రావణుడు.

రావణుడు నాలుగు వేల అక్షౌహిణీల సైన్యంతో యుద్ధమునకు బయలుదేరాడు. ఇంద్రజిత్తు ముందు వెళుతున్నాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

రావణుడు మధ్యలో ఉన్నాడు. కుంభకర్ణుడు ఆఖరున ఉన్నాడు. వారి చుట్టు సైన్యము ఉంది. లంకను సంరక్షిస్తూ విభీషణుడు లంకలో ఉన్నాడు.

రాక్షససేన గుర్రములు, ఒంటెలు, గాడిదలు, ఎక్కి వెళ్లారు. దేవతలతో విరోధము సాగిస్తున్న దైత్యులు కూడా ఇదే సందని రాక్షస సేనలతో కలిసి దేవతల మీద పగ తీర్చుకోడానికి వెళ్లారు. రావణుడు తన సైన్యములతో మధువు అనే రాక్షసులు నివసించే నగరానికి వెళ్లాడు. అక్కడు మధువు లేడు. కానీ కుంభీనసి ఉంది. తన అన్న రావణుని చూచి కుంభీనసి అతని పాదములకు నమస్కరించింది.

"సోదరీ! భపడకు నేను వచ్చాను. నీకేమీ భయం లేదు." అని అన్నాడు రావణుడు.  అప్పుడు కుంభీనసి రావణునితో ఇలా అంది. "మధువు నా భర్త. మేము రాక్షస వివాహం చేసుకున్నాము.  నీకు నా మీద ప్రేమ అభి మానము ఉంటే నా భర్తను చంపవద్దు. ఎందుకంటే స్త్రీకి వైధవ్యమును మించిన శిక్ష మరొకటి లేదు. ఆ శిక్ష నాకు విధించవద్దు. నన్ను భయపడవద్దు అని అన్నావు కదా! నా భర్తను చంపి నన్ను భయభ్రాంతురాలిని చేయవద్దు." అని వేడుకుంది కుంభీనసి.

ఆమె మాటలకు సంతోషించాడు రావణుడు. "సోదరీ! నీ భర్త మధువు ఎక్కడ? నీ మాటలు విన్న తరువాత అతనిని చంపాలి అన్న ఆలోచన విరమించుకున్నాను. ఇప్పుడు నేను నీ భర్త మధువుతో కలిసి దేవలోకముమీదికి దండయాత్రకు వెళుతాను." అని అన్నాడు. రావణుని మాటలకు కుంభీనసి ఎంతో సంతోషించింది. లోపల

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

నిద్రపోతున్న తన భర్త మధువును నిద్ర లేపింది.

"నాథా! నా అన్న రావణుడు సపరివారంగా నిన్ను చూడటానికి వచ్చాడు. దేవతల మీదికి యుద్ధమునకు వెళ్లడానికి నీ సాయం కోరుతున్నాడు. నీవు నా అన్న రావణునికి నీ సైన్యసాయము అందించు. మన మేలుకోరేవారికి సాయం చెయ్యడం మన ధర్మం కదా!" అని చెప్పింది కుంభీనసి.

ఆ మాటలు విన్న మధువు వెంటనే రావణుని వద్దకు వచ్చాడు. రావణునికి అతిథి సత్కారాలు చేసాడు. రావణుడు ఆ రాత్రికి మధువు దగ్గరే ఉన్నాడు. మరునాడు రావణుడు, మధువు తో సహా కుబేరుని నివాసమైన కైలాసమునకు వెళ్లాడు. అక్కడ తన సైన్యమును నిలిపాడు.

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము ఇరువది ఐదవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

## ఉత్తరకాండము

## ఇరువది ఆరవ సర్గ.

ఆ రోజు సూర్యాస్తమయం కావడం వలన రావణుడు ఆ రోజు కైలాస పర్వతము మీద విశ్రమించాడు. రావణుడు కైలాస పర్వతము మీది అందాలను తనివిదీరా ఆస్వాదిస్తున్నాడు. ఆ పర్వతము మీద ఉన్న వన ప్రాంతములలో తిరుగుతున్నాడు రావణుడు. ఆ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వనములలో కిన్నరులు తమ ప్రియురాళ్లతో కలిసి క్రీడిస్తున్నారు. హాయిగా గానమాధుర్యాన్ని ఆనందిస్తున్నారు. విద్యాధరులు తమ తమ చెలులతో హాయిగా విహరిస్తున్నారు. ఇక్కడ ఇలా ఉంటే కుబేరుని మందిరములో నుండి అప్సరసలు ఆలపిస్తున్న మధుర గానం తెరలు తెరలుగా గాలిలో తేలియాడుతూ ఉంది. విరబూసిన పూవులనుండి వస్తున్న సువాసనలు ఆ ప్రాంతమునంతా తమ సుగంధంతో నింపుతున్నాయి. ఈ వాతావరణం రావణునికి కామోద్రేకం కలిగించింది. దానికి తోడు చంద్రుడు తన చల్లని వెన్నెలతో ఆ కామోద్రేకాన్ని రెట్టింపుచేస్తున్నాడు. ఆ కామోద్రేకాన్ని తట్టుకోలేక రావణుడు మాటి మాటికీ నిట్టూరుస్తున్నాడు.

ఇంతలో రంభ అక్కడికి వచ్చింది. రంభ సహజంగా అందమైన అప్సరస. దానికితోడు తన అందం ఇనుమడించేటట్టు అలంకరించుకుంది. ఆమె ముఖం చంద్ర బింబము మాదిరి వెలిగిపోతూ ఉంది. రంభ అలా వెళ్లడం చూచాడు రావణుడు. కామంతో దహించుకుపోతున్నాడు. ఆమె మీద మరులు గొన్నాడు. తనకు అడ్డు ఏముంది అని అనుకున్నాడు. వెంటనే వెళ్లి రంభ చెయ్యి పట్టుకున్నాడు. చిరు నవ్వు నవ్వుతూ ఇలా అన్నాడు.

“ఓ అందాలరాసీ!అపరంజి బొమ్మా! నీవు ఎవరు? ఎక్కడికి వెళుతున్నావు? ఎవరిని కామభోగములలో తేల్చడానికి వెళుతున్నావు. నీ అధరామృతమును గ్రోలబోవు అదృష్టవంతుడు ఎవరు? నీ బాహు పంజరములో చిక్కి సొక్కిసోలిపోవు అదృష్టవంతుడు ఎవరు? వాడు ఇంద్రుడా? విష్ణువా! అశ్వినులా! వారు ఎవరైనా నా కన్నా గొప్పవారు కాదు. నా కంటపడ్డ వనిత నన్ను దాటిపోలేదు. అది నియమము.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఎందుకంటే నేను ఈ మూడులోకములకు ప్రభువును.  నన్ను ఎదిరించగలవాడు మూడులోకములలో లేడు. అటువంటి రావణుడు నీ ముందు మోకరిల్లి అడుగుతున్నాడు. నన్ను కరుణించు. నా దానివికా! నన్ను సురభోగములలో తేలియాడించు."అని దీనంగా అడిగాడు రావణుడు.

ఆ మాటలు విన్న రంభ గజగజవణికిపోయింది. "రాక్షసరాజా! మీరు నాకు పూజ్యులు. మీరు ఇలా మాట్లాడటం తగదు. నన్ను మన్నించండి. వరుసకు నేను మీకు కోడలు అవుతాను. అంటే మీ కుమార్తెతో సమానము కదా! ఎవరైనా నా వంక చూస్తే నన్ను అవమానిస్తే, మీరు రక్షించవలసినది పోనిచ్చి,  మీరే ఇలా పలకడం భావ్యం కాదు." అని వేడుకుంది రంభ.

ఆమె మాటలకు రావణుడు ఇలా సమాధానం చెప్పాడు. "ఏమిటీ నీవు నా కోడలివా! నాకు ఉన్న ఏ కుమారుని భార్యవు నీవు? నా కుమారునికి భార్యవు అయితే కదా నీవు నాకు కోడలు కావడానికి!" అని నిర్లక్ష్యంగా బదులు చెప్పాడు.

"నిజం రాక్షసేంద్రా! నేను నీ కోడలినే! కుబేరుడు నీకు స్వయానా సోదరుడు. కుబేరుని కుమారుడు నలకూబరుడు. నేను నలకూబరునితో సంబంధము కలిగి ఉన్నాను.  నీ సోదరుడు కుబేరునికి కోడలు అయితే నీకుకూడా కోడలినేకదా! నలకూబరుడు సామాన్యుడు కాడు. అతడు సత్వగుణములో బ్రాహ్మణుడు. కోపం వస్తే అగ్నిహోత్రుడు. నేను చక్కగా అలంకరించుకొని నలకూబరుని వద్దకు వెళుతున్నాను. నేను నల కూబరుడు ఒకరిని ఒకరం

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ప్రేమించుకుంటున్నాము.  నన్ను వెళ్లనివ్వండి. నా ప్రియుడు నా కోసం ఎదురుచూస్తుంటాడు. ఓ రాక్షసేంద్రా! మీరు మమ్ములను పాలించువారు. మేము మీ చేత పాలింపబడుతున్నాము. మా యొక్క యోగక్షేమములు మీరు చూడాలి. మీరే మమ్ములను బాధిస్తే మేము ఎవరికి చెప్పుకోవాలి. దయచేసి నన్ను విడిచిపెట్టండి.” అని ప్రార్థించింది రంభ.

ఆ మాటలకు రావణుడు నవ్వి ఇలా అన్నాడు. “నాకు ఈ వరుసలు తెలియవు. నీవు నా కుమారుని భార్యవు కావు. అందుకని నీవు నా కోడలివి కావు. నీవు అప్సరసవు. నీకు ఒక భర్త అంటూ ఉండడు. ఇదిదేవలోకములో ఆచారము. కాబట్టి నీవు అందరిదానవు. కాబట్టి నాకు లొంగి పో” అంటూ రావణుడు రంభను బలవంతంగా పట్టుకొని పక్కనే ఉన్న రాతి పలక మీదికి నెట్టాడు. తను కూడా ఆమె మీద పడ్డాడు. రంభను బలవంతంగా అనుభవించాడు.

రంభ విడిపించుకొని పరుగెత్తుతూ నలకూబరుని వద్దకు వెళ్లింది. ఆయన పాదముల మీద పడి ఏడుస్తూ ఉంది. ఇది చూచిన నలకూబరుడు ఆమెను లేవనెత్తి అనునయించాడు. “రంభా! ఏమయింది? ఎందుకు ఏడుస్తున్నావు? కారణమేమి?” అని అడిగాడు. రంభ నలకూబరునితో తనకూ రావణునికి మధ్య జరిగిన విషయం అంతా సవిస్తరంగా చెప్పింది.

“దేవా! తమకు రావణుడు తెలుసు కదా! ఆయన దేవలోకము వెళుతూ తన సేనలతో ఈ రాత్రికి ఇక్కడ విడిది చేసాడు. నేను తన వద్దకు రావడం రావణుడు చూచాడు. నన్ను అడ్డగించాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

నేను తమరి కోడలిని అని చెప్పినా వినలేదు. నన్ను బలాత్కరించాడు. రావణుని బలము ముందు నేను అశక్తురాలను అయ్యాను. రావణునికి లొంగిపోయాను. ఎలాగో తప్పించుకొని తమరి వద్దకు వచ్చాను."అని చెప్పింది రంభ.

నలకూబరుడు రంభ చెప్పినది అంతా శాంతంగా విన్నాడు. కొంచెం సేపు ధ్యానముద్రలో ఉన్నాడు. చేతిలోకి నీళ్లు తీసుకున్నాడు. రావణునికి భయంకరమైన శాపం ఇచ్చాడు. "రంభా! రావణుడు నిన్ను బలాత్కరించాడు. అవమానించాడు. ఈ రోజు నుండి రావణుడు తనను ఇష్టపడని ఏ స్త్రీని పొందలేడు. తను అంటే ఇష్టపడని స్త్రీని రావణుడు బలాత్కరిస్తే, అతని తల ఏడు ముక్కలు అవుతుంది. ఇదే నా శాపము." అని శాపజలమును వదిలిపెట్టాడు.

ఈ వార్త విన్న దేవతలు, బ్రహ్మ దేవుడు ఎంతో సంతోషించారు. లోకంలో ఉన్న స్త్రీలందరూ రావణుని బారి నుండి రక్షింపబడ్డారు అని ఆనందంతో పొంగిపోయారు. ఈ శాపం విషయం రావణునికి తెలిసింది. అప్పటి నుండి రావణుడు తను అంటే ఇష్టం లేని స్త్రీని తాకడం లేదు. తన ధనము, భోగభాగ్యములు ఎరగా చూపించి, వారిని లొంగదీసుకొని తనంటే ఇష్టం కలుగచేసుకొని, తరువాత అనుభవించసాగాడు. రావణుడు అపహరించి తెచ్చిన స్త్రీలందరూ ఈ శాపము విషయం తెలిసి చాలా ఆనందించారు. తమకు రక్షణ లభించింది అని నిర్భయంగా ఉన్నారు.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము ఇరువది ఆరవ సర్గ సంపూర్ణము

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తరకాండము

## ఇరువది ఏడవ సర్గ.

ఒకరోజు కైలాసంలో విడిది చేసిన దానికి ఫలితం అనుభవించాడు రావణుడు. మరునాడు తన సైన్యములతో ఇంద్రలోకము వెళ్లాడు. నలుపక్కల నుండి దేవలోకమును ముట్టడించాడు. రావణుడు ఇంద్రలోకమును ముట్టడించిన సంగతి తెలుసుకున్నాడు ఇంద్రుడు. వెంటనే దేవతలను, ఆదిత్యులను, వసువులను, రుద్రులను, సాధ్యులను, మరుత్తులను సమావేశ పరిచాడు.

"రావణుడు దేవలోకము మీద యుద్ధం ప్రకటించాడు. మీరంతా రావణునితో యుద్ధానికి సిద్ధం కండి." అని ఆదేశించాడు. దేవతాగణములన్నీ రావణునితో యుద్ధానికి సిద్ధం అయ్యారు. రావణునితో యుద్ధం అంటేనే ఇంద్రుడికి భయం, వణుకు పుట్టింది. వెంటనే విష్ణువు దగ్గరకు వెళ్లాడు. "ఓ విష్ణూ! రాక్షస రాజు రావణుడు దేవలోకము మీదికి యుద్ధానికి వచ్చాడు. ఇప్పుడు ఏమి చెయ్యమంటారు? ఈ రావణుడు బ్రహ్మ ఇచ్చిన వరముల చేత విర్రవీగుతున్నాడు. రావణుని చంపితే బ్రహ్మ వరం వృధా అవుతుంది. చంపక పోతే మమ్ములను చంపుతున్నాడు. ఇప్పుడు ఏమి చెయ్యాలి. కాబట్టి మీరు మాకు సాయం చెయ్యాలి." అని ప్రార్థించాడు ఇంద్రుడు.

అప్పుడు విష్ణువు ఇంద్రునితో ఇలా అన్నాడు. "ఇంద్రా! భయపడకు. నేను చెప్పినట్టు చెయ్యి. నీవు చెప్పినట్టు ఇతడు వరబలముతో విర్రవీగుతున్నాడు. ఇతనిని జయించడం కష్టం. సురలు,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అసురులు ఎవరూ ఇతనిని చంపలేరు. ఇప్పుడు నేను రావణునితో యుద్ధం చేస్తే అతనిని చంపక తప్పదు. అప్పుడు బ్రహ్మ వరం వృధా అవుతుంది. అందుకని ఇప్పుడు నేను రావణునితో యుద్ధం చేయను. రావణుని చంపను. నేను రావణుని చంపుతాను కాని ఇప్పుడు కాదు. తగిన సమయం చూచి రావణుని చంపుతాను. ఇది సత్యము. నీవు నిశ్చింతగా ఉండు. ప్రస్తుతము నీవు దేవసేనలతో రావణుని ఎదుర్కొని యుద్ధం చెయ్యి." అని ఆదేశించాడు విష్ణువు.

విష్ణువు ఆదేశము మేరకు ఇంద్రుడు, మరుత్తులు, దేవతలు, అశ్వినులు, తమ తమ సేనలతో రావణునితో యుద్ధానికి సన్నద్ధం అయ్యారు. రావణుడు తన రాక్షససేనలతో దేవలోకమును చుట్టుముట్టాడు. దేవతలకు రాక్షసులకు ఘోరయుద్ధము జరిగింది. రావణుని పక్షాన మారీచుడు, ప్రహస్తుడు, మహాపార్శ్వుడు, మహోదరుడు, అకంపనుడు, నికుంభుడు, శుకుడు, సారణుడు, సంహ్రాదుడు, ధూమకేతువు, మహాదంష్ట్రుడు ఘటోదరుడు, జంబుమాలి, మహాహ్రాదుడు, విరూపాక్షుడు, సుప్తఘ్నుడు, యజ్ఞకోపుడు, దుర్ముఖుడు, దూషణుడు, ఖరుడు, త్రిశిరస్సు, కరవీరుడు, సూర్యశత్రు, మహాకాయుడు, అతికాయుడు, దేవాంతకుడు, నరాంతకుడు, మొదలగు రాక్షస వీరులు రావణుని పక్షాన దేవతలతో యుద్ధం చేస్తున్నారు. రాక్షస వీరులందరికీ సుమాలి నాయకత్వం వహించాడు.

రాక్షస సేనలు దేవ సేనలను చెదరగొడుతున్నాయి. రాక్షసుల ధాటికి తాళలేక దేవ సేనలు పారిపోతున్నాయి. ఇది చూచిన అష్టమ వసువు అయిన సావిత్రుడు యుద్ధభూమిలో ప్రవేశించాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సావిత్రునికి సాయంగా పూషుడు, త్వష్ట, అనే ఆదిత్యులు కూడా రణభూమిలో ప్రవేశించారు. దేవతా గణములకు రాక్షస సేనలకు పోరుఘోరంగా సాగుతూ ఉంది. రాక్షసులు తమ వద్ద ఉన్న ఆయుధములను వర్షం కురిసినట్టు దేవతల మీద కురిపించసాగారు. దేవతలు కూడా రాక్షసుల ఆయుధములను తిప్పి కొట్టి, రాక్షసులను తమ ఆయుధములతో సంహరించసాగారు.

ఇది చూచినసుమాలి దేవతాసైన్యముల మీద విరుచుకుపడ్డాడు. దేవతా సైన్యమును ఊచకోతకోస్తున్నాడు. సుమాలికి ఎదురు పడే ధైర్యం ఎవరికీ లేకపోయింది. దేవతా సేనలు పారిపోవడం చూచాడు అష్టమ వసువు సావిత్రుడు. వెంటనే తన సేనలతో పోయి సుమాలిని ఎదుర్కొన్నాడు. సావిత్రుడు సుమాలి మధ్య ఘోరమైన యుద్ధం జరిగింది. అష్టమ వసువు సావిత్రుడు సుమాలి ఎక్కిన రథమును విరిచాడు. సుమాలి మీదికి విసరడానికి ఒక గదను తీసుకున్నాడు సావిత్రుడు. యమ దండముతో సమానమైన ఆ గదతో సుమాలి తలమీద మోదాడు. ఆ దెబ్బకు సుమాలి నుగ్గు నుగ్గు అయ్యాడు. ఆ గదాఘాతానికి సుమాలి తల  గానీ,  ఎముకలు గానీ, మాంసము గానీ మచ్చుకన్నా కనపడలేదు. బూడిద మాత్రం మిగిలింది. సుమాలి మరణించడం చూచి రాక్షసులు తలొకదిక్కు పారిపోయారు.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము  ఇరువది ఏడవ సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

# ఉత్తరకాండము

## ఇరువది ఎనిమిదవ సర్గ.

సుమాలి చావడం, రాక్షససేనలు పారి పోవడం చూచిన రావణకుమారుడు మేఘనాధుడు కోపంతో రగిలిపోయాడు. రాక్షస సేనలను వెనక్కు రప్పించాడు. తన రథాన్ని ఎక్కాడు. దేవతా సైన్యముల వంకకు వెళ్లాడు. మేఘనాధుని చూచి దేవతా సేనలు పారిపోయాయి. మేఘనాధునితో యుద్ధం చేయడానికి ఎవ్వరూ లేరు. అప్పుడు దేవేంద్రుడు దేవతా సేనలను చూచి ఇలా అన్నాడు. “దేవత లారా! భయపడకండి. నా కుమారుడు జయంతుడు, మేఘనాధుని ఎదుర్కోడానికి యుద్ధరంగానికి వస్తున్నాడు. యుద్ధరంగానికి తిరిగిరండి.” అని దేవేంద్రుడు దేవసేనలను వెనక్కు రప్పించడానికి ప్రయత్నిస్తున్నాడు.

ఇంతలో ఇంద్రుని కుమారుడు జయంతుడు రణరంగానికి ఒక దివ్యమైన రథం మీద వచ్చాడు. జయంతుని చూడగానే దేవ సేనలలో ఉత్సాహం రెట్టింపు అయింది. అందరూ రణభూమికి తిరిగి వచ్చారు. రాక్షస సేనల మీద విరుచుకుపడ్డారు. తమ వద్ద ఉన్న ఆయుధములను మేఘనాధుని మీద రాక్షస వీరుల మీద ఎడతెరిపి లేకుండా ప్రయోగించారు. దేవతలకు రాక్షసులకు, జయంతుడు మేఘనాధుని నాయకత్వంలో ఘోరయుద్ధం జరిగింది. జయంతునికి సారథి, ఇంద్రుని సారథి అయిన మాతలి కుమారుడు గోముఖుడు. మేఘ నాధుడు గోముఖుని మీద వాడి అయిన బాణములను ప్రయోగించాడు. ఇంతలో జయంతుడు మేఘనాధుని సారథిని తన బాణములతో కొట్టాడు. మేఘనాధుడు జయంతుని తన బాణములతో

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కొట్టాడు. జయంతుని మీద శరములు వర్షంలా కురిపించాడు. అంతే కాదు వేలకొలది వాడి అయిన బాణములను దేవ సేనల మీద ప్రయోగించాడు మేఘనాధుడు.

ఆ ప్రకారంగా మేఘనాధుడు దేవ సేనలను చంపుతుంటే లోకములు అట్టుడికిపోయాయి. మేఘనాధుని పరాక్రమానికి దేవతా సైన్యము చెల్లాచెదరు అయిపోయింది. దేవలోకం అంతా చీకట్లు ఆవరించాయి. ఎవరు ఎవరో తెలియడం లేదు. దేవతలు, రాక్షసులు తమను తామే కొట్టుకుంటూ చంపుకుంటున్నారు. మరి కొందరు ఆ గందరగోళం తట్టుకోలేక పారిపోయారు. జయంతునికి ఏమన్నా అపకారం జరుగుతుందేమో అని పులోమ అనే దైత్యుడు జయంతుని దూరంగా తీసుకొని పోయాడు. ఆ పులోముడు జయంతుని తల్లి శచీదేవికి తండ్రి. అందుకని పులోముడు మనుమడిని యుద్ధభూమి నుండి దూరంగా తీసుకొని వెళ్లాడు. అక్కడి నుండి సముద్రములో ప్రవేశించాడు.

తమ నాయకుడు జయంతుడు కనపడకపోయేసరికి దేవతా సేనలు జయంతునికి ఏమన్నా కీడు జరిగిందేమో అని భయపడ్డారు. ఇంక తమకు దిక్కులేదని తలొక్క దిక్కుకు పారిపోయారు. మేఘనాధుని సంతోషానికి అంతు లేదు. తన రాక్షస సేనలతో దేవతా సేనలను తరిమి తరిమి కొడుతున్నాడు. తన కుమారుడు యుద్ధభూమి నుండి పారిపోవడం, రాక్షస సేనలు దేవతా సేనలను తరమడం గురించి ఇంద్రుడికి తెలిసింది. ఇంద్రుడు మాతలిని పిలిచి తన రథం సిద్ధం చేయమన్నాడు. వెంటనే మాతలి ఇంద్రుడి రథాన్ని తీసుకొచ్చాడు. ఇంద్రుడి రథం అంటే సామాన్యము

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

కాదు. అది మెరుపులు మెరుస్తూ, ఉరుములతో గర్జిస్తూ భయంకరంగా ఉంది.

(ఇంద్రుడు మేఘములకు అధిపతి. అందుకని ఇంద్రుని రథము ఉరుములు మెరుపులతో నిండి ఉంటుంది అని అర్థము)

దేవతాస్త్రీలు, అప్సరసలు ఇంద్రుని యుద్ధానికి సాగనంపారు. రుద్రులు, వసువులు, ఆదిత్యులు, అశ్వినులు, మరుత్తులు ముందు నడవగా ఇంద్రుడు రావణుని మీదికి యుద్ధానికి బయలుదేరాడు. రావణుడు కూడా విశ్వకర్మ తనకు నిర్మించి ఇచ్చిన రథం ఎక్కాడు. ఆ రథం చుట్టు భయంకరమైన సర్పములు చుట్టుకొని విషజ్వాలలను విరజిమ్ముతున్నాయి. రావణుని చుట్టు రాక్షసులు, దైత్యులు చేరారు. అందరూ దేవతల మీదికి యుద్ధానికి బయలుదేరారు. రావణుడు తన కుమారుడైన మేఘనాధుని పక్కన ఉండమని తానే స్వయంగా ఇంద్రునితో యుద్ధానికి దిగాడు.

దేవతలకు రాక్షసులకు యుద్ధం మొదలయింది. కుంభకర్ణుడు కూడా ఈ యుద్ధములో పాల్గొన్నాడు. వాడికి ఎవరు ఎవరో తెలియడం లేదు. చేతికి ఏది దొరికితే దానితో దేవతా సేనలను, రాక్షస సేనలను ఇద్దరినీ చావబాదుతున్నాడు కుంభకర్ణుడు. భయంకారాకారులైన రుద్రులు కుంభకర్ణుని చుట్టుముట్టారు. తమ ఆయుధములతో కుంభకర్ణుని ఊపిరిసలపకుండా కొట్టారు రుద్రులు. కుంభకర్ణుని శరీరం నిండా ఆయుధములు గుచ్చుకున్నాయి. రక్తం ధారలుగా కారుతూ ఉంది. రుద్రులకు మరుత్తులు తోడయ్యారు. రుద్రులు మరుత్తులు కలిసి రాక్షస సేనలను తరిమి తరిమి కొట్టారు. రాక్షసులకు చేతులు కాళ్లు తలలు తెగి పోగా నేల మీద పడి గిలా గిలా కొట్టుకుంటున్నారు. కొంతమంది రాక్షసులు పారిపోయారు. మరి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కొంతమంది ప్రాణాలకు తెగించి యుద్ధం చేస్తూ రుద్రులచేతిలో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. యుద్ధభూమి అంతా రాక్షసుల శవాలతో, వారి శరీరముల నుండి కారుతున్న రక్తంతో నిండిపోయింది.

ఇది చూచిన రావణుడు కోపంతో మండి పడ్డాడు. దేవతాసైన్యములో ప్రవేశించి వారిని ఛిన్నాభిన్నం చేసాడు. అలా దేవతలను చంపుతూ ఇంద్రుడి మీదికి వెళ్లాడు రావణుడు. ఇంద్రుడు కూడా తన ధనుస్సును ఎక్కుపెట్టి ధనుష్టంకారము చేస్తూ రావణుని ఎదుర్కొన్నాడు. రావణుని తలలకు గురిపెట్టి బాణములను ప్రయోగిస్తున్నాడు ఇంద్రుడు. దానికి ప్రతిగా రావణుడు తన ధనుస్సు ఎక్కుపెట్టి ఇంద్రుని తన బాణవర్షములో ముంచెత్తాడు. ఇంద్రుడు, రావణుడు ఒకరి మీద ఒకరు బాణములను వర్షంలా కురిపిస్తుంటే ఆ బాణముల ధాటికి చీకట్లుకమ్ముకున్నాయి. ఎవరికీ ఏమీ కనిపించడం లేదు.

శ్రీమద్రామాయణము
ఉత్తర కాండము ఇరవై ఎనిమిదవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తర కాండము

## ఇరవై తొమ్మిదవ సర్గ.

దేవ లోకము అంతా చీకట్లు ముసురుకున్నాయి. ఎవరికి ఎవరూ కనపడటం లేదు. దేవతలు రాక్షసులు వారిని వారే చంపుకుంటున్నారు. దేవతల సైన్యము రాక్షససైన్యములో 90 వంతులు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నాశనం చేసారు. రాక్షస సైన్యములో పదవ వంతు మాత్రమే మిగిలి ఉంది. మూర్ఖులైన రాక్షసులు తమను తామె చంపుకోవడం వల్ల వారికి బాగా నష్టం కలిగింది. ఆ చీకట్లు ఇంద్రుని, మేఘనాధుని, రావణుని ఏమీచేయలేకపోయాయి.

తన సైన్యము అంతా నాశనం కావడం చూచాడు రావణుడు. కోపోద్రేకంతో సింహనాదం చేసాడు. తన సారథిని చూచి "ఈ రోజు దేవతా సైన్యమును నాశనం చేసి కాని నేను వదలను. ఈ రోజు నా చేతిలో ఇంద్రుడు, కుబేరుడు, వరుణుడు, యముడు చావడం తథ్యం. దేవతలను సర్వనాశనం చేస్తాను. నన్ను ఆ దేవతా సైన్యము మధ్యకు తీసుకొని వెళ్లు. ఆ దేవతా సైన్యమును చూచి నీవు ఏ మాత్రం భయపడవద్దు. మన రథము ఎల్లప్పుడూ దేవతా సైనికుల మధ్యనే ఉండాలి." అని ఆజ్ఞాపించాడు.

రావణుని ఆజ్ఞ మేరకు సారథి రావణుని రథమును దేవసేనల మధ్యకు వాయు వేగంతో తీసుకొని వెళ్లాడు. రావణుడు కోపంతో తమ మీదికి వస్తున్నాడని గ్రహించిన ఇంద్రుడు దేవతలతో ఇలా అన్నాడు. "రావణుడు ఇటే వస్తున్నాడు. మనము రావణుని బతికి ఉండగానే పట్టుకొని బంధించాలి. కాని రావణుడు మహాబలవంతుడు. ఓ పట్టాన చిక్కడు. మనం చాలా జాగ్రత్తగా బంధించాలి. ఎందుకంటే రావణునికి బ్రహ్మ ఇచ్చిన వరాల కారణంగా, రావణుని మనం ఎటూ చంపలేము. కనీసం ప్రాణాలతో బంధిస్తాము. మీరందరూ సిద్ధంగా ఉండండి. ఈ రోజు మనము ఎలాగైనా రావణుని బంధించాలి." అని పలికాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

దేవేంద్రుడు మాత్రం రావణునితో యుద్ధం చేయలేదు. మరొక పక్కకు పోయి ఇతర రాక్షస వీరులతో యుద్ధం చేస్తున్నాడు. రావణుడు ఉత్తర దిక్కున యుద్ధం చేస్తుంటే, ఇంద్రుడు దక్షిణ దిక్కున ఉండి యుద్ధం చేస్తున్నాడు. రావణుడు దేవతా సైన్యములోకి చొచ్చుకొని పోతూ తన బాణములతో దేవతలను హతమారుస్తున్నాడు. తన సేనలు తగ్గిపోవడం గమనించాడు ఇంద్రుడు. వెనుకగా వచ్చి రావణుని పక్కదోవ పట్టించాడు. అదను చూచి రావణుని బంధించాలని పథకం వన్నాడు. రాక్షసులు ఇది పసి కట్టి అయ్యో లంకేశ్వరుని బంధిస్తున్నారు అని పెద్దగా అరుస్తున్నారు.

ఆ అరుపులు విన్న మేఘనాధుడు రావణుని రక్షణ కొరకు దేవతా సైన్యములో ప్రవేశించాడు. మేఘనాధుడు తనకు శివుని వలన లభించిన మాయా అస్త్రమును ప్రయోగించాడు. ఆ మాయ తెలియని దేవతలు దిక్కుతోచక పారిపోయారు. మేఘనాధుడు ఇంద్రుని మీదికి వెళ్లాడు. మేఘనాధుని మాయవలన మేఘనాధుడు ఇంద్రునికి కనపడటం లేదు. మేఘనాధుడు ఇంద్రుని మీద శరవర్షము కురిపిస్తున్నాడు. శూన్యములోనుండి వచ్చు బాణములను ఇంద్రుడు ఎదుర్కోలేక పోతున్నాడు.

ఇంద్రుడు వెంటనే తన రథమును దిగాడు. ఐరావతము అనే ఏనుగును ఎక్కాడు. మేఘనాధుని కొరకు వెతుకు తున్నాడు. కాని ఆకాశములో తిరుగుతున్న మేఘనాధుడు ఇంద్రునికి కనపడలేదు. మేఘనాధుడు ఆకాశము నుండి ఇంద్రుని మీద బాణ వర్షము కురిపిస్తున్నాడు. కనపడని వాడితో యుద్ధం చేయడం ఇంద్రునికి చాలాకష్టంగా ఉంది. తన బాణాలు అన్నీ వృధా అవుతున్నాయి. కాని

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

మేఘనాధుని బాణాలు తనకు సూటిగా తగులుతున్నాయి. వాటిని తప్పుకోడంలో బాగా అలసిపోయాడు ఇంద్రుడు.

ఇంద్రుడు బాగా అలసిపోయాడు అని తెలుసుకున్నాడు మేఘనాధుడు. తన మాయతో ఇంద్రుని బంధించాడు. తన సైన్యము మధ్యకు తీసుకొని వెళ్లాడు. మేఘనాధుడు తమ నాయకుడు ఇంద్రుడిని బంధించాడు అని తెలుసుకున్న దేవతలు దిగాలుపడి పోయారు. ఏమి జరుగుతుందో ఏమో అని వారిలో వారు మాట్లాడుకుంటున్నారు.

"అసుర మాయలను తిప్పి కొట్టగల దిట్ట ఇంద్రుడు. అటువంటి ఇంద్రుడినే బంధించాడు ఈ మేఘనాధుడు. కానీ మేఘనాధుడు మాత్రం కనపడటం లేదు. ఏం చెయ్యాలో తోచడం లేదు." అని అనుకుంటున్నారు.

ఆదిత్యులు, రుద్రులు, మరుత్తులు, దేవతా గణములు ఒక్కుమ్మడిగా రావణుని మీదికి దూసుకుపోయారు. తమ తమ ఆయుధములతో రావణుని ఎదుర్కొన్నారు. వారి ధాటికి రావణుడు తట్టుకోలేకపోయాడు. రావణుని శరీరం నిండా బాగా దెబ్బలు తగిలాయి. రావణుడు యుద్ధం చేయలేక రథం మీద కూర్చుండిపోయాడు. అది చూచిన మేఘనాధుడు తండ్రి వద్దకు వచ్చాడు.

"తండ్రీ! మీరు ఇంక యుద్ధం చేయనవసరం లేదు. ఇంద్రుడిని నేను బందీగా పట్టుకున్నాను. మనము దేవతల మీద

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

విజయం సాధించాము. మీరు క్షేమంగా ఉండండి. నాకు పరమేశ్వరుడు ప్రసాదించిన మాయాయుద్ధ బలంతో ఇంద్రుడిని బంధించాను. దేవతల దర్పం అణిగిపోయింది. ఇంద్రుడు నీ అధీనంలో ఉన్నాడు. వాడితో నీ ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించు. ఇంక యుద్ధం చాలించు."అని అన్నాడు.

ఇంద్రుని బందీగాపట్టుకున్నాను అని మేఘనాధుడు ప్రకటించగానే యుద్ధం ఆగిపోయింది. దేవసేనలు అన్నీ వెనక్కు మళ్లాయి. మేఘనాధుని మాటలు విన్న రావణుడు ఆనందంతో పొంగిపోయాడు. మేఘనాధునితో ఇలా అన్నాడు. "కుమారా! నీవు ఇంద్రుని బంధించి రాక్షస కుల గౌరవమును, కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపచేసావు. ఇంద్రుడిని జయించడం, బంధించడం సామాన్యమైన విషయం కాదు. నీవు ఇంద్రుని నీ రథము మీద ఎక్కించుకొని, లంకా నగరానికి తీసుకొని వెళ్లు. నేను, మన మంత్రులు, సేనాధి పతులు, రాక్షససైన్యముతో కలిసి నీ వెంటనే లంకా నగరానికి వస్తాము." అని అన్నాడు.

తండ్రి మాట ప్రకారము మేఘనాధుడు ఇంద్రుడిని తీసుకొని లంకానగరము చేరుకున్నాడు.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము ఇరువైతొమ్మిదవ సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

# ఉత్తరకాండము

## ముప్పదియవ సర్గ.

దేవతా గణము లన్నీ పరుగు పరుగున బ్రహ్మ దేవుని వద్దకు వెళ్లాయి. దేవతా గణములందరూ జరిగిన సంగతి అంతా బ్రహ్మదేవునికి చెప్పారు. ప్రస్తుతము ఇంద్రుడు రావణుని వద్ద లంకలో బందీగా ఉన్నాడు అని విన్నవించుకున్నారు. దేవతాగణములను వెంటబెట్టుకొని బ్రహ్మదేవుడు లంకానగరానికి వచ్చాడు. తన పుత్రులతోనూ సోదరులతోనూ కూర్చుని ఉన్న రావణుని చూచాడు. రావణునితోఇలా అన్నాడు.

"కుమారా! రావణా! దేవతలు రాక్షసుల యుద్ధంలో నీ కుమారుడు మేఘనాధుడు తన అసమాన పరాక్రమాన్ని చూచాడు. నాకు చాలా సంతోషం అయింది. అటువంటి పరాక్రమవంతుడు నీకు కుమారుడిగా జన్మించడంతో నీ జన్మధన్యము అయింది. వీరత్వంలో నీ కుమారుడు నిన్ను మించిపోయాడు. నీవు కూడా సామాన్యుడికి కావు. మూడులోకములను జయించావు. త్రిలోకాధిపత్యము పొందుతాను అన్న నీ ప్రతిజ్ఞను నిలబెట్టుకున్నావు. నాకు చాలా సంతోషంగా ఉంది. ముల్లోకములో కెల్లా అత్యంత బలవంతుడు, వీర్యవంతుడు, ఇంద్రునే జయించి బంధించిన నీ కుమారుడు మేఘనాధుడు ఈ రోజు నుండి ఇంద్రజిత్తు అనే పేరుతో ప్రసిద్ధుడు అవుతాడు. అతని సాయముతోనే కదా నీవు దేవతలను జయించగలిగావు.

కాని ఒక్క మాట! ఇంద్రుని బంధించడం ధర్మం కాదు. అతనిని వెంటనే విడిచిపెట్టు. ఇంద్రుని విడిచి పెట్టడానికి దేవతలు నీకు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఏమి ఇవ్వాలో అడుగు." అని అన్నాడు బ్రహ్మ.

ఇంద్రజిత్తు బ్రహ్మదేవునికి నమస్కరించి "దేవా! నేను ఇంద్రుడిని వదిలిపెట్టాలంటే నాకు చావులేకుండా వరం ప్రసాదించు." అని అడిగాడు. దానికి బ్రహ్మదేవుడు ఇలా అన్నాడు. "కుమారా! పుట్టినవాడు చావక తప్పదు. ఇది కాలధర్మము. ఏ ప్రాణి కూడా కలకాలము మరణం లేకుండా జీవించలేదు. మీరే కాదు మానవులకు, జంతువులకు కూడా మరణం లేకుండా జీవించడం దుర్లభం. కాబట్టి నీకు మరణం లేకుండా వరం ప్రసాదించడం కుదరదు." అని చెప్పాడు బ్రహ్మ.

అప్పుడు మేఘనాథుడు ఇలా అన్నాడు. "దేవా! నేను ఇంద్రుడిని విడిచిపెట్టాలంటే నాకు మరొక వరము ప్రసాదించండి. నాకు ఒక దివ్య రథమును ఇవ్వండి. నేను యుద్ధమునకు బయలు దేరే ముందు నాకు విజయము, శత్రువులకు వినాశము కలగడానికి హెూమం చేస్తాను. నేను ఆ హెూమం పూర్తి చేసి కానీ యుద్ధ రంగములో ప్రవేశించను. అప్పుడు ఆ అగ్ని గుండము నుండి ఒక దివ్యమైన రథము నా ముందు ప్రత్యక్షం కావాలి. నేను ఆ రథము ఎక్కి యుద్ధం చేస్తాను. నేను ఆ రథము మీద ఉన్నంత వరకూ నాకు మరణం లేకుండా వరం ప్రసాదించండి. ఏ కారణం చేతనైనా నేను హెూమం పూర్తి కాకుండా యుద్ధరంగంలో ప్రవేశిస్తే, నాకు మరణం రావచ్చు. కనీసం ఈ వరం అన్నా నాకు ఇవ్వండి. లేక పోతే నేను ఇంద్రుడిని విడిచిపెట్టను.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఓ బ్రహ్మదేవా! ఋషులు, మునులు అందరూ తపస్సుచేసి అమరత్వమును కోరుకుంటారు. కాని నేను నా వీరత్వమునుచూపి, నాకు అమరత్వము సిద్ధింపజేయమని కోరుతున్నాను. " అనిఅన్నాడు మేఘనాధుడు.

మేఘనాధుడు కోరిన కోరికకు బ్రహ్మదేవుడు ఎలాంటి అభ్యంతరము చెప్పలేదు. "నీవు కోరిన కోరిక సిద్ధిస్తుంది" అని దీవించాడు. మేఘనాధుడు ఇంద్రుని విడిచిపెట్టాడు. ఇంద్రుని తీసుకొని బ్రహ్మదేవుడు, దేవతాగణములు స్వర్గలోకమునకు వెళ్లిపోయారు."

రామా! మేఘనాధునికి ఇంద్రజిత్తు అనే పేరు ఇలా వచ్చింది." అనిఅగస్త్యుడు రామునికి మేఘనాధునిగురించి వివరించాడు.

అగస్త్యుడు ఇంకా ఇలాచెప్పసాగాడు. "రామా! ఇంద్రుడు స్వర్గలోకము వెళ్లిన  తరువాత అతని ముఖంలో తేజస్సు అంతా తగ్గిపోయింది.. ఇంద్రుడు ఏదో ఆలోచనలో మునిగిపోయాడు. దీర్ఘాలోచనలో మునిగి ఉన్న దేవేంద్రుని చూచి బ్రహ్మదేవుడు ఇలా అన్నాడు. "ఇంద్రా!  నీవే చేయకూడని పని ఏదో చేసావు? ఎందుకు చేసావు? నేను ఒకే వర్ణము, ఒకే భాష, ఒకే రూపము కల ప్రజలను సృష్టించాను.  వారిలో ఎట్టి బేధభావము లేదు.  నేను ఆ ప్రజలను గూర్చి ఆలోచిస్తున్నాను. అప్పుడు నేను మానవుని ప్రతి అవయవము నుండి శ్రేష్టమైన భాగమును తీసి, వాటితో ఒక  స్త్రీని సృష్టిచేసాను. ఆ స్త్రీపేరు అహల్య. హలము అంటే వికారము అయినది. వికారములు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కలది. ఈమె ఎలాంటి వికారములు లేనిది కాబట్టి ఆమె అహల్య అయింది. (హలము అంటే నాగలి. అది వికారంగాఉంటుంది. పైకి ఒక కర్ర లేచి ఉంటుంది. దానిని మేడి అంటారు. దానిని పట్టుకొని పొలం దున్నుతాడు రైతు. కిందికి ఒక కర్రులాగా ఉంటుంది. అదిభూమిలోకి చొచ్చుకుపోతుంది.  ముందుకు ఒక పొడుగాటి కర్ర ఉంటుంది. దాని కొసన కాడి కడతారు. ఆ కాడికి ఎద్దులు కడతారు. దీనిని నాగలి, అరక, హలము అంటారు.)

ఎలాంటి హల్యము లేనిది కాబట్టి ఆమెకు అహల్య అనే పేరు సార్థకము అయింది. అందుకే ఆమెకు ఆ పేరు పెట్టాను. ఆమెను ఎవరికి ఇచ్చి వివాహము చెయ్యాలా అని ఆలోచించాను. అప్పుడు "నేను ఇంద్రుడిని. ఆమెను నాకు ఇచ్చి వివాహం చెయ్యండి" అని నీవు నన్ను అడిగావు. కాని అప్పటికే అహల్యను గౌతమునికి పరిచర్యలు చేయడానికి ఆయన వద్ద ఉంచాను.  నేను పెట్టిన గడువు తీరిపోగానే గౌతముడు అహల్యను తిరిగి  నాకు అప్పగించాడు. గౌతముని నిగ్రహ శక్తిని, అతని మానసిక బలాన్ని పరీక్షించి, అహల్యకు అతనే తగిన వరుడని నిర్ణయించాను. అహల్యను గౌతమునికి ఇచ్చి వివాహము చేసాను.

అహల్య నీకు దక్కలేదని నీవు నిరుత్సాహపడ్డావు. కాని నీవు అహల్య మీద ఉన్న కోరికను చంపుకోలేకపోయావు. నీవు గౌతముని ఆశ్రమమునకు వెళ్లి ఆమెను ఆకర్షించే ప్రయత్నం చేసావు. కామంతో ఆమెతో రతిక్రీడలు సలిపావు. నువ్వు తన ఆశ్రమంలో ఉండగా గౌతముడు నిన్ను చూచాడు. నీవు చేసిన అకృత్యానికి గౌతముడు నిన్ను శపించాడు. "ఓ ఇంద్రా! నేను ఇంటలేని సమయంలో నీవు నా

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

భార్యను అనుభవించావు. ఆ పాపానికి ప్రతిఫలంగా నీవు నీ శత్రువులచేత బంధింపబడతావు. ఓ ఇంద్రా!ముల్లోకములను పాలిస్తున్నావు. నిన్ను చూచి లోకములలో ప్రజలు కూడా నీ పాపపు పనులను అనుసరిస్తారు. అందుకని నీ పాలనలో ఉన్న ప్రజలు ఏ పాపం చేసినా అందులో సగభాగం నీకు సంక్రమిస్తుంది. నీకు ఈ ఇంద్రపదవి స్థిరంగా ఉండదు. నీవు రాక్షసులు, దైత్యులు, అసురుల భయంతో అనుక్షణం భయం భయంగా బతుకుతావు. నీవే కాదు. నీ తరువాత ఇంద్రపదవిని ఎవరు అధిష్టించినా ఎవరూ ఆ పదవిలో స్థిరంగా ఉండరు. ఇది నాశాపము" అని శపించాడు.

తరువాత గౌతముడు అహల్యను చూచి ఇలా అన్నాడు. "ఓసి దుర్మార్గురాలా! నీవు తక్షణమే నా ఆశ్రమమునుండివెళ్లిపో. నీకు ఉన్న అందం చందం, రూపం యౌవనం వీటితో మదించి నీవు చెడు దారిలో నడిచావు. నీవే కాదు నీ కన్నా అందమైన వాళ్లు యౌవనంలో ఉన్నవాళ్లు చాలా మంది ఉన్నారు. కాని వాళ్లు నీ మాదిరి చెడుదారి తొక్కలేదు. ఈ రోజునుండి మూడులోకాల్లో ఉన్న జనులు నీ కన్నా అందంగా, మంచి రూపంతో, యౌవనంతో విరాజిల్లుతారు." అని అన్నాడు.

అహల్య గౌతమునితో ఇలా అంది. "ఓ మహర్షీ! నేను ఏ తప్పూ చేయలేదు. ఇంద్రుడు తమరు ఇంటలేని సమయమున తమరి రూపంలో వచ్చి నన్ను అనుభవించాడు. ఇందులో నా తప్పు ఏముంది. నన్ను క్షమించండి" అని ప్రాధేయపడింది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

అప్పుడు గౌతముడు ఇలా అన్నాడు. "రాబోవు యుగంలో ఇక్ష్వాకు వంశంలో రాముడు అనే పేరుతో ఒక క్షత్రియుడు జన్మిస్తాడు. ఆయన ఎవరో కాదు సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు. అతడు ఒక బ్రాహ్మణుని పని మీద ఇక్కడకు వస్తాడు. రాముని చూడగానే నీవు పవిత్రురాలవు అవుతావు. నీవుచేసి పాపాన్ని ప్రక్షాళన చేయడానికి రాముడే సమర్థుడు. రాముడు నీ వద్దకు వచ్చినపుడు నీవు రామునికి ఆతిథ్యము ఇచ్చి సత్కరించు. ఆయన నిన్ను కరుణిస్తాడు. తరువాత నీవు నా దగ్గరకు వచ్చి నాతో ఉండవచ్చును." అని పలికి గౌతముడు ఆశ్రమమునకు వెళ్లిపోయాడు. తరువాత అహల్య చాలా కాలము తపస్సు చేసింది.

ఓ ఇంద్రా! నాడు నీకు గౌతముడు ఇచ్చిన శాపము ఈ నాడు నీకు ఇలా పరిణమించింది. నీవు అహల్య పట్ల చేసిన అపచారమును గుర్తుకు తెచ్చుకో! ఆ పాపకారణము చేతనే నీవు రాక్షసునిచేత బంధింపబడ్డావు. నీవు వెంటనే విష్ణుయాగము చెయ్యి. నీకు ఆ పాపము నుండి విముక్తి లభిస్తుంది. తరువాత స్వర్గమునకు వెళ్లు. నీ కుమారుడు జయంతుడు క్షేమంగా ఉన్నాడు. జయంతుని తాతగారు జయంతుని తీసుకొని పోయి దాచిపెట్టాడు. అతడు క్షేమంగా నీ వద్దకు వస్తాడు." అని అన్నాడు. తరువాత బ్రహ్మదేవుడు తన లోకమునకు వెళ్లిపోయాడు. తరువాత ఇంద్రుడు విష్ణుయాగము చేసి స్వర్గలోకమునకు వెళ్లిపోయాడు.

(ఈ కథ మనకు కొత్తగా ఉంది కదా! బాలకాండలో ఉన్న కథకన్నా భిన్నంగా ఉంది. మనకు ఈ ఉత్తర కాండ కన్నా వాల్మీకి చేత రచింపబడిన బాలకాండయే ప్రమాణము.)

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఓ రామా! నీకు ఇంద్రజిత్తు గురించి అతని బలపరాక్రమముల గురించి వివరంగా చెప్పాను. అతడు సాక్షాత్తు ఇంద్రుని జయించి బంధించాడు. ఇతరులు ఒక లెక్కా!" అని అన్నాడు అగస్త్యుడు.

అగస్త్యుడు చెప్పిన మాటలు విన్న రాముడు, అతని తమ్ములు, వానర ప్రముఖులు ఎంతో ఆశ్చర్యపోయారు. విభీషణుడు కలుగచేసుకొని "మునీంద్రా! మీరుచెబుతుంటే నా చిన్ననాటి స్మృతులు గుర్తుకువస్తున్నాయి." అని అన్నాడు.

"రామా! రావణుని జన్మ వృత్తాంతము, అతని కుమారుడు మేఘనాథుని జన్మ వృత్తాంతము అతని బలపరాక్రముల గురించి వివరంగా చెప్పాను." అని అన్నాడు అగస్త్యుడు.

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము ముప్పదియవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

ఉత్తరకాండము
ముప్పది ఒకటవ సర్గ.

తిరిగే కాలూ తిట్టే నోరూ ఊరుకుండవు అని లోకోక్తి. యుద్ధం యుద్ధం అంటే తిరిగే రావణునికి ఎవరితోనో ఒకరితో కయ్యానికి కాలుదువ్వనిది నిద్రపట్టడం లేదు. దేవలోకమును జయించి ఇంద్రుడిని బందీగా పట్టుకున్న తరువాత ఆ దురద మరీ ఎక్కువ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అయింది. కాని రావణుని విపరీతమైన యుద్ధకాంక్ష గురించి విన్న రాముడికి ఒక సందేహం వచ్చింది. అగస్త్యునితో ఇలా అన్నాడు.

"మునీంద్రా! దుర్మార్గుడు, క్రూరుడు అయిన రావణుడు ఈ ప్రకారం యుద్ధం పేరుతో పీడిస్తుంటే అతనిని అడ్డుకునేవాళ్లు అతని యుద్ధోన్మాదానికి అడ్డుకట్ట వేసేవాళ్లు క్షత్రియులు కానీ, క్షత్రియేతరులు కానీ,  ముల్లోకాలలో ఎవరూ లేరా! ఎవరికీ పరాక్రమమూ వీరత్వమూ లేవా! ఎవరికీ రావణునితో సమానంగా అస్త్ర శస్త్ర విద్యానైపుణ్యము లేదా! ఎవరికీ రావణునికి ఉన్నంత సైనిక బలం లేదా! లేక ఆ రోజుల్లో క్షత్రియులందరూ భోగలాలసులై తమ పరాక్రమమును వీరత్వమును మరిచిపోయి, అస్త్ర శస్త్ర విద్యలు నేర్చుకోవడంలో శ్రద్ధ చూపలేదా! " అని అడిగాడు.

"ఎందుకు లేరు రామా! ఆరోజుల్లో కూడా వీరాధి వీరులు, అమితమైన పరాక్రమవంతులు,యుద్ధ విద్యలో ఆరితేరిన వారు ఉన్నారు. కొంతమందికి కాలం కలిసిరాక ఓడిపోతే, మరి కొందరు మనకెందుకులే అని నిర్లిప్తంగా రావణునికి లొంగిపోయారు.  దేనికైనా సమయం రావాలి కదా! యుద్ధోన్మాదంతో విర్రవీగుతున్న  రావణునికి కూడా పతనం ప్రారంభం అయింది. అందుకనే రావణుడు నర్మదా నదీ తీరంలో ఉన్న  మాహిష్మతీనగరాన్ని పరిపాలించే కార్తవీర్యార్జుని మీదికి యుద్ధానికి వెళ్లాడు.

కార్తవీర్యార్జునుని అమాత్యులను పిలిచి "నేను రావణుడను. మీ రాజు మీదికి యుద్ధానికి వచ్చాను అని చెప్పండి. నాతో యుద్ధం చేస్తాడా లేక ఓడిపోయానని ఒప్పుకొని నాకు దాసోహం అంటాడా. "

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అని హుంకరించాడు రావణుడు. దానికి అమాత్యులు "కార్తవీర్యార్జునుడు నగరంలో లేడు. విహారానికి వెళ్లాడు" అని చెప్పారు. "మీరాజు ఎక్కడ ఉన్నాడో చెప్పండి" అని అడిగాడు. వారు "నర్మదానదీ తీరానికి వెళ్లారు" అని చెప్పారు. రావణుడు వెంటనే వింధ్యపర్వతముల వద్దకు వెళ్లాడు. విధ్యపర్వత ప్రాంతములో విహరిస్తూ ఆ పర్వతము అందాలను ఆస్వాదిస్తున్నాడు.

రావణుడు నర్మదా నదీ తీరాన. తన మంత్రులతో సమావేశం అయ్యాడు. తన మంత్రులను చూచి ఇలా అన్నాడు. "చూచారా! ఇప్పుడు మధ్యాహ్నం అయింది. సూర్యుడు తన ప్రతాపం చూపించాలి. కానీ నేను ఇక్కడ ఉన్నానని తెలిసి సూర్యుడు భయపడి తన తాపం చూపడం లేదు. గాలికూడా నాకు భయపడి చల్లగా వీస్తూ ఉంది. ఈ నర్మదా నది కూడా ఉధృతంగా కాకుండా భయపడుతూ భయపడుతూ మెల్ల మెల్లగా ప్రవహిస్తూ ఉంది. మీరు కూడా ఈ నర్మగా నదిలో దిగి హాయిగా జలకాలాడండి. నేను కూడా తనివిదీరా స్నానం చేస్తాను. తరువాత మనతో తెచ్చిన స్వర్ణ లింగమునకు అభిషేకాదులు చేసి శివునికి పూజలు చేస్తాను" అని పలికాడు రావణుడు.

వెంటనే రావణుని సేనాధిపతులు అయిన శుకుడు, సారణుడు, ప్రహస్తుడు,మహోదరుడు, ధూమ్రాక్షుడు అందరూ నర్మదా నదిలో దిగిస్నానాలు చేస్తున్నారు. రావణుడు కూడా నర్మదా నదిలో దిగి పుణ్యస్నానం చేసాడు. రావణుని అనుచరులు శివపూజకై పుష్పములను తీసుకొని వచ్చారు. రావణుడు శుభ్రమైన వస్త్రములను ధరించాడు. తనతో ఎల్లప్పుడూ ఉండే బంగారు శివలింగమును నర్మదా నదీ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తీరంలో ప్రతిష్ఠించాడు. ఆ శివలింగమునకు పూజలు చేసాడు. శివుని ఎదుట సామగానమును ఆలపించాడు. నృత్యము కూడా చేసాడు. తన పూజ,నృత్య,గానములతో పరమశివుని తృప్తిపరిచాడు రావణుడు.

( రావణుడు వేదవేదాంగ పారంగతుడు, తపశ్శాలి. శాస్త్రకోవిదుడు. శివదీక్షాపరుడు. కాని అలవి మాలిన అహంకారము, వరగర్వము, యుద్ధోన్మాదము, పరస్త్రీల మీద అమితమైన వ్యామోహము, విపరీతమైన కామవాంఛ ఇవి రావణుని పతనానికిదారి తీసాయి. విపరీతమైన ధనదాహము, స్వజనపక్షపాతము ఈ రెంటినీ చేరిస్తే. నేడు కూడా మనకు అడుగడుగునా రావణులు కనిపిస్తారు. ఇలాంటి వారికి పతనం తప్పదు. )

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము ముప్పదిటవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తర కాండము

## ముప్పదిరెండవ సర్గ.

రావణుడు శివలింగమును పూలతో అర్చిస్తున్న నర్మదా నదీతీర సమీపంలోనే కార్తవీర్యార్జునుడు తన భార్యలతో నర్మదా నదిలో దిగి జలక్రీడలు ఆడుతున్నాడు. ఈ సంగతి రావణునికి తెలియదు. రావణుడు నర్మదానది ఒడ్డున శివుని పూజిస్తున్న సంగతి కార్తవీర్యునికి తెలియదా. ఆ సమయంలో కార్తవీర్యుడు తన వేయి చేతులను చాచి నర్మదానదీ ప్రవాహమును నిరోధించాడు. అప్పుడు నర్మదా నదిలో ఉన్న

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నీరు, నీటి వాలుకు ఎదురుగా ప్రవహించడం మొదలెట్టింది. అప్పుడు రావణుడు ఉన్న ప్రదేశంలో నదీజలాలు ఎదురు తన్ని  గట్టు మీదికి ప్రవహించాయి. ఆ ప్రవాహ వేగమునకు రావణుడు ప్రతిష్టించిన శివలింగము, లింగము మీదవేసిన పూలు అన్నీ నదీ ప్రవాహంలో కొట్టుకుపోయాయి.

రావణుడు ఆశ్చర్యపోయాడు. నర్మదా నదీ వాలుగా కాకుండా ఎదురు ప్రవహించడం గమనించాడు. వెంటనే తన మంత్రులైన శుకుడు సారణుని పిలిచి  ఆ విపరీతమునకు కారణమేమో తెలుసుకొని రమ్మని ఆజ్ఞాపించాడు. శుక సారణులు ఆకాశంలోకి ఎగిరి నదీ తీరంవెంట చూసుకుంటూ పోతున్నారు. వారికి నర్మదా నదిలో దిగి తన భార్యలతో స్నానం చేస్తున్న కార్తవీర్యుడు కనపడ్డాడు. అతడు తనవేయి చేతులు అడ్డుపెట్టి నదీ ప్రవాహాన్ని ఆపుచేయడం చూచారు. వెంటనే వెనుకకు మరలి వచ్చి ఆ విషయమును రావణునికి చెప్పారు.

"రాక్షసరాజా! ఎవరో తన బాహువులను అడ్డుపెట్టి నదీ ప్రవాహాన్ని ఆపుతున్నాడు. తన భార్యలతో జలక్రీడలు ఆడుతున్నాడు." అని చెప్పారు. రావణునికి విషయం అర్థం అయింది. తాను ఎవరి కోసం వెదుకుతున్నాడో ఆ కార్తవీర్యార్జునుడు అతనే అని తెలుసుకున్నాడు. వెదుకుతున్న తీగ కాలికి తగిలినట్టు కార్తవీర్యార్జునుడు తనకు సమీపంలో ఉన్నాడని తెలుసుకున్న రావణుడు వెంటనే అతని మీదికి యుద్ధానికి వెళ్లాడు. రావణుని మంత్రులు సేనాధి పతులు అతనిని అనుసరించారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

నర్మదా నదిలో స్త్రీల మధ్యలో జలక్రీడలు ఆడుతున్న కార్తవీర్యార్జునుని చూచాడు రావణుడు. రావణుని కోపం మిన్నుముట్టింది. నది ఒడ్డున నిలిచిఉన్న కార్తవీర్యుని  అమాత్యులతో “రావణుడు యుద్ధం కోరుతూ వచ్చి ఉన్నాడు అని మీ రాజుకు చెప్పండి” అని ఆదేశించాడు.  ఆ మాటలు విన్న అమాత్యులు  రావణుని చూచి “రాజా! కార్తవీర్యుడు మదిరా పాన మత్తులో, నదీజలాలలో స్త్రీలతో క్రీడించుచున్నాడు. యుద్ధం చేయడానికి మంచి సమయాన్ని ఎంచుకున్నావే! స్త్రీలతో కేళీవిలాసాలతో తేలియాడుతున్న వారు యుద్ధానికి సిద్ధంగాఉంటారా! నీవూ ఒక రాజువే కదా! ఆ మాత్రం తెలియదా నీకు! నీకు అంతగా మా రాజుతో యుద్దం చేయాలని ఆసక్తిగా ఉంటే కాస్త ఓపిక పట్టు. ఈ రాత్రికి ప్రశాంతంగా నిద్రపో. సుఖాలన్నీ అనుభవించు.  రేపు వచ్చి మా రాజుతో యుద్ధం చెయ్యి. అయినా నీకు అంత తొందరగా ఉంటే మేము ఉన్నాము కదా! ముందు మాతో యుద్ధం చేసి గెలువు. తరువాత మా రాజు గారితో యుద్ధం చేయవచ్చును. నీలాంటి వీరుడితో యుద్ధం చేయడానికి మేము చాలు” అని   పరిహాసంగా అన్నారు.

ఆమాటలకు రావణుని అమాత్యులకు కోపం వచ్చింది. కార్తవీర్యుని అమాత్యుల మీద పడి, చంపి, తినేసారు.  ఇంతలో కార్తవీర్యుని సేనలు రావణుని అనుచరులను చుట్టుముట్టారు. ఇరుపక్షములకు యుద్ధం మొదలయింది. శుకుడు, సారణుడు తమ మాయాయుద్ధంతో కార్తవీర్యుని సేనలను సమూలంగా నాశనం చేసారు. ఈ గందరగోళం అంతా కార్తవీర్యార్జునుడు స్నానం చేసే చోటికి వినపడుతూ ఉంది. ఇంతలో కొంతమంది సేనానాయకులు పరుగు పరుగున వెళ్లి కార్తవీర్యునికి జరిగిన విషయం తెలియజేసారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కార్తవీర్యుడు జలములలో నుండి బయటకు వచ్చాడు. జరిగిన విషయం తెలుసుకున్నాడు. తాను స్త్రీలతో క్రీడిస్తున్న సమయంలో యుద్ధానికి పిలిచిన మూర్ఖుడి మీద కోపంతో మండి పడ్డాడు. తన గద తీసుకున్నాడు. రాక్షస సేనలలోకి చొచ్చుకుపోయాడు. ప్రహస్తుడు ఒక ముసలంతో కార్తవీర్యుని అడ్డుకున్నాడు. తన ముసలాన్ని కార్తవీర్యుని మీదికి విసిరాడు. ఆ ముసలము అగ్ని కణాలను విరజిమ్ముతూ కార్తవీర్యుని మీదికి వేగంగా దూసుకుపోయింది. కార్తవీర్యుడు ఏమాత్రం తొట్రుపడకుండా ఆ ముసలమును తన గదతో మోదాడు. ఆ ముసలం విరిగి కిందపడింది. తన గదను పైకెత్తి ప్రహస్తుని తల మీద ఆ గదతో మోదాడు. ఆ దెబ్బకు ప్రహస్తుడు మొదలు నరికిన చెట్టు వలె నేలకూలాడు.

తమ నాయకుడు ప్రహస్తుడు పడిపోగానే శుకుడు, సారణుడు,మహోదరుడు, ధూమ్రాక్షుడు పారిపోయారు. ఇది చూచి రావణుడు కార్తవీర్యుడి మీదికి దూకాడు. రావణుడికి కార్తవీర్యుడికి ఘోరంగాయుద్ధం జరిగింది. ఇద్దరూ గదలతో కొట్టుకుంటున్నారు. వారి గదలు ఒకదానితో ఒకటి కొట్టుకోడం వలన పుట్టే ధ్వనులతో నలుదిక్కులు మారుమోగిపోయాయి. రావణుడు కార్తవీర్యుడు తమ గదలతో ఒకరి వక్షస్థలము మీద ఒకరు మోదుకుంటున్నారు. రెండు ఏనుగులు కుమ్ములాడుకుంటున్నట్టు కొట్టుకుంటున్నారు.

కార్తవీర్యుడు తన బలాన్ని అంతా కూడగట్టుకొని తన గదతో రావణుని వక్షస్థలము మీద గట్టిగా మోదాడు. బ్రహ్మవరప్రసాది అయిన రావణుని ఆ గద ఏమీ చేయలేకపోయింది.. రెండుగా విరిగి కిందపడింది. కాని కార్తవీర్యుని గదాఘాతానికి రావణుడు

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

వెనక్కుతూలాడు. పెద్దగా అరుస్తూ కిందపడ్డాడు. ఇదే సందని కార్తవీర్యుడు ఎగిరి రావణుని మీదికి దూకాడు. రావణుని కంఠం పట్టుకున్నాడు. తన బాహువులతో రావణుని బంధించాడు. రావణుని కార్తవీర్యుడు గట్టిగా తాళ్లతో కట్టేసాడు. పెద్దగా గర్జించాడు.

ఇంతలో ప్రహస్తుడు స్పృహలోకి వచ్చాడు. రావణుడు కార్తవీర్యుని చేతిలో బందీ కావడం చూచాడు. వెంటనే ప్రహస్తుడు కార్తవీర్యుని మీదికి వెళ్లాడు. ప్రహస్తుడు స్పృహలోకి రావడం చూచిన రాక్షస వీరులు ప్రహస్తుని వెంట కార్తవీర్యుని మీదికి ఉరికారు. రాక్షస వీరులు కార్తవీర్యుని చుట్టుముట్టారు. వాడి అయిన ఆయుధములతో కార్తవీర్యుని కొట్టారు. కాని కార్తవీర్యుడు చలించకుండా ఆ ఆయుధములను తన గదతో ఎదుర్కొన్నాడు. గదతో మోదుతూ రాక్షస వీరులను చెల్లాచెదరు చేసాడు. రాక్షస వీరులు పారిపోగానే కార్తవీర్యుడు రావణుని బందీగా తీసుకొని తన నగరానికి వెళ్లాడు. రావణుని బంధించిన కార్తవీర్యునికి మాహిష్మతీ నగరంలో ఘనస్వాగతం లభించింది.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము ముప్పదిరెండవ సర్గ సంపూర్ణము.

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

# ఉత్తరకాండము

## ముప్పది మూడవసర్గ.

రావణుడు కార్తవీర్యుడికి బంది అయ్యాడు అన్న వార్త ముల్లోకములలో పాకి పోయింది.. అంతా విచిత్రంగా చెప్పుకుంటు న్నారు. ఒక యుద్ధోన్మాదికి తగిన గుణపాఠం చెప్పాడని కార్తవీర్యుని అందరూ పొగిడారు.

ఈ సంగతి రావణుని తాతగారు అయిన పులస్త్యునికి తెలిసింది. హుటాహుటిన కార్తవీర్యుని వద్దకు వచ్చాడు. వాయు మార్గంలో మాహిష్మతీ నగరానికి వచ్చాడు పులస్త్యుడు. పులస్త్యుడి రాక గురించి కార్తవీర్యునికి తెలిసింది. కార్తవీర్యుడు వెంటనే నెత్తిన చేతులు పెట్టుకొని నమస్కారం చేస్తూ పులస్త్యునికి ఎదురు వెళ్లాడు. ఆయనకు సాష్టాంగ నమస్కారం చేసాడు. అర్ఘ్యము పాద్యము సమర్పించాడు. సగౌరవంగా రాజభవనానికి తీసుకొని వచ్చాడు.

పులస్త్యుని ముందు చేతులుకట్టుకొని వినయంగా నిలబడ్డాడు కార్తవీర్యుడు. "బ్రాహ్మణోత్తమా! నేను ఈ జన్మలో తమరిని చూస్తానని అనుకోలేదు. నా పుణ్యవిశేషము వలన తమరే నా నగరానికి విచ్చేసారు. నా జన్మధన్యం అయింది. నా నగర వాసులు ధన్యులయ్యారు. నేను, నా రాజ్యము, నా భార్య, నా కుమారులు తమరి అధీనములో ఉన్నాము. ఆజ్ఞాపించండి. తమరికి ఏమి సేవ కావాలో అది చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము." అని వినయంగా పలికాడు కార్తవీర్యుడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

కార్తవీర్యుని వినయానికి, బ్రాహ్మణ భక్తికి ఎంతో సంతోషించాడు పులస్త్యుడు. "రాజేంద్రా! నీవు, నీ భార్య, పుత్రులు క్షేమంగా ఉన్నారు. ప్రజలను ధర్మం తప్పకుండా పరిపాలిస్తున్నావా! అగ్నిహోత్రములు చక్కగా వెలుగుతున్నాయి కదా! ప్రజలు ఏ భయమూ లేకుండా సుఖంగాఉన్నారు కదా! ముల్లోకములను జయించిన రావణుని జయించిన నీ పరాక్రమము, వీరత్వము సాటిలేనిది. సముద్రములు, దిక్పాలకులు, వాయువు, అగ్ని ఎవరికి భయపడి తమ తమ సహజ గుణములను కూడా ప్రకటించరో అట్టి నా పౌత్రుడు రావణుని జయించి లోకోత్తరవీరుడవని అనిపించుకున్నావు. ఇప్పటిదాకా రావణుడు ఆర్జించిన కీర్తిని అంతా నీవు అతిక్రమించి అందరి ప్రశంసలకు పాత్రుడవు అయ్యావు. అటువంటినిన్ను ఒక కోరికకోరుతున్నాను. కాదనకుండా తీర్చు. రావణుని విడిచి పెట్టు."అని అడిగాడు.

కార్తవీర్యుడు మారు మాటాడకుండా పులస్త్యునికి నమస్కరించి రావణుని విడిచిపెట్టాడు. రావణునికి అతిథి సత్కారములు చేసాడు. అగ్ని సాక్షిగా రావణునికి కార్తవీర్యునికి స్నేహం కుదిరింది. ఇద్దరూ భక్తితో పులస్త్యునకు నమస్కరించారు. పులస్త్యుడు రావణుని లంకకు వెళ్లడానికి అనుమతి ఇచ్చాడు. రావణుడు తన మంత్రులతో సేనాధి పతులతో, సైన్యముతో లంకానగరానికి వెళ్లిపోయాడు. తరువాత బ్రహ్మదేవుని కుమారుడు అయిన పులస్త్యుడు బ్రహ్మలోకమునకు వెళ్లిపోయూడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

( బ్రహ్మ వెళ్లి ఇంద్రుని విడిపించడం, పులస్త్యుడు వచ్చి రావణుని విడిపించడం  చూస్తుంటే,  ఒక జడ్జి కుమారుడు కానీ, ఒక పెద్ద ఆఫీసరు కుమారుడు కానీ తప్పుచేసి జైలుకు వెళితే, ఆ కుమారుడి తండ్రికానీ, తాతగానీ  పోలీసుస్టేషనుకు వచ్చి జామీను ఇచ్చి విడిపించినట్టు లేదూ! యుగాలుమారినా కథలు మారవు! ఇంకొక విషయం కూడా మనం గమనించాలి. ఇంద్రుడిని మేఘనాధుడు బందీగాపట్టుకున్నప్పుడు బ్రహ్మదేవుడు వచ్చి విడిపించమంటే, రావణుడు, మేఘనాధుడు షరతులు పెట్టారు. వరాలు కోరారు. అవి తీరిస్తే కానీ విడువము అన్నారు. బ్రహ్మ మేఘనాధుడు కోరిన వరాలు ఇచ్చి ఇంద్రుని విడిపించాడు. ఇక్కడ  పులస్త్యుడు అడిగీ అడగగానే కార్తవీర్యుడు రావణుని మారుమాటాడకుండా విడిచిపెట్టాడు. అదీ కార్తవీర్యుని బ్రాహ్మణభక్తి, ధర్మనిరతి. రావణుడికి వల్లమాలిన అహంకారం. తాను ఆచరించిందే ధర్మం అనుకునే తత్వం. అందుకే రావణ పతనం మొదలయింది.)

రామా! ఇదీ రావణుని మొదటి ఓటమి. మహాబలశాలి అయిన రావణుడు కార్తవీర్యుని వలన ఓటమి పాలై అవమానము పొంది, పులస్త్యుని జోక్యముతో విడిచిపెట్టబడ్డాడు. రామా! ఎవరూ తాము బలవంతులమని విర్రవీగకూడదు. వాడి కంటే బలవంతులు ఉంటారు అని మరిచిపోకూడదు. (తాడిని తన్నేవాడు ఒకడయితే, వాడి తల తన్నే వాడు మరొకడు ఉంటాడు అని లోకోక్తి).

రామా! ఇంతజరిగినా రావణునికి బుద్ధిరాలేదు. మరలా తన జైతయాత్ర కొనసాగించాడు. రాజుల మీదికి యుద్ధానికి పోవడం వారిని హింసించడం, వారి స్త్రీలను అపహరించడం యధేచ్ఛగా

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

కొనసాగించాడు.” అని చెప్పాడు అగస్త్యుడు.

(కుక్కతోక వంకరతీయడం, మూర్ఖుడిమనసు మార్చడం ఎవరి తరమూ కాదు కదా!)

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము ముప్పది మూడవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తరకాండము

## ముప్పది నాలుగవ సర్గ.

“రామా! కార్తవీర్యుని చేతిలో శృంగభంగము పొందినా సిగ్గు లేకుండా, నిర్భయంగా భూమి నలుచెరగులా తిరుగుతూ రాజులను యుద్ధానికి ఆహ్వానిస్తున్న రావణునికి వాలి రూపంలో మరొక ఎదురు దెబ్బ తగిలింది. రావణునికి ఎదుటి వాడు రాక్షసుడా, మానవుడా, ఎవడైనా లెక్కలేదు. వెళ్లడం యుద్ధానికి ఆహ్వానించడం, ఓడించడం, హింసించడం రావణుని నిత్యకృత్యం అయింది.

ఆ పరంపరలో ఒకసారి రావణుడు కిష్కింధకు వెళ్లాడు. అప్పుడు కిష్కింధను వాలి అనే వానర రాజు పరిపాలిస్తున్నాడు. రావణుడు వెళ్లి వాలిని యుద్ధమునకు పిలిచాడు. అప్పుడు వాలి మామగారు తారుడు అనే వానరుడు రావణునితో ఇలా అన్నాడు. “ఓ రాక్షస రాజా! వాలి ప్రస్తుతము కిష్కింధలో లేడు. సంధ్యావందనమునిమిత్తము బయటకు వెళ్లాడు. కిష్కింధలో నిన్ను ఎదిరించే వాడు ఎవరూ లేరు. అందుకనికొంచె సేపు ఉండు. వాలి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నాలుగు సముద్రముల జలములలో సంధ్యావందనము ఆచరించి ముహూర్తకాలములో తిరిగి రాగలడు.

రావణా! మరొక విషయము. అదుగో అక్కడ ఒక ఎముకల గుట్ట కనపడుతూ ఉంది. ఆ ఎముకలు ఎవరివి అనుకున్నావు. వాలితో యుద్ధం చేసి చచ్చిన వాళ్ల ఎముకల గుట్ట. నీకేదో ఎవరి చేతిలోనూ చావకుండా బ్రహ్మ వరం ఉందని విన్నాను. ఆ వరసలో వానరులు లేరు కదా! అందుకని నీవు వాలిని యుద్ధంలో ఎదుర్కొంటే నీకు మరణం తప్పదు. తరువాత నీ ఇష్టం. వాలి వచ్చే లోపల ఈ లోకంలో ఉన్న అందాలను అన్నీ చూడు. ఆనందించు. స్త్రీలతో సుఖించాలంటే సుఖపడు. ఎందుకంటే వాలి వచ్చిన తరువాత నీకు ఈ అవకాశం దొరకదు. వాలిని ఎదుక్కొని నీవు ముహూర్తకాలం కూడా జీవించలేవు. లేదూ నీకు చావాలని మహా తొందరగా ఉంటే, వెంటనే దక్షిన సముద్రతీరమునకు వెళ్లు. వాలి నీకు అక్కడ తారస పడతాడు." అని మెల్ల మెల్లగా రావణునికి నాలుగు చురకలు అంటించాడు వాలి మామగారు తారుడు.

ఆ మాటలు విన్న రావణునికి కోపం తలకెక్కింది. తారుడిని గట్టిగా అరిచి జడిపించాడు. వెంటనే తన పుష్కక విమానము ఎక్కి దక్షిణ సముద్రతీరానికి వెళ్లాడు. దక్షిన సముద్ర తీరంలో సంధ్యోపాసన చేస్తున్న వాలిని చూచాడు రావణుడు. రావణుడు పుష్పకము దిగాడు. వెనక నుండి వాలిని పట్టుకోడానికి వెనకనుండి తక్కుతూ తారుతూ వెళ్లాడు. వాలి కూడా క్రీగంటితో రావణుని చూచాడు. కాని చూడనట్టు ఊరుకున్నాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

"వీడు నన్ను పట్టుకోవాలని వస్తున్నాడు. వీడిని ఒక పట్టు పట్టాలి" అని అనుకున్నాడు. ఏమీ ఎరుగనట్టు వేద మంత్రములు పఠిస్తూ సూర్యోపాసన చేస్తున్నాడు. వాలిని పట్టుకోడానికి రావణుడు వాలి దగ్గరగా వచ్చాడు. తన చేతికి అందే దూరంలోకి రాగానే, వాలి రావణుని గరుడుడు పామును పట్టుకున్నట్టు మెడపట్టుకున్నాడు.రావణుని తన ముందుకు  లాగి తన చంకలో ఇరికించుకున్నాడు. వేగంగా ఆకాశంలోకి ఎగిరాడు. రావణుడు కిందికి వేలాడుతున్నాడు. గిలా గిలా కొట్టుకుంటున్నాడు. కట్టుకున్న ధోవతీ ఊడిపోతూ ఉంది. అయినా వాలి వాయువేగంతో ఎగుతున్నాడు. రావణునికి ఊపిరి ఆడటం లేదు.

ఇదంతా చూస్తున్న రావణుని మంత్రులు సేనాధి పతులు పెద్దగా అరుస్తూ వాలిని వెంబడించారు. ముందు వాలి, వాలి చంకలో రావణుడు, వెనుకగా అరుస్తూ రావణుని మంత్రులు, సేనాధిపతులు ఆకాశంలో ఎగురుతూ పోతున్నారు. కాని వారు వాలి వేగాన్ని అందుకోలేకపోయారు ఎగిరి ఎగిరి వారి చేతులు, కాళ్లు తొడలు, అరిచి అరిచి నోరు నొప్పెట్టాయి. కాని వాలి దొరకలేదు. ఇంక లాభం లేదని ఆగిపోయారు. వాలి రావణుని చంకలో ఇరికించుకొని అన్ని సముద్రజలములలో సంధ్యావందనము ఆచరించాడు.

వాలి పశ్చిమ సముద్ర తీరానికి చేరుకున్నాడు. వాలి పశ్చిమసముద్రంలో స్నానం చేసి, సంధ్యావందనము ముగించుకొని ఉత్తరసముద్రతీరం చేరుకున్నాడు. ఉత్తరసముద్రంలో స్నానం చేసి సూర్యోపాసన చేసి తరువాత తూర్పుసముద్రతీరానికి వెళ్లాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

అక్కడకూడాస్నానం, సంధ్య పూర్తి చేసుకొని వాలి కిష్కింధకు బయలు దేరాడు. ఇంత దూరమూ ప్రపంచ విజేత రావణుడు వాలి చంకలో ఇరుక్కుని పిల్లి పిల్ల వేలాడినట్టు వేలాడుతున్నాడు. వాలి వాయువేగానికి తట్టుకోలేక అల్లల్లాడిపోతున్నాడు.

వాలి కిష్కింధ దగ్గర ఉన్న ఉద్యానవనంలో దిగాడు. రావణుని మోసి మోసిఅలిసిపోయిన వాలి, అక్కడ ఆగి అలసట తీర్చుకుంటున్నాడు. రావణుని తన చంకలో నుండి విడిచిపెట్టాడు. బతుకు జీవుడా అనుకుంటూ రావణుడు వాలి చంకలో నుండి బయటకు వచ్చి ఒళ్లు విరుచుకున్నాడు. అప్పుడు వాలి ఇలాఅడిగాడు.

“ఇంతక ఎవరు నీవు! ఎక్కడి నుండి వచ్చావు? నన్ను ఎందుకు పట్టుకోబోయావు?” అనికుశల ప్రశ్నలు వేసాడు.

రావణుడు ఆశ్చర్యంతో వాలిని చూచి ఇలా అన్నాడు. “ఓ వానరేంద్రా! నేను రాక్షస రాజు రావణుడను. నీతో యుద్ధం చేయడానికి వచ్చాను. నాతో యుద్ధం చేయకుండా ఈ ప్రకారం నన్ను బాధపెట్టావు. నన్నుఒక జంతువును పట్టుకొని తిప్పినట్టు నాలుగు సముద్రములు తిప్పావు. నీ బలము అనుపమానము. నన్ను మోసుకుంటూ నాలుగు సముద్రములు తిరిగావు కదా! నీకు అలసట కలగలేదా! నీకు ఉన్నటు వంటి గమన వేగము కేవలము మనస్సుకు, వాయువుకు, గరుడునికి మాత్రమే ఉంది. నీతో అనవసరంగా పెట్టుకున్నాను. నాకు తగిన శాస్తి జరిగింది. నీతో స్నేహమును కోరుతున్నాను. మనము అగ్నిసాక్షిగా స్నేహితులము అవుదాము.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

(ఇక్కడ ఒక శ్లోకం ఉంది. అది ఎంత వరకూ సమంజసమో అర్థం కావడం లేదు కానీ నేటి యువత కొంతమంది అలా ప్రవర్తిస్తున్నారు. అలా కొన్ని సినిమాలు కూడా వస్తున్నాయి. ఆ శ్లోకం చదవండి.

దారా: పుత్రా: పురం రాష్ట్రం భోగాచ్ఛాదన భోజనమ్
సర్వమేవావిభక్తం నౌభవిష్యతి హరీశ్వర

ఓ వానర రాజా! ఈరోజు నుండి మనం ఇద్దరం భార్యలను,పుత్రులను, మన పురములను, రాష్ట్రములను, భోగములను, భోజనమును, వస్త్రములను, అవీ ఇవీ అనకుండా సమస్తమును కలిసి పంచుకుందాము. నువ్వు నేను అనేభేదం లేకుండా అన్నదమ్ముల మాదిరి  కలిసి బతుకుదాము.

ఈ రోజుల్లో కొంతమంది అంటుంటారు ఒకే కంచం, ఒకే మంచం గా పెరిగాము అని. దానికి ఇది పునాది కావచ్చు. కాని భార్యలను, పుత్రులను పంచుకోవడం ఏమిటి?బహుశా వానరులలో ఆ ఆచారం ఉండి ఉండవచ్చు అందుకే వాలి భార్య తార, వాలి దగ్గరనుండి సుగ్రీవునికి. మరలా సుగ్రీవుని వద్దనుండి వాలికి, వాలి వధ తరువాత మరలా సుగ్రీవుని వద్దకు చేరింది. కాని రాక్షసులలో ఈ ఆచారం ఉన్నట్టు ఎక్కడా లేదు. అదే అర్థం కావడం లేదు. వదిలెయ్యండి.)

తరువాత వాలి రావణుడు అగ్నిని మండించి, పరస్పరము కౌగలించుకొని అగ్ని సాక్షిగా మిత్రులయ్యారు. సోదర స్నేహము పెంపొందించుకున్నారు. వాలి రావణుని తీసుకొని కిష్కింధలో ప్రవేశించాడు. రావణుడు కిష్కింధలో ఒక నెలరోజులు ఆనందంగా గడిపాడు. తరువాత రావణుడు లంకకు వెళ్లాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

రామా! ఇదీ వాలి రావణుల మైత్రి కథ. రావణుని నాలుగు సముద్రముల నీళ్లు తాగించిన ఆ వాలిని నీవు సునాయాసంగా చంపావు." అని అన్నాడు అగస్త్యుడు.

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము ముప్పది నాలుగవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తరకాండము

## ముప్పది ఐదవ సర్గ.

అప్పటి దాకా రావణుని జన్మవృత్తాంతము, రాక్షసుల పుట్టుక గురించి విన్న రాముడు, ఆఖరున వాలి యొక్క బల పరాక్రమముల గురించి విని ఆశ్చర్యపోయాడు. కాని రాముడికి ఒక అనుమానము వచ్చింది. హనుమంతుడు వాలి సుగ్రీవులకన్నా బలవంతుడు అని విని ఉన్నాడు అది ఎలా సాధ్యం అని అనుకున్నాడు. అదే ప్రశ్నను అగస్త్యుని అడిగాడు రాముడు.

"ఓ అగస్త్య మహర్షీ! మీరు చెప్పినట్టు వాలి బలము, రావణుని బలమూ అసమాన్యము. కానీ  హనుమంతుని బలముతో పోలిస్తే,  వీరి బలము తక్కువే కదా ఎందుకంటే,  రావణునికి, వాలికి బలంతో పాటు అహంభావము, పొగరు, ఇతరుల పట్ల తృణీకారభావము ఉన్నాయి. కాని హనుమంతునిలో బలము, శౌర్యము, దానికి తగ్గట్టు వినయము, విధేయుతా, మంచి తనము, బుద్ధి, నీతి, కార్యసాధనము, ఇవన్నీ హనుమంతుని బలమును ఇనుమడింపజేసాయి.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నూరుయోజనముల దూరము ఉన్న సముద్రమును ఎలా దాటాలా అని దిగులుపడుతున్న వానరసేనల మాదిరి దిగాలు పడకుండా, తన వంతు ప్రయత్నం తాను చేసాడు. సముద్రమును దాటాడు. ఎంత వెదికినా సీత కనపడలేదు. కాని పట్టుదల మానలేదు. సీత దొరికే వరకూ వెదుకుతూనే ఉన్నాడు. సీతను చూచాడు ఆమెను ఓదార్చాడు. అదీ హనుమంతునిలో ఉన్న కార్యదీక్ష, పట్టుదల. ప్రతి మనిషిలో ఇవి ఉండాలి. రాక్షసులు  తనను ఎదిరించినపుడు భయపడిపారిపోలేదు. తన బలపరాక్రమములతో వారిని ఎదిరించాడు. సంహరించాడు.

ప్రతీకారం తీర్చుకోడంలో కూడా హనుమంతుడు గట్టివాడు. దూతగా వచ్చిన వాడిని చంపమన్నాడు రావణుడు. తుదకు తోకకు నిప్పుఅంటించమన్నాడు. నిప్పు అంటించి వదిలేసి ఉంటే తన దారిన తాను పోయేవాడు హనుమంతుడు. కాని, రాక్షసులు అమితోత్సాహంతో హనుమంతుని తోకకు నిప్పు అంటించి,  డప్పులు కొట్టుకుంటూ ఊరేగించారు. లంకా నగరం అంతా తిప్పారు. అప్పుడు హనుమంతుడికి కోపం వచ్చింది. ఒక కొంపకు నిప్పు పెట్టాడు. అది లంకను దహించివేసింది. హనుమంతుడు చేసిన పనులను యమ, కుబేర, వరుణులు కూడా చేసినట్టు మనం వినలేదు. కేవలము హనుమంతుని బలపరాక్రమములు, బుద్ధికుశలత వల్లనే నేను నా  సీతను, రాజ్యమును పొందగలిగాను అనడంలో అతిశయోక్తి లేదు.

మునీంద్రా!  అసలు హనుమంతుడు లేకపోతే కనీసం సీత ఎక్కడ ఉన్నదీ నాకు తెలిసేది కాదు. ఇంతటి బలపరాక్రమములు బుద్ధికుశలత ఉన్న హనుమంతుడు, వాలికి సుగ్రీవునికి వైరము

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఏర్పడప్పుడు ఎందుకు పారిపోయాడు. వాలిని ఎందుకు ఎదిరించి చంపలేదు. ఇదే నాకు అర్థం కావడం లేదు. దయచేసి నాకు హనుమంతుని వృత్తాంతము అంతా సవిస్తరంగా తెలియజేయండి.” అని అడిగాడు.

ఆ సమయంలో హనుమంతుడు రాముని పక్కనే ఉన్నాడు. అమాయకంగా రాముని వంక, అగస్త్యుని వంక చూస్తున్నాడు. హనుమంతుని వంక చూచాడు అగస్త్యుడు. చిరునవ్వు నవ్వి రామునితో హనుమంతుని వృత్తాంతమును ఇలా చెప్పసాగాడు.

“రామా! ఈ హనుమంతుని విషయంలో నువ్వు చెప్పినది అంతా సత్యమే. బలపరాక్రమములలో బుద్ధికుశలతలో హనుమంతునికి సాటి ఎవరూ లేరు, రారు. కాని హనుమంతునికి మునుల శాపం ఒకటి ఉంది. దాని ప్రభావంతో హనుమంతునికి తన బలం తన పరాక్రమము తనకు తెలియదు. ఒకరు చెబితేకాని తాను మహాబలవంతుడు అని తెలుసుకోలేడు. ఈ హనుమంతుడు తన బాల్యము నుండి అత్యంత సాహసోపేతమైన కార్యములు చేసాడు. అవన్నీ ఇతనికి గుర్తులేవు. అందుకని ఏమీ ఎరుగనట్టు అమాయకంగా కూర్చుని ఉన్నాడు. ఈ హనుమంతుని గురించి నీకు సవిస్తరంగా చెబుతాను విను.

మేరు పర్వతమును హనుమంతుని తండ్రి కేసరి పరిపాలిస్తున్నాడు. ఆ మేరు పర్వతము మీద సూర్య కిరణములు పడి బంగారు పర్వతము మాదిరి ప్రకాశిస్తూ ఉంటుంది. కేసరి భార్యపేరు

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

అంజనాదేవి. విధి వశాత్తు వాయుదేవుడు ఆమెతో సంగమించాడు. వాయుదేవుని కరుణ వలన అంజనాదేవికి హనుమంతుడు జన్మించాడు. పుట్టినప్పుడు హనుమంతుడు పచ్చని శరీర కాంతితో ప్రకాశించాడు.

ఒకరోజు అంజనాదేవి పండ్లు తీసుకురావడానికి అడవికి వెళ్లింది. అప్పుడు హనుమంతునికి ఆకలి వేసింది. గట్టిగా ఏడిచాడు. అప్పుడు సూర్యోదయము అవుతూ ఉంది. సూర్యుడు మేరు పర్వతము మీద చిన్న గుండ్రటి పండు మాదిరి ప్రకాశిస్తున్నాడు. ఆకలిగా ఉన్న హనుమంతుడు ఆ ఫలమును అందుకొని తినవలెనని పైకి ఎగిరాడు. సూర్యుని వైపుపోతున్నాడు. అంత చిన్న బాలుడు సూర్యలోకము వంక ఎగురుతూ వెళ్లడం చూచి దేవతాగణములు ఆశ్చర్యపోయారు. చిన్న పిల్లవాడప్పుడే ఇంత వేగంగా ఎగురుతున్నాడు. ఇంక పెద్ద వాడైతే ఎంత వేగంగా ఎగురుతాడో అని ఆశ్చర్యపోయారు.

తన కుమారుడు అలా ఎగరడం చూచిన వాయుదేవుడు చిన్నవాడు ఎక్కడ సూర్యరశ్మికి కమిలిపోతాడో అని భయపడ్డాడు. పసివాడి వెంటనే ఉంటూ చల్లటి గాలి వీచ సాగాడు.   ఆ బాలుడు ఫలము లాగా ఉన్న సూర్యుని పట్టుకోవాలని ఎగురుతూ సూర్యమండలం చేరుకున్నాడు. ముద్దుగా ఉన్న హనుమను చూచి సూర్యుడు కూడా  చల్లబడి పోయాడు " పసివాడు....ఏదో తెలిసీతెలియకుండా నా దగ్గరకు వచ్చాడు. ఇతనిని ఎందుకు బాధ పెట్టడం" అని అనుకున్నాడు సూర్యుడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

కాని ఆ సమయంలోనే రాహుగ్రస్త సూర్యగ్రహణం సంభవించింది. రాహువు సూర్యుని పట్టుకోడానికి వస్తున్నాడు. కాని సూర్యుని దగ్గరగా ఉన్న హనుమంతుని చూచాడు. “ఇదేమిటి. నేను సూర్యుని పట్టుకోకముందే మరొకడు పట్టుకున్నాడు. ఇదేమిటో ఇంద్రునితోనే తేల్చుకుంటాను.”. అని రాహువు ఇంద్రుని దగ్గరకు వెళ్లాడు. ఇంద్రుని చూచి హేళనగా ఇలా అన్నాడు. “ఓ ఇంద్రా! సూర్యగ్రహణము రోజు నేను సూర్యుని పట్టుకోవాలి కదా! మరి ఈ రోజు సూర్యుని మరొకడుపట్టుకున్నాడు. నీకు తెలియకుండానే ఇదంతా జరిగిందా! లోకాచారమునకు విరుద్ధముగా ప్రవర్తించడం త్రిలోకాధిపతివి నీకు తగునా! ఈ రోజు సూర్యగ్రహణము. నేను సూర్యుని పట్టుటకు వెళ్లాను. అప్పటికే మరొకడు అక్కడ ఉన్నాడు. మరి నేనేం చెయ్యాలో చెప్పు.” అనినిష్ఠూరంగాఅడిగాడు.

రాహువు మాటలు విన్న ఇంద్రుని అహం దెబ్బతింది. వెంటనే తన సింహాసనము మీద నుండి లేచాడు. ఐరావతమును ఎక్కి వజ్రాయుధమును చేత ధరించి సూర్యమండలమునకు వెళ్లాడు. రాహువు కూడా ఇంద్రుని వెంట వెళ్లాడు. కాని ఇంద్రుని కంటే కాస్త ముందుగా, అత్యుత్సాహంగా, సూర్యుడి దగ్గరకు వెళ్లాడు రాహువు.

హనుమంతుడు రాహువును చూచాడు. అప్పటి దాకా సూర్యుని ఎర్రటి ఫలము అని పట్టుకున్న హనుమంతుడు, రాహువును మరొక చిన్న ఫలము అనుకున్నాడు. బాల్యచాపల్యము చేత సూర్యుని వదిలి పెట్టి రాహువును పట్టుకోడానికి రాహువు వెంట పడ్డాడు. హనుమంతుడు తన వెంట పడటం చూచి భయపడిన రాహువు వెనక్కు తిరిగి పరుగు లంకించుకున్నాడు. ఇంద్రుడి దగ్గరకు పోయి

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

తనను రక్షించమని ఇంద్రుడి వెనక దాక్కున్నాడు.

“ఇంద్రా! ఇంద్రా! నన్ను రక్షించు ఈ బాలకుడు నన్ను చంపడానికి వస్తున్నాడు”అని పెద్దగా అరుస్తున్నాడు.

“భయపడకు. ఈ బాలకుని నేను సంహరిస్తాను” అని అభయం ఇచ్చాడు ఇంద్రుడు.

ఇంతలో హనుమంతుడు తెల్లగా ఉన్న ఐరావతమును చూచాడు. “అమ్మో ఇది అన్నిటి కన్నా పెద్ద పండు. ఇది నాకు కావాలి. దీనిని నేను పట్టుకుంటాను” అని ఐరావతము వెంట పడ్డాడు హనుమంతుడు. ఐరావతము వెంట పడ్డ బాలుని చూచి ముచ్చట పడ్డాడు ఇంద్రుడు. కాని ఐరావతమును, రాహువును, రక్షించాలనే ఉద్దేశంతో, కేవలం తన వజ్రాయుధము కొనతో హనుమంతుని కొట్టాడు. ఆ వజ్రాయుధము కొన హనుమంతుని ఎడమ దవడకు తగిలింది. ఆ దెబ్బకు బాలుడు అయిన హనుమంతుడు గిరా గిరా తిరుగుతూ నేల మీదికి పడిపోయాడు.

చిన్న బాలుడు అని కూడా చూడకుండా వజ్రాయుధమును ప్రయోగించిన ఇంద్రుని మీద మండిపడ్డాడు వాయువు. వాయువు తన కుమారుడైన హనుమంతుని నేల మీద పడకుండా పట్టుకొని ఒక గుహలోకి ప్రవేశించాడు. వాయువు లేకపోవడంతో మూడు లోకములలో వాయు ప్రసారము ఆగిపోయింది. ప్రాణులకు ప్రాణవాయువు అందక విలవిలలాడుతున్నాయి. ఎవరికీ ఊపిరి ఆడటం లేదు. ప్రాణులు చచ్చిపోతున్నాయి. దేవతలకు హవిర్భాగములు అందడం

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

లేదు. శబ్దప్రసారం ఆగిపోయింది. ఒకరి మాట ఒకరికి వినపడటం లేదు. ఈ మాదిరి ముల్లోకములు మూడురోజులు నరకం అనుభవించాయి. ముల్లోకవాసులు అందరూ బ్రహ్మదేవుని వద్దకు పోయి మొరపెట్టుకున్నారు.

"ఓ బ్రహ్మదేవా! మూడు లోకములను, అందులో సమస్త ప్రాణులను నీవే సృష్టిచేసావు. ప్రాణులకు ఊపిరి ఆడటానికి వాయువును అధిపతిగా చేసావు. వాయుప్రసారం వలన లోకాలు బతుకుతున్నాయి. అకారణంగా వాయువు స్తంభించి పోయింది. ప్రాణులకు ఊపిరి ఆడటం లేదు. నీవే మమ్ములను రక్షించాలి." అని మొరపెట్టుకున్నారు.

బ్రహ్మదేవుడు ఏమి జరిగిందా అని ఆరా తీసాడు. విషయం అర్థం అయింది. "ఓ ప్రాణులారా మీకు ఊపిరి ఆడకపోవడానికి పెద్ద కారణమే ఉంది. అది ఏమో చెబుతాను వినండి. వాయుదేవుని పుత్రుడు బాలుడు అయిన హనుమంతుని ఇంద్రుడు తన వజ్రాయుధముతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ బాలుడు చనిపోయాడు. అందుకు కోపించి వాయువు స్తంభించాడు. అందుకని మీకు ఊపిరి ఆడటం లేదు. అందుకని మనం అందరం వాయుదేవుని వద్దకు వెళ్దాము. నా వెంట రండి." అని అందరినీ తీసుకొని బ్రహ్మదేవుడు వాయుదేవుడు ఉన్న చోటికి వెళ్లారు.

బ్రహ్మదేవుడి వెంట యక్ష, గంధర్వ, దేవ, ఋషి, కిన్నెర,కింపురుష,రాక్షస జాతులన్నీబయలుదేరాయి. మానవులు సరేసరి అక్కడ ఉన్నారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

బ్రహ్మదేవుడు, వాయుదేవుని ఒడిలో నిర్జీవంగా పడుకుని ఉన్న బాలుడిని చూచాడు. జాలిపడ్డాడు.

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము ముప్పది ఐదవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

## ఉత్తరకాండము

## ముప్పది ఆరవ సర్గ.

బ్రహ్మదేవుడు రావడం చూచిన వాయుదేవుడు చనిపోయిన బాలుని ఎత్తుకొని లేచి నిలబడ్డాడు. బ్రహ్మదేవునికి పాదాభివందనం చేసాడు. బ్రహ్మదేవుడు వాయుదేవుని భుజాలు పట్టుకొని పైకి లేపాడు. తన అమృత హస్తంతో చనిపోయిన హనుమంతుని ఒళ్లంతా నిమిరాడు. బ్రహ్మదేవుని చేతి స్పర్శ తగలగానే హనుమంతుడు కదిలాడు. కళ్లు తెరిచాడు. చిరునవ్వు నవ్వాడు. హనుమంతుడు పునర్జీవితుడు అయ్యాడు.

తన కుమారుడు తిరిగి బతకడం చూచిన వాయుదేవుడు ఎంతో సంతోషించాడు. ఎవరూ చెప్పకుండానే ముల్లోకములలో వాయు ప్రసరణను ప్రారంభించాడు. అందరికీ ప్రాణవాయువు అందింది. ప్రాణులు అన్నీ యథాస్థితికి వచ్చాయి. ముల్లోకములలో జీవులు కళకళలాడాయి. ప్రాణులన్నీ తమతమ దైనందిన కార్యక్రమాలు చేసుకుంటున్నాయి.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

బ్రహ్మదేవుడు తనతో వచ్చిన దేవతా గణములను చూచి ఇలా అన్నాడు. "ఓ మహేంద్రా! అగ్నిదేవా!వరుణ దేవా! కుబేరా! నేను చెప్పే మాటలను వినండి. మీకందరకూ తెలిసిన విషయమే అయినా మరలా చెబుతున్నాను. ఈ శిశువు సామాన్యుడు కాడు. దేవకార్యమును సాధించడానికి పుట్టాడు. కాబట్టి ఈ శిశువునకు మీరందరూ వరాలు ప్రసాదించండి." అని అన్నాడు.

ముందుగా మహేంద్రుడు తనమెడలోని బంగారు పద్మముల మాలను తీసి అందరికీ చూపించి ఇలా అన్నాడు. "నేను ప్రయోగించిన వజ్రాయుధముతో ఈ శిశువు దవడ భాగము వాచిపోయింది. అందుకని ఈ రోజునుండి ఈ వానర కుమారుడు "హనుమ" అనే పేరుతో పిలువబడతాడు. (హను: అంటే దవడ అని అర్థం.) అంతే కాకుండా ఈ వానర కుమారుడు నా వజ్రాయుధము చేత కూడా చావకుండా వరము ఇస్తున్నాను." అని అన్నాడు.

ఇంతలో సూర్యుడు లేచి "నేను నా తేజములో నూరవ వంతు ఇతనికి ఇస్తున్నాను. ఇతనికి ఉపనయనము కాగానే నేను ఈ హనుమకు అన్ని శాస్త్రములు నేర్పుతాను. ఇతనిని మాటలలో చతురుని చేస్తాను." అని అన్నాడు.

వరుణుడు హనుమకు పదిలక్షల సంవత్సరముల దీర్ఘాయువు ప్రసాదించాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

తన మృత్యుదండము ఎన్నటికీ హనుమను తాకదని, ఇతనికి ఏ రోగమూ రాదనీ, ఏ యుద్ధములో కూడా ఇతనిని అపజయం వరించదని, యముడు వరం ఇచ్చాడు. (అందుకే హనుమను చిరంజీవి అని అంటారు.)

"నా గదాదండము ఇతనిని ఎన్నటికీ తాకదు. ఇతనికి నా చేతిలో చావు లేదు."అని కుబేరుడు వరం ఇచ్చాడు.

విశ్వకర్మ ఆ బాలుని చూచి ఇలా అన్నాడు. "నేను తయారు చేసిన ఏ ఆయుధము కానీ, ఏఅస్త్రము కానీ, ఈ హనుమను చంపలేదు. ఇతడు దీర్ఘాయుష్మంతుడవుతాడు." అని వరం ఇచ్చాడు.

పనిలో పనిగా బ్రహ్మదేవుడు కూడా "ఇతను బ్రహ్మాస్త్రము చేత కూడా కట్టబడడు. బ్రహ్మాస్త్రము కూడా ఇతనిని ఏమీ చేయలేదు." అని వరం ఇచ్చాడు.

అందరూ అన్ని వరాలు ఇస్తుంటే హనుమ అమాయకంగా చిరు నవ్వు నవ్వుతున్నాడు. అప్పుడు బ్రహ్మదేవుడు వాయుదేవుని చూచి ఇలా అన్నాడు.

"వాయుదేవా! నీ కుమారుడు సామాన్యుడు కాడు. శత్రుభయంకరుడు. మిత్రులకు మిత్రుడు. శత్రువులకు శత్రువు. ఎంత దూరం అయినా వాయువేగంతో ఎగరగలడు. ఏ మాత్రం అలసట చెందడు. తన ఇష్టం వచ్చిన రూపం ధరించగలడు. ఇతని కీర్తి ముల్లోకములలో వ్యాపిస్తుంది. చిరంజీవిగా ఉంటాడు." అని పలికి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

బ్రహ్మదేవుడు దేవతాగణములు తమ తమ లోకములకు వెళ్లిపోయారు. వాయుదేవుడు హనుమను తీసుకొని అంజన వద్దకు వెళ్లాడు. హనుమను అంజనకు అప్పగించి, జరిగిన విషయములు అన్నీ అంజనకు చెప్పి వెళ్లిపోయాడు.

అప్పటికి హనుమ మంచి బాలుడు. మంచీ చెడు తెలియవు. పైగా తనకు ఎదురు లేదు అనే గర్వము. బాల్య చాపల్యము. ఇవన్నీ కలిసాయి. హనుమ మునుల ఆశ్రములలోకి జొరబడి వారి తపస్సులను పాడుచేయసాగాడు. యజ్ఞ పాత్రలను, గరిటెలను విరగ్గొట్టేవాడు. యజ్ఞము చేయడానికి సమకూర్చుకున్న వస్తువులను పాడుచేసేవాడు. అతనిని ఏమీ అనడానికి వీలు లేదు. అతనికి బ్రహ్మ దేవుడు, ఇతర దేవతలు ఇచ్చిన వరముల గురించి తెలిసిన ఋషులు, మునులు హనుమ ఆగడాలను సహిస్తున్నారు.

కాని దేనికైనా ఒక హద్దు ఉంటుంది కదా! ఆ హద్దు కూడా దాటాడు హనుమంతుడు. వారి సహనం, ఓర్పు నశించింది. హనుమంతునికి శాపం ఇచ్చారు."నీవు ఏ వరముల బలంతో ఇన్ని ఆగడాలు, అకృత్యాలు చేస్తున్నావో, ఆ బలము నీకు ఉందన్న సంగతి నీవు మరిచిపోతావు. నీవు సామాన్య వానరుడు మాదిరి ఉంటావు. ఎవరైనా నీ వరముల గురించి, నీ బలము గురించి నీకు గుర్తుచేసినప్పుడు మాత్రమే నీ బలపరాక్రమములు నీకు గుర్తుకువస్తాయి." అని శాపం ఇచ్చారు.

ఆ శాపం ప్రభావంతో హనుమంతుడు జరిగినది అంతా మరిచిపోయాడు. తాను కూడా ఒక సామాన్యమైన వానరము

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అనుకున్నాడు. శాంతంగా, అమ్మ మాట వింటూ, పెద్దల మాట వింటూ ఉంటున్నాడు.

ఇది ఇలా ఉండగా, ఋక్షరజసుడు అనే వానర రాజు ఉండేవాడు. అతనికి ఇద్దరుకుమారులు. వారి పేరు వాలి,సుగ్రీవుడు. ఋక్షరజసుడు చాలా కాలము రాజ్యము పాలించి మరణించాడు. ఋక్షరజసుని తరువాత వాలి రాజ్యమునకు వచ్చాడు. సుగ్రీవుడు యువరాజు అయ్యాడు.  వాలి, సుగ్రీవులు ఎంతో అన్యోన్యంగా ఉ ండేవారు. వారి మధ్య ఏ మాత్రమూ మాట తేడా వచ్చేది కాదు. ఇద్దరూఒకే మాట మీద ఉంటూ రాజ్యపాలన చేసేవారు.

అట్టి వాలి సుగ్రీవులకు అహంభావము, అపోహల వలన వైరము సంభవించింది. ఆ సమయంలో హనుమకు మహర్షుల శాపం వలన తన శక్తి ఏమిటో తనకు తెలియదు. అందుకని వాలిని ఎదిరించలేదు. సుగ్రీవుని మంత్రిగానే ఉండిపోయాడు. వాలి సుగ్రీవుని ముల్లోకములలో తరుముతున్నప్పుడు కూడా హనుమ సుగ్రీవుని వెంట ప్రాణభయంతో పరుగెత్తాడు కానీ ఎదిరించలేదు. ఎందుకంటే హనుమకు తనకు ఇవ్వబడిన వరములు, తనకు ఉన్న శక్తి గుర్తులేదు. అందుకనే హనుమ వాలితో యుద్ధం చేయలేదు.

రామా! నీ సందేహము తీరినది కదా! అటువంటి సద్గుణ సంపన్నుడు, బల పరాక్రమములు కల వాడు, బుద్ధిమంతుడు, నీతిమంతుడు, మాటల నేర్పుకలవాడు, గొప్ప ధైర్యవంతుడు, అయిన హనుమకు సాటి రాగల వాడు ఈ లోకంలో ఎవడన్నా ఉన్నాడా! రామా!

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

ఈ హనుమంతుడు వ్యాకరణశాస్త్రమును సూర్యభగవానుని వద్ద అభ్యసించాడు. ఆ సమయంలో హనుమ సూర్యుని వెంట ఉదయాద్రి నుండి పశ్చిమాద్రి వరకూ ప్రయాణం చేసాడు. అంతే కాదు సకల విద్యలలోనూ హనుమ బృహస్పతికి సమానుడు. అటు బలపరాక్రమ ములలో కానీ, ఇటు శాస్త్రపరిజ్ఞానములో కానీ హనుమకు సాటి రాగల వాడు ముల్లోకములలో ఎవరూ లేరు.

నీకు రావణునితో యుద్ధములో సాయము చేయుటకు ఈ హనుమతో పాటు మైందుడు, ద్వివిదుడు, నీలుడు, తారుడు, అంగదుడు, నలుడు, రంభుడు ఇంకా అనేక మంది వానర వీరులు సృష్టింపబడ్డారు. ఇదీ హనుమ యొక్క వృత్తాంతము." అని అగస్త్యుడు రామునికి చెప్పాడు. తమ వెంట ఎంతగానో ఒదిగిఉండే హనుమ ఇంతటి గొప్పవాడా అని రాముడు, లక్ష్మణుడు ఆశ్చర్యపోయారు.

"రామా! నీ దర్శనము కొరకు నీ వద్దకు వచ్చాము. నిన్ను చూచాము. మాకు చాలా సంతోషము అయింది. ఇంక మేము మా మా స్వస్థలములకు వెళ్తాము అని అన్నాడు అగస్త్యుడు,ఆయనతో వచ్చిన మునులు.

అప్పుడు రాముడు ఇలా అన్నాడు. "ఓ మహర్షీ! మీ దర్శనభాగ్యము వలన నేను, మా పితృదేవతలు, అందరమూ కృతార్థులమయ్యాము. మిమ్ములను నేను ఒక కోరిక కోరుతున్నాను. నేను ప్రజాపాలనకు తగిన చర్యలు తీసుకున్న తరువాత కొన్ని యజ్ఞములు యాగములు చేయ సంకల్పించాను. ఆ క్రతువులకు మీరు వచ్చి అధ్యక్షము వహించి నన్ను ధన్యుడిని చేయుమని నా ప్రార్థన. మీకే

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

సేవచేసుకుంటూ నేను ధన్యతను పొందుతాను. నా ప్రార్థనను మన్నించి మీరు అప్పుడప్పుడు అయోధ్యకు వచ్చి తమరి దర్శన భాగ్యమును నాకు కలుగచేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.” అని అన్నాడు రాముడు.

రాముని ప్రార్థనను మన్నించారు ఆ ఋషులు. తరువాత రాముని అనుజ్ఞతీసుకొని అందరూ తమ తమ స్వస్థలములకు వెళ్లిపోయారు. తరువాత రాముడు ఋషులు చెప్పిన వాక్యములను తలచుకుంటూ అంత:పురమునకు వెళ్లిపోయాడు.

శ్రీమద్రామాయణము
ఉత్తరకాండము ముప్పది ఆరవ సర్గ సంపూర్ణము
ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్

# ఉత్తరకాండము

## ముప్పది ఏడవ సర్గ.

రాముడు అయోధ్యకు పట్టాభిషిక్తుడు అయిన తరువాత ఒక రోజు గడిచిపోయింది. మరునాడు రాముని మేల్కొలపడానికి వందిమాగధులు వచ్చి వేచి ఉన్నారు. వారందరూ రాముని గుణగణములను, ఇక్ష్వాకు వంశరాజుల కీర్తిని మృదుమధురంగా గానం చేస్తున్నారు. వారి స్తోత్రపాఠములను వింటూ రాముడు నిద్రలేచాడు. రాముడు కాలకృత్యములు తీర్చుకొని స్నానాదికములు ఆచరించాడు. అగ్నికార్యమును చేసాడు. తరువాత ఇక్ష్వాకు వంశరాజులు అర్చించే దేవతార్చన గృహమునకు వెళ్లాడు. రాముడు

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.

దేవతలను, పితరులను, బ్రాహ్మణులను పూజించాడు. తరువాత మంత్రులు, సేనాధి పతులు, కులగురువు వసిష్టుడు, రాముని దగ్గరకు వచ్చారు. రాముని తమ్ములు లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు పక్కనే కూర్చున్నారు. సభాసదులు ఎవరికి ఉచితమైన ఆసనములలో వారు కూర్చున్నారు. తన నలుగురు మంత్రులతో విభీషణుడు రామునికి సమీపంలో ఆసీనుడు అయ్యాడు. పురప్రముఖులు, పౌరసంఘ ప్రతినిధులు వచ్చి రామునికి నమస్కరించారు. ఆ ప్రకారంగా రాముడు అయోధ్యానగర పాలనను చేపట్టాడు. ప్రజారంజకంగా పరిపాలన సాగిస్తున్నాడు.

శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము ముప్పదిఏడవ సర్గ సంపూర్ణము

ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్.

వాస్తవానికి రామాయణ కథ ఇంతటితో పూర్తి అయింది. కాని కొంత మంది ఔత్సాహిక  కవులు వాలి, సుగ్రీవుల పూర్తి వృత్తాంతమును కూడా చెప్పాలని సంకల్పించినట్టున్నారు. అందుకని కొన్ని సర్గలు అదనంగా చేర్చారు. కాని ఈ సర్గలకు వ్యాఖ్యాతలు ఎటువంటి వ్యాఖ్యలు రాయలేదనీ, ఇవి ప్రాచ్యప్రతిలో కూడా లేవని పండితుల అభిప్రాయము. దానికి కారణం కూడా ఉంది. అగస్త్యుడు ఆయనతో వచ్చిన ఋషులు, మునులు, రాముడు అడిగిన విషయములు అన్నీచెప్పి, రాముడి సందేహములు అన్నీ తీర్చి రాముని వద్ద సెలవు తీసుకొని వెళ్లిపోయారు. కాని తరువాతి సర్గలో రాముడు అగస్త్యుని వాలి సుగ్రీవులకు ఆ పేర్లు ఎందుకు వచ్చాయని, వారి తల్లి మంత్రులు ఎవరనీ అడిగాడు. ఒక సారి రాముని వద్ద సెలవు తీసుకొని

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వెళ్లిపోయిన తరువాత, మరలా రాముడు అగస్త్యుని వాలిసుగ్రీవుల గురించి అడగడం అసందర్భంగా ఉంది. ఎందుకంటే, రామాయణంలో హనుమంతుని పాత్ర ప్రాధాన్యమయింది. అందుకని హనుమంతుని పుట్టుక గురించి ఆయన బాల్యం గురించి వాల్మీకి విపులంగా చెప్పారు. కాని వాలి, సుగ్రీవులకు అంత ప్రాధాన్యము ఇవ్వలేదు. అందుకని వారి పుట్టుకల గురించి వాల్మీకి ప్రస్తావించలేదు. కాని వాలి సుగ్రీవుల గురించి చెప్పక పోవడం అసంపూర్ణంగా ఉంటుందనే భావనతో కొందరు కవులు వారి వృత్తాంతములను కూడా చేర్చిఉంటారు అని నా అభిప్రాయము. వారి కృషి అభినందనీయము. కాబట్టి, విషయ పరిజ్ఞానము కొరకు వీటిని కూడా ఇక్కడ పొందు పరుస్తున్నాను. చదవండి.)

This PDF document was edited with **Icecream PDF Editor**.
**Upgrade to PRO** to remove watermark.